


RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in



ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :237 శనివారం , డిసెంబర్ 20, 2025, పేజీలు -20 వెల :5/-


## ప్రజావాణితో సమస్యలకు పరిష్కారం

●74శాతం ఫిర్యాదులు పరిష్కరించాం ●రెండేళ్ల ప్రజావాణి వార్షికోత్సవంలో భట్టి



తెలంగాణ పత్రిక ప్రతినిధి:ఇందిరమ్మ రాజ్యంలో ప్రజా సమస్యల పరిష్కారమే రాష్ట్ర ప్రభుత్వం ధ్యేయమని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఇందుకోసం తామంతా అహరహం శ్రమిస్తున్నామని అన్నారు. అలాగే సమస్యల పరిష్కారానికి ప్రజావాణి ప్రారంభించిన రెండేళ్లల్లో ఇప్పటి వరకు 74 శాతం ఫిర్యాదులు పరిష్కరించామని తెలిపారు. బేగంపేట ప్రజాభవన్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి ప్రజావాణి 2వ -మిగతా2లో

## ఉద్యోగ నియామకాల్లో పారదర్శకతకు పెద్దపీట




సమస్యలపై వేగంగా స్పందించి..చర్యలు తీసుకోవాలి
వికసిత భారత్ లక్ష్య సాధనలో సర్వీస్ కమిషన్ల పాత్ర కీలకం
పబ్లిక్ సర్వీస్ కమిషన్ల జాతీయ సదస్సులో
రాష్ట్రపతి ముర్ము

తెలంగాణ పత్రిక ప్రతినిధి: ఉద్యోగ నియామకాల విషయంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్లు వేగంగా స్పందిస్తున్నాయని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అన్నారు. రామోజీ ఫిల్మ్‌సిటీలో నిర్వహించిన పబ్లిక్ సర్వీస్ కమిషన్ల జాతీయ సదస్సుకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సదస్సులో పాల్గొనడం గౌరవంగా భావిస్తున్నా. 1950 తర్వాత యూపీఎస్సీ, పబ్లిక్ సర్వీస్ కమిషన్ల ఏర్పాటు మొదలైంది. ఈ విషయంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కీలక పాత్ర పోషించారు. నియామకాల్లో పారదర్శకతకు అత్యంత -మిగతా2లో




## ఫోన్ ట్యాపింగ్ కేసు

ప్రభాకర్ రావు కస్టోడియల్ పొడిగింపు



తెలంగాణ పత్రిక ప్రతినిధి: తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో కీలక నిందితుడు, ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు కస్టోడియల్ విచారణ గడువును మరోవారం రోజుల పాటు పొడిగించింది సుప్రీం కోర్టు. డిసెంబర్ 25 వరకు కస్టోడియల్ విచారణ చేసేందుకు సుప్రీంకోర్టు అనుమతి ఇచ్చింది. గురువారం ప్రభాకర్ రావు వారం రోజుల కస్టోడియల్ విచారణ పూర్తి అయిన విషయం తెలిసిందే.అయితే ట్యాపింగ్ కేసులో మరికొన్ని రోజులు విచారణ చేయాలని సుప్రీంకోర్టును సిట్ కోరింది. వారం రోజుల కస్టోడియల్ విచారణ రిపోర్ట్‌ను ఉన్నత న్యాయస్థానానికి సిట్ అందజేసింది. దీంతో ప్రభాకర్ రావు కస్టోడియల్ విచారణను వారం రోజుల పాటు పొడిగింపుకు సుప్రీం కోర్టు -మిగతా2లో

## శ్రీశైలం పర్యటనలో ఎన్నికల ప్రధానాధికారి జ్ఞానేశ్ కుమార్

అమ్రాబాద్ వద్ద స్వాగతించిన కలెక్టర్, ఎస్పీలు



తెలంగాణ పత్రిక ప్రతినిధి: భారత ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ హైదరాబాద్ చేరుకున్నారు. శ్రీశైలం వెళ్లే క్రమంలో నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ స్వాగతం పలికారు.శు క్రవారం భారత ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ కుటుంబ సమేతంగా కలిసి శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి, అమ్మవార్లను దర్శించుకునేందుకు ఢిల్లీ నుండి ప్రత్యేక విమానంలో శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్నారు. -మిగతా2లో

## ఐటి ఉద్యోగులే టార్గెట్‌గా గంజాయి సరఫరా

రాయదుర్గంలో భారీగా గంజాయి స్వాధీనం

తెలంగాణ పత్రిక ప్రతినిధి: రాష్ట్రంలో గంజాయి సరఫరాను అడ్డుకునేందుకు పోలీసులు అనేక రకాలుగా చర్యలు తీసుకుంటున్నారు. గంజాయిని అమ్ముతున్నా, కొనుగోలు చేసినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరికలు జారీ చేస్తున్నారు. అయినప్పటికీ ఎక్కడో చోట గంజాయి సరఫరా జరుగుతూ పట్టుబడటం పోలీసులకు సవాల్‌గా మారింది.తాజాగా నగరంలోని రాయదుర్గం పోలీస్‌స్టేషన్‌లో భారీగా గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఐటీ ఉద్యోగులే టార్గెట్‌గా గంజాయి సరఫరా చేస్తున్నట్లు పోలీసులు -మిగతా2లో

## నిజామాబాద్ జిల్లాలో దొంగనోట్ల కలకలం

- క్రాప్‌లోన్ కట్టేందుకు వెళ్లిన రైతు వద్ద దొంగనోట్లు
- మొన్నటి సర్పంచ్ ఎన్నికల్లో పంచినవిగా అనుమానం
- పోలీసులకు ఫిర్యాదు చేయడంతో దర్యాప్తు ప్రారంభం

తెలంగాణ పత్రిక ప్రతినిధి:బ్యాంక్ రుణం కట్టేందుకు వచ్చిన వ్యక్తి దగ్గర అన్నీ దొంగనోట్లు ఉండడంతో అధికారులు ఖంగుతిన్నారు. వెంటనే పోలీసులకు ఫోన్ చేసి ఫిర్యాదు చేశారు. బ్యాంకులో పంట రుణం చెల్లించేందుకు తీసుకొచ్చిన నగదు పూర్తిగా దొంగ నోట్లుగా బ్యాంకు అధికారులు గుర్తించారు.రైతు తీసుకొచ్చిన రూ. 2,08,500 లలో అన్నీ రూ.500 -మిగతా2లో




## ఆ ఐదు గ్రామాలను తెలంగాణలో కలపండి

పెద్దవాగు ప్రాజెక్ట్ ఆధునీకరణ పనులు పూర్తి చేయాలి
చంద్రబాబుకు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత వినతి
ప్రసాద్ స్కీంలో భద్రాచలానికి 200 కోట్లు విడుదల చేయండి
కేంద్రాన్ని కోరిక కవిత

తెలంగాణ పత్రిక ప్రతినిధి: పరిపాలన సౌలభ్యం కోసం ఐదు గ్రామాలను భద్రాచలంలో కలపాలని ఏపీ సీఎం చంద్రబాబుకు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత విజ్ఞప్తి చేశారు. అలాగే అశ్వరావుపేట పెద్దవాగు ప్రాజెక్ట్ ఆధునీకరణ పనులు పూర్తి చేయాలని రెండు రాష్ట్ర ప్రభుత్వాలకు వినతి చేశారు. ప్రసాద్ స్కీంలో భద్రాచలం -మిగతా2లో



## పంచాయితీలకు సెలవ్.. పెట్టండి

-ఎంపిటిసి,జడ్పీటిసిలకు ప్రిపేర్ కండి -గులాబీ జెండాను హత్తుకున్న ప్రజలు -ఇక అన్ని ఎన్నికల్లో మనమే గెలవాలి-గెలిచిన సర్పంచ్‌ల అభినందనలో కెటిఆర్

తెలంగాణ పత్రిక ప్రతినిధి: పార్లమెంట్ ఎన్నికల్లో గెలవడం సులభం కానీ.. పంచాయతీ ఎన్నికల్లో గెలవడం కష్టమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సిరిసిల్ల జిల్లాలో కాంగ్రెస్ 10 సీట్లు గెలవలేదని.. కానీ ఇప్పుడు బీఆర్ఎస్ 80 గ్రామాల్లో గెలిచిందని తెలిపారు. సిరిసిల్ల నియోజకవర్గంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు, వార్డు సభ్యులతో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో -మిగతా2లో



## మెడికో విద్యారుణం కోసం ఇల్లు తాకట్టు

మాజీమంత్రి హరీష్ రావు పెద్దమనసు

తెలంగాణ పత్రిక ప్రతినిధి: బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు తన పెద్ద మనసును చాటుకున్నారు. పీజీ వైద్యవిద్య చదువుతున్న ఓ పేద విద్యార్థినికి రుణం కోసం తన ఇంటిని హామీగా పెట్టి రుణం ఇప్పించారు. విద్యార్థిని మమత చదువు కోసం ఏటా రూ.7.50 లక్షలు -మిగతా2లో



## 41మంది మావోయిస్టుల లొంగుబాటు

●డిజిపి శివధర్ ఎదుట లొంగిన నక్సల్స్
●లొంగిన వారిలో రాష్ట్ర కమిటీ కార్యదర్శి ఎర్రగొల్ల రవి
●కామారెడ్డికి చెందిన వ్యక్తిగా గుర్తింపు

తెలంగాణ పత్రిక ప్రతినిధి: నిషేధిత మావోయిస్టు పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి సమక్షంలో 41 మంది మావోయిస్టు ఆయుధాలతో సహా లొంగిపోయారు. వీరిలో బటాలియన్, వివిధ డివిజనల్, ఏరియా కమిటీ స్థాయి నాయకులు కూడా ఉన్నారు. మొత్తం 24 ఆయుధాలు, 733 తూటాలు, 8 బీజీఎల్ షెల్స్‌ను పోలీసులు స్వాధీనం -మిగతా2లో



## వికారాబాద్ జిల్లాలో దారుణం

కట్టుకున్న భర్తే కాలయముడయ్యాడు
ప్రేమించి పెళ్లి చేసుకుని కట్నం కోసం వేధింపులు
దుడ్డుకర్రతో కొట్టి చంపిన దుండగుడు

తెలంగాణ పత్రిక ప్రతినిధి: వికారాబాద్ జిల్లాలో దారుణం జరిగింది. ప్రేమించి పెళ్లాడిన వాడే ఆమె పాలిట కాలయముడయ్యాడు. పెళ్లయినప్పటి నుంచి అదనపు కట్నం కోసం చిత్రవధలకు గురిచేశాడు. చివరకు విచక్షణారహితంగా కొట్టి చంపేశాడు. ఈ దారుణ ఘటన వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలో గురువారం చోటుచేసుకుంది.తాజాగా ఈ కిరాతకానికి సంబంధించిన వీడియో బయటకొచ్చింది. వివరాల్లోకి వెళ్తే.. వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణంలోని సాయిపూర్‌కు చెందిన పరమేశ్, అనూష (22) ప్రేమించుకున్నారు. -మిగతా12లో

## కొల్లాపూర్ సరిహద్దుల్లో పులి సంచారం

పాదముద్రలు గుర్తించిన అటవీ అధికారులు
అప్రమత్తంగా ఉండాలని గ్రామంలో చాటింపు

తెలంగాణ పత్రిక ప్రతినిధి:కొల్లాపూర్ రేంజ్ సోమశిల సెక్షన్ సరిహద్దు గ్రామాలలోని ఎంగంపల్లి తండా గ్రామ పరిధిలో పెద్దపులి సంచారం కలకలం రేపుతు ంది. సమాచారం అందిన వెంటనే జిల్లా అటవీ శాఖ ఉన్నతాధికారులు డీఎఫ్‌వో, ఎఫ్‌డీవో, ఎఫ్ఆర్‌వో ఆదేశాల మేరకు కొల్లాపూర్ అటవీ శాఖ -మిగతా12లో



తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్



# ఫోన్ ట్యాపింగ్ కేసు

-మొదటిపేజీ తరువాయి: అయితే ట్యాపింగ్ కేసులో మరికొన్ని రోజులు విచారణ చేయాలని సుప్రీంకోర్టును సిట్ కోరింది. వారం రోజుల కస్టోడియల్ విచారణ రిపోర్ట్‌ను ఉన్నత న్యాయస్థానానికి సిట్ అందజేసింది. దీంతో ప్రభాకర్ రావు కస్టోడియల్ విచారణను వారం రోజుల పాటు పొడిగింపుకు సుప్రీం కోర్టు అనుమతి ఇచ్చింది. డిసెంబర్ 26న పోలీస్ కస్టడీ నుంచి ప్రభాకర్ రావును విడుదల చేయాలని.. తదుపరి విచారణ వరకు ఎలాంటి వ్యతిరేక చర్యలు తీసుకోవద్దని స్పష్టం చేసింది. పోలీసుల దర్యాప్తుకు సహకరించాలని ప్రభాకర్ రావును సుప్రీంకోర్టు ఆదేశించింది. అంతేకాకుండా ఇంటి నుంచి ఆహారం తెచ్చుకునేందుకు, అవసరమైన మందులు తీసుకునేందుకు ప్రభాకర్ రావుకు సుప్రీం కోర్టు అనుమతి ఇచ్చింది. కాగా.. కొత్త సిట్ ఏర్పాటుతో ట్యాపింగ్ కేసు మరింత వేగవంతంగా విచారణ జరిగే అవకాశం ఉంది. హైదరాబాద్ సీపీ సజ్జనార్ నేతృత్వంలో సిట్ విచారణ కొనసాగనుంది. కొత్తగా ఏర్పాటు చేసిన సిట్‌లో 9 మంది అధికారులు ఉన్నారు. సీపీ సజ్జనార్‌తో పాటు రామగుండం సీపీ ఆంబరి కిషోర్ జా కూడా సిట్‌లో ఉన్నారు. గతంలో వెస్ట్ జోన్ డీసీపీగా ఉన్న సమయంలో ఫోన్ ట్యాపింగ్ కేసులో సిద్ధిపేట సీపీ విజయ్ కుమార్ కీలకంగా వ్యవహరించిన విషయం తెలిసిందే. మాదాపూర్ డీసీపీ రితి రాజ్, మహేశ్వరం డీసీపీ నారాయణ రెడ్డితో పాటు రవీందర్, వెంకట గిరి, కేఎస్ రావు, శ్రీధర్, నాగేందర్ రావుతో కొత్త సిట్ ఏర్పాటు అయ్యింది.

## శ్రీశైలం పర్యటనలో ఎన్నికల ప్రధానాధికారి జ్ఞానేశ్ కుమార్

-మొదటిపేజీ తరువాయి: అక్కడి నుండి నేరుగా రోడ్డు మార్గాన శ్రీశైలం దర్శనానికి వెళ్తూ మార్గమధ్యంలో నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మున్ననూర్ గ్రామ పరిధిలో ఉన్న తెలంగాణ టూరిజం మృగవాణి గెస్ట్ హౌస్ కు చేరుకున్నారు. భారతదేశ ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ కు నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ గణపట్ రావు పాటిల్, నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ కే కార్తీక్ పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. కాసేపు విరామం తర్వాత నేరుగా శ్రీశైలం దర్శనానికి బయలు దేరి వేళ్ళారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి అమరేందర్ డీఎస్పీ శ్రీనివాసులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఐటి ఉద్యోగులే టార్గెట్‌గా గంజాయి సరఫరా

-మొదటిపేజీ తరువాయి: ఐటీ ఉద్యోగులే టార్గెట్‌గా గంజాయి సరఫరా చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. పక్కా సమాచారంతో రంగంలోకి దిగిన మాదాపూర్ ఎస్వోటీ పోలీసులు.. గంజాయి సరఫరా చేస్తున్న సోహెల్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుని వద్ద నుంచి 17 కేజీల గంజాయి, 2 గ్రాముల ఎండీఎంఏ (ఓఆఓం) డ్రగ్‌ను స్వాధీనం చేసుకున్నారు. మహారాష్ట్రలోని నాందేడ్ నుంచి గంజాయి తెచ్చి ఐటీ ఉద్యోగులకు నిందితుడు సోహెల్ సరఫరా చేస్తున్నట్లు పోలీసుల విచారణలో బయటపడింది. సోహెల్‌తో పాటు గంజాయి వినియోగించిన ఐదు మంది కన్స్యూమర్లను అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసిన రాయదుర్గం పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## మెడికో విద్యారుణం కోసం ఇల్లు తాకట్టు

-మొదటిపేజీ తరువాయి: కళాశాల యాజమాన్యం తెలిపింది. ఏదైనా ఆస్తి తనఖా పెడితేనే రుణం ఇస్తామని బ్యాంకర్లు స్పష్టం చేశారు. ఈ విషయాన్ని హరీశ్‌రావు దృష్టికి మమత, ఆమె తండ్రి రామచంద్రం తీసుకెళ్లారు. దీంతో ఆయన సిద్దిపేటలోని తన ఇంటిని తనఖా పెట్టి రూ.20 లక్షల విద్యారుణం ఇప్పించారు. విద్యార్థిని హాస్టల్ ఫీజు కోసం రూ.లక్ష నగదు అందజేశారు. హరీస్ రావు చొరవతో తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు. ఆయనకు తమ కృతజ్ఞతలు తెలిపారు.

## 41మంది మావోయిస్టుల లొంగుబాటు

-మొదటిపేజీ తరువాయి: 8 బీజీఎల్ షెల్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. లొంగిపోయిన మావోయిస్టుల్లో ఇద్దరు తెలంగాణ వాళ్లు ఉండటం గమనార్హం. పోలీసుల వివరాల ప్రకారం.. లొంగిపోయిన వారిలో ఆరుగురు డివిజనల్/కంపెనీ స్థాయి కమిటీ సభ్యులు, 12 మంది ఏరియా/ప్లాటూన్ కమిటీ సభ్యులు, 23 మంది సాధారణ పార్టీ సభ్యులు ఉన్నారు. ఇన్సాస్ ఎల్ఎంజీ, ఏకే47, ఎస్ఎల్ఆర్, ఇన్సాస్ రైఫిళ్లు, .303 రైఫిళ్లు తదితర ఆయుధాలు లొంగుబాటులో భాగంగా అప్పగించారు. మావోయిస్టు పార్టీలో సంస్థాగత బలహీనత, నాయకత్వంపై నమ్మకం తగ్గడం, అడవుల్లో తీవ్ర జీవన కష్టాలు, భద్రతా బలగాల ఒత్తిడి కారణంగానే తాము ప్రధాన జనజీవనంలోకి రావాలని నిర్ణయించుకున్నట్లు లొంగిపోయిన మావోయిస్టులు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన పిలుపుకు స్పందనగా ఈ నిర్ణయం తీసుకున్నామని పేర్కొన్నారు. లొంగిపోయిన వారికి రాష్ట్ర పునరావాస విధానం ప్రకారం డివిజనల్ కమిటీ సభ్యులకు రూ.5 లక్షలు, ఏరియా కమిటీ సభ్యులకు రూ.4 లక్షలు, పార్టీ సభ్యులకు రూ.లక్ష చొప్పున ప్రోత్సాహకం అందించనున్నారు. ఆయుధాలపై అదనపు రివార్డు కూడా ఇవ్వనున్నారు. మొత్తంగా రూ.1.46 కోట్లకు పైగా నగదు ప్రోత్సాహకాలు లభించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ లొంగుబాటుతో తెలంగాణలో మావోయిస్టు కార్యకలాపాలు మరింత బలహీనపడతాయని, మిగిలిన అజ్ఞాత కేడర్లు కూడా హింసను వీడి జనజీవనంలోకి రావాలని పోలీసులు పిలుపునిచ్చారు. నక్సలిజాన్ని రూపుమాపేందుకు, మావోయిస్టులను ఏరివేసేందుకు కేంద్రం ఆపరేషన్ కగార్ ను తీసుకొచ్చిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఎంతోమంది మావోలు భద్రతబలగాల ఎన్ కౌంటర్ లో మృతిచెందారు. మరికొందరు పోలీసుల ఎదుట లొంగిపోయారు. ఈ క్రమంలో తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి ఎదుట 40 మంది మావోయిస్టులు లొంగిపోయారు. డీజీపీ సమక్షంలో జనజీవన స్రవంతిలో మావోయిస్టులు కలిసిపోయారు.. లొంగిపోయిన వాళ్లలో ముగ్గురు రాష్ట్రస్థాయి లీడర్లు.. కొందరు హిడ్మా బెటాలియన్ కమాండర్స్ ఉన్నారు. లొంగిపోయిన వారిలో కామారెడ్డికి చెందిన రాష్ట్ర కమిటీ కార్యదర్శి ఎర్రగొల్ల రవి, ఒడిశా, ఛత్తీస్‌గఢ్‌కు చెందిన ఆరుగురు డివిజన్ కమిటీ సభ్యులు, ఇద్దరు తెలంగాణ వాసులు ఉన్నారు. మిగతా మావోయిస్టులంతా ఛత్తీస్‌గఢ్‌కు చెందిన వారిగా డీజీపీ శివధర్‌రెడ్డి పేర్కొన్నారు. మావోయిస్టుల వద్ద నుంచి 24 తుపాకులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. లొంగిపోయిన వారిలో ఇద్దరు సెంట్రల్ విజన్ కమాండర్లు ఉన్నట్లు డీజీపీ వెల్లడించారు. తెలంగాణ పోలీసుల మేజర్ ఆపరేషన్ సక్సెస్ తో మావోయిస్ట్ పార్టీ కి మరో ఎదురు దెబ్బ తగిలినట్లైంది.

# ప్రజావాణితో సమస్యలకు పరిష్కారం

-మొదటిపేజీ తరువాయి: బేగంపేట ప్రజాభవన్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి ప్రజావాణి 2వ వార్షికోత్సవానికి భట్టి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, ప్రజావాణి ఇన్‌ఛార్జి దివ్యదేవరాజన్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు లబ్దిదారుల తమ అనుభవాల పంచుకున్నారు. అంకితభావంతో సేవలు అందించి.. ఫిర్యాదుల పరిష్కారానికి కృషి చేసిన అధికారులను సన్మానించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ... రాష్ట్రంలోని వివిధ వర్గాల నుంచి వస్తున్న అనేక సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక సాఫ్ట్‌వేర్ రూపొందించి, అన్ని శాఖలతో సమన్వయం చేస్తున్నామని తెలిపారు. ప్రజావాణికి స్పందన లేదని విపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయని ఆక్షేపించారు. ఎంత దుష్ప్రచారం చేసినా ప్రజా సమస్యలు పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. అధికారానికి దూరమైన విపక్షం ఎన్ని విమర్శలు చేసినా.. తాము మరింత ముందుకు వెళ్తామన్నారు. పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో వనరులు ప్రజలకు ఉపయోగపడేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజావాణి విజయవంతం చేసిన చిన్నారెడ్డి, దివ్యాదేవరాజన్‌కు భట్టి అభినందనలు తెలిపారు.

# ఉద్యోగ నియామకాల్లో పారదర్శకతకు పెద్దపీట

-మొదటిపేజీ తరువాయి: నియామకాల్లో పారదర్శకత, ప్రజల్లో విశ్వసనీయత పెంచడంపై దృష్టి సారించాలని పబ్లిక్ సర్వీస్ కమిషన్లకు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సూచించారు. నియామకాల్లో ఎదురవుతున్న సవాళ్లకు త్వరితగతిన పరిష్కరించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. 2047 వికసిత భారత్ లక్ష్య సాధనలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ల పాత్ర కీలకమని పేర్కొన్నారు. అలాగే నియామకాల్లో పారదర్శకత, నైతికత అవసరమని స్పష్టం చేశారు. నైపుణ్యాలు నేర్పవచ్చని కానీ సమగ్రత లోపాన్ని మాత్రం భర్తీ చేయలేమన్నారు. టెక్నాలజీ సవాళ్లను ఎదుర్కొనేలా పబ్లిక్ సర్వీస్ కమిషన్లు ముందస్తు ప్రణాళికలు రూపొందించాలని కమిషన్ చైర్మన్లకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సూచించారు. రెండు రోజుల పాటు ఈ సదస్సు జరగనుంది. దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్లు.. ఈ సదస్సుకు హాజరయ్యారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్లు ఎదుర్కొంటున్న సవాళ్లు, పరీక్షల నిర్వహణలో అనుసరించాల్సిన పద్ధతులు, పరస్పర సహకారంపై ఈ సదస్సులో చర్చించనున్నారు. సదస్సుకు హాజరైన రాష్ట్రపతి ముర్ముకు రామోజీ ఫిలిం సిటీలో ఘన స్వాగతం పలికారు. ఆమె వెంట తెలంగాణకు చెందిన పలువురు మంత్రులతోపాటు ఉన్నతాధికారులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మయూపీఎస్సీ చైర్మన్ అజయ్‌కుమార్, యూపీఎస్సీ కార్యదర్శి శశి రంజన్ కుమార్ తదితరులు హాజరయ్యారు. ఈ సదస్సు శనివారంతో ముగియనుంది. ఈ సదస్సుకు భారత ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ హాజరుకానున్నారు. అంతకుముందు బొల్లారం రాష్ట్రపతి భవన్ నుంచి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము రామోజీ ఫిల్మ్‌సిటీకి చేరుకున్నారు. దేశంలోని పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్‌పర్సన్ల జాతీయ సదస్సుకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. శీతాకాల విడిది కోసం హైదరాబాద్ వచ్చిన ద్రౌపదీ ముర్ము.. బొల్లారంలోని రాష్ట్రపతి నిలయం నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో రామోజీ ఫిల్మ్‌సిటీకి చేరుకున్నారు. రాష్ట్రపతి వెంట గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, మంత్రి సీతక్క ఉన్నారు. దేశంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్లు ఎదుర్కొంటున్న సవాళ్లపై చర్చించారు. సదస్సు అనంతరం సాయంత్రం రామోజీ ఫిల్మ్‌సిటీలో వివిధ ప్రదేశాలను ద్రౌపదీ ముర్ము సందర్శించారు.

# నిజామాబాద్ జిల్లాలో దొంగనోట్ల కలకలం

-మొదటిపేజీ తరువాయి: ఈ ఘటన నిజామాబాద్ జిల్లా వర్ని మండల కేంద్రంలో చోటు చేసుకుంది. బ్యాంకు అధికారులు వర్ని పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. నిజామాబాద్ జిల్లాలోని జలాల్పూర్ గ్రామానికి చెందిన రైతు నరెడ్ల చిన్నసాయిలు పంట రుణం చెల్లించేందుకు గురువారం సాయంత్రం వర్ని మండల కేంద్రంలోని కెనరా బ్యాంకుకు రూ. 2,08,500 తీసుకొచ్చాడు. ఈ క్రమంలో నగదును చెల్లించేందుకు క్యాష్ కౌంటర్‌లో ఇచ్చాడు. క్యాష్ కౌంటింగ్ యంత్రంలో నోట్లను లెక్కిస్తుండగా నకిలీ నోట్లు వచ్చాయి. అప్రమత్తమైన బ్యాంకు అధికారులు, సిబ్బంది డబ్బు ఎక్కడి నుంచి తెచ్చావని రైతును ప్రశ్నించడంతో అక్కడి నుంచి పరారయ్యాడు. రైతు తీసుకొచ్చిన రూ. 500 నోట్లను బ్యాంకు సిబ్బంది క్షుణ్ణంగా పరిశీలించగా.. అవన్నీ నకిలీ నోట్లేనని గుర్తించారు. నాలుగు రూ.500 నోట్ల కట్టలపై ఒక్కొక్క కట్టపై ఒకేరకమైన క్రమసంఖ్య ఉండటాన్ని గుర్తించారు. దీంతో నకిలీనోట్లని నిర్ధరించి గురువారం రాత్రి వర్ని పోలీసులకు ఫిర్యాదు చేశారు. బ్యాంకు అధికారి పంకజ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. నకిలీ నోట్ల వ్యవహారం వర్ని మండలంలో కలకలం సృష్టించింది. పరారీలో ఉన్న రైతు కోసం పోలీసులు గాలిస్తున్నారు. అయితే ఇదంతా మొన్నటి పంచాయితీ ఎన్నికల్లో పంచిన డబ్బుగా చర్చిస్తున్ఆరు. ఈజీగా డబ్బు సంపాదించేందుకు కొందరు కేటుగాళ్లు నకిలీ నోట్ల ప్రింటింగ్ కు పాల్పడుతున్నారు. దొంగనోట్లను ముద్రించి గుట్టుచప్పుడు కాకుండా చలామణిలోకి తీసుకొస్తున్నారు. సర్పంచ్ ఎన్నికల్లో జోరుగా దొంగ నోట్ల చలామణి అయినట్లు అధికారులు గుర్తించారు. రంగంలోకి దిగిన పోలీసులు విచారణ చేపట్టారు. 417 రూ.500 నోట్లు నకిలీగా పోలీసులు తేల్చారు. కాగా ఇవే నోట్లను ఓ అభ్యర్థి సర్పంచ్ ఎన్నికల్లో ఓటర్లకు పంపిణీ చేసినట్లు తేలడంతో గ్రామస్థులు లబోదిబో మంటున్నారు. ఓటు వేసేందుకు నోటు తీసుకున్న వారిలో గుబులు మొదలైంది. స్థానిక ఎన్నికల్లో దొంగనోట్లు చలామణి కావడంతో సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

# ఆ ఐదు గ్రామాలను తెలంగాణలో కలపండి

-మొదటిపేజీ తరువాయి: ప్రసాద్ స్కీంలో భద్రాచలం రామాలయానికి రెండు వందల కోట్లు నిధులు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివాసులు, గిరిజనుల సంక్షేమం కోసం చేసిన ఖర్చులపై సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క శ్వేతపత్రం విడుదల చేయాలని కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. జాగృతిబాటలో భాగంగా ఆమె జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా శుక్రవారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. రేవంత్ పాలనలో ఆదివాసులు, గిరిజనులకు ఏం చేశారో వెల్లడించాలన్నారు. సింగరేణి పుట్టినిల్లు ఇల్లందులో కొత్త బొగ్గు బావులు మొదలు పెట్టాలని అన్నారు. సింగరేణి కార్మికులు సంక్షేమం కోసం కాకుండా సీఎం రేవంత్ ఫుట్ బాల్ కోసం పది కోట్లు ఖర్చు చేశారని ఆరోపించారు. ముగ్గురు మంత్రులు ఉన్న జిల్లాలో కొత్తగూడెంకు ప్రాధాన్యం లేదని విమర్శించారు. ఒక మంత్రి కొత్తగూడెంను దత్తత తీసుకోవాలని.. కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో సౌకర్యాలు పెంచాలన్నారు. మణుగూరు ఓసీ 2 ప్రైవేటీకరణ అడ్డుకుంటామని స్పష్టం చేశారు. సీతారామ ప్రాజెక్టు నీళ్లు భద్రాద్రి జిల్లాలో పొలాలకు అందించాలని డిమాండ్ చేశారు. ఆంధ్రాలో విలీనమైన ఎటపాక పురుషోత్తమ పట్నం, గుండాల, పిచుకులపాడు, కన్నాయిగూడెం గ్రామాలను భద్రాచలంలో కలపాలన్నారు. ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీకి నిధులు ఎందుకు విడుదల చేయలేదని ప్రశ్నించారు. కొత్తగూడెంలో ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటులో గత ప్రభుత్వం, ఈ ప్రభుత్వం నిర్లక్ష్యం చేశాయని విమర్శించారు. కొత్తగూడెం బైపాస్ రోడ్డు త్వరగా పూర్తి చేయాలన్నారు. ఆదివాసులు, గిరిజనులకు రిజర్వేషన్లు ఉన్నాయని వారిని నిర్లక్ష్యం చేయొద్దన్నారు. సింగరేణి నిర్వాసిత గ్రామాల ప్రజలకు న్యాయం చేయాలని కవిత డిమాండ్ చేశారు.

# పంచాయితీలకు సెలవ్.. పెట్టండి

-మొదటిపేజీ తరువాయి: పంచాయతీ ఎన్నికల్లో కొన్ని చోట్ల రెండు వైపులా బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులే నిలబడ్డారని తెలిపారు. త్వరలోనే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు జరగబోతున్నాయని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీకి, మండల పరిషత్‌కు అనుసంధానకర్త ఎంపీటీసీ అని కేటీఆర్ తెలిపారు. అలాగే జిల్లా పరిషత్‌కు, మండల పరిషత్‌కు సమన్వయకర్త జడ్పీటీసీ అని పేర్కొన్నారు. పంచాయతీ ఎన్నికలతో పంచాయితీలు పక్కనపెట్టాలని సూచించారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు కోసం కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్లలెప్లలెనా డంపింగ్ యార్డులు, ప్రగతి వనాలు ఏర్పాటు చేశామని కేటీఆర్ గుర్తుచేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక పల్లెలు నిర్వీర్యం అయ్యాయని విమర్శించారు.సిరిసిల్లలో ఉన్న 57 ఎంపీటీసీ స్థానాలు గెలిచేలా కార్యకర్తలు కృషి చేయాలని పిలుపు నిచ్చారు. అందరూ కలిసి కాంగ్రెస్‌పై కొట్లాడాలన్నారు. గులాబీ గెలుపును చూసి కాంగ్రెస్ పరేషన్ అయితోందని తెలిపారు. ఓడిపోయిన అభ్యర్థులు కూడా ధైర్యంగా ఉండాలని ధైర్యం చెప్పారు. రానున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో పోటీచేయాలన్నారు. పాత తరం నాయకులు, కొత్త తరాన్ని కలుపుకుంటూ ముందుకుపోవాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అప్పటికప్పుడు మాటలు మారుస్తున్నారని కేటీఆర్ అన్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న రేవంత్ రెడ్డి మొదట 66 శాతం సర్పంచ్ స్థానాలు గెలిచామని చెప్పారని తెలిపారు. వెంటనే మాటమార్చి స్థానిక ఎన్నికలతో పార్టీకి సంబంధం లేదంటున్నాడని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి లాగే ఫిరాయింపు ఎమ్మెల్యేలు కూడా మాటలు మారుస్తున్నారని అన్నారు. అభివృద్ధి కోసం కాంగ్రెస్‌లో చేరానని కడియం శ్రీహరి, పోచారం శ్రీనివాస్ రెడ్డి చెప్పారని గుర్తుచేశారు. ఇప్పుడు మాటమార్చి బీఆర్ఎస్‌లోనే ఉన్నామని చెబుతున్నారని తెలిపారు. ఏ పార్టీలో ఉన్నారో చెప్పుకోలేని పరిస్థితిలో కడియం, పోచారం ఉన్నారని విమర్శించారు. గడ్డిపోచలాంటి పదవి కోసం చూరుకు గబ్బిలాల్లా వేలాడుతున్నారని ఎద్దేవా చేశారు.గెలుపు కోసం కాంగ్రెస్ ఎన్ని అరాచకాలు చేసినా ప్రజలు మాత్రం బీఆర్ఎస్‌తోనే ఉన్నారని కేటీఆర్ స్పష్టం చేశారు. స్థానిక ఎన్నికల్లో గులాబీ ప్రభంజనమే అందుకు నిదర్శనమని చెప్పారు. సర్పంచ్ అయినా ఎమ్మెల్యే, ఎంపీలు అయినా ప్రజల కోసమే పనిచేయాలని అన్నారు. ప్రతిపైసా ప్రజల కోసమే ఖర్చు పెట్టాలని సూచించారు. ఐదు అంచెల్లో ప్రభుత్వాన్ని ఎలా నడపాలో అంబేద్కర్ రాజ్యాంగంలో చెప్పారని గుర్తుచేశారు. కేంద్రం పైసలు ఇయ్యకున్నా.. రాష్ట్ర నిధులు ఉంటాయని తెలిపారు. గ్రామ పంచాయతీ నిధులు ఫైనాన్స్ కమిషన్ నుంచి వస్తాయని పేర్కొన్నారు. దాన్ని ఆపే హక్కు ఎమ్మెల్యేలకు లేదు.. సీఎం రేవంత్ రెడ్డికి కూడా ఉండదని స్పష్టం చేశారు.

# వందేళ్ళ కమ్యూనిస్టు ఉద్యమ స్ఫూర్తి ర్యాలీ జయప్రదం చేయండి

**– డివిజన్ కార్యదర్శి జి నడిపి భూమయ్య పిలుపు**

తెలంగాణ దినపత్రిక డిసెంబర్ 19 బోధన్ మండలం :




బోధన్ డివిజన్ CPI ML న్యూ డెమోక్రసీ కమిటీ ఆధ్వర్యంలో ఎల్‌బిఎస్ నగర్‌లోని పార్టీ కార్యాలయంలో ప్రెస్ మీట్ ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ బోధన్ డివిజన్ కార్యదర్శి జి నడిపి భూమయ్య గారు మాట్లాడుతూ భారత దేశంలో కమ్యూనిస్టు పార్టీ ఏర్పడి 100సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా బోధన్ పట్టణంలోని శంకర్ నగర్ చౌరస్తా నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీని డిసెంబర్ 20 తేదీన ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్నామని ప్రజా సంఘాల నాయకులు బుద్ధి జీవులు కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు అందరూ హాజరై ర్యాలీని జయప్రదం చేయగలరని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమానికి రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు జెవి చలపతిరావు గారు పార్టీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపన్న గారు ముఖ్య వక్తలుగా హాజరుకానున్నారని తెలిపారు. వందేళ్ళ కమ్యూనిస్టు ఉద్యమంలో పేదవారికి ఎర్రజెండా అండగా ఉండదని అనేక హక్కులను సాధించిందని రానున్న రోజుల్లో బలమైన ప్రజా ఉద్యమాలని నిర్మిస్తామని ఈ సందర్భంగా వారు అన్నారు ఈ వందేళ్ల కాలంలో అనేక ఒడుదొడుకులు ఉన్నాయని వాటన్నిటిని సమీక్షించుకొని భవిష్యత్ కర్తవ్యాన్ని రూపొందించు కుంటామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు ఎల్ చిన్న పర్వయ్య పిరోల్ల పోశెట్టి గౌతం కుమార్ నాయకులు ఎస్ సుధాకర్ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# కొల్లూరు పరిధిలో ఎండు గంజాయి, గంజాయి చాక్లెట్ల పట్టివేత

పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 19 తెలంగాణ పత్రిక



సంగారెడ్డి జిల్లా కొల్లూరు పోలీస్ స్టేషన్ పరిధిలో మాదకద్రవ్యాల అక్రమ రవాణా పై పోలీసులు కీలక విజయం సాధించారు. కొల్లూరు ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డుపై గంజాయి చాక్లెట్లను విక్రయిస్తున్న వ్యక్తిని మాదాపూర్ ఎస్ఓటీ పోలీసులు, కొల్లూరు పోలీసులు సంయుక్తంగా పట్టుకున్నారు. ఎస్ఓటీ సిబ్బంది, కొల్లూరు పోలీసుల సంయుక్త దాడుల్లో వెస్ట్ బెంగాల్‌కు చెందిన సోమనాథ్ దాస్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. అతడు వెస్ట్ బెంగాల్ నుంచి గంజాయిని కొనుగోలు చేసి, ఇక్కడ విక్రయిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. నిందితుడి వద్ద నుంచి సుమారు అరకిలో ఎండు గంజాయి, అలాగే 220 గంజాయి చాక్లెట్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి, నిందితుడిని విచారిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మాదకద్రవ్యాల నియంత్రణకు కఠిన చర్యలు తీసుకుంటామని, గంజాయి విక్రయాలు, రవాణా పై నిరంతర నిఘా కొనసాగుతుందని పోలీసులు హెచ్చరించారు.

# కేసీఆర్ నగర్‌లో విషాదం ఎనిమిదో అంతస్తు నుంచి జారిపడి యువతి మృతి

పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 19 తెలంగాణ పత్రిక

ఒకే ప్రైవేట్ కంపెనీలో పనిచేస్తున్న సహోద్యోగుల మధ్య ఉన్న పరిచయం విషాదాంతానికి దారితీసిన ఘటన తెల్లపూర్ లోని కేసీఆర్ నగర్‌లో చోటు చేసుకుంది. ఎనిమిదో అంతస్తు నుంచి జారిపడి ఓ యువతి మృతి చెందడంతో ఆ ప్రాంతంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

సంఘటన వివరాలు:

మృతురాలు సకిన ఫాతిమా, నిందితుడు హుస్సేనాలి ఇద్దరూ ఒక ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగులుగా పని చేస్తూ పరిచయస్తులుగా ఉన్నారు. ఫాతిమా కుటుంబానికి కేసీఆర్ నగర్‌లోని బ్లాక్ నంబర్40 లో డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు కేటాయించబడింది. నిన్న ఫాతిమా, హుస్సేనాలి కలిసి ఆ డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు వద్దకు వచ్చారు. అదే సమయంలో ఫాతిమా తండ్రి ఇంటికి రావడంతో, తండ్రి గొంతు వినిపించడంతో ఆమె భయాందోళనకు గురైంది. తండ్రికి దొరికిపోతామనే భయంతో బాల్కనీ గుండా పక్క ఫ్లాట్‌లోకి వెళ్లేందుకు హుస్సేనాలి సహకారంతో ప్రయత్నించినట్లు పోలీసులు తెలిపారు. ఈ ప్రయత్నంలో ఆమెకు పట్టు తప్పి ఎనిమిదో అంతస్తు నుంచి కింద పడిపోయింది. తీవ్ర గాయాలవ్వడంతో ఫాతిమా అక్కడికక్కడే మృతి చెందింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు



పోలీసులు వెల్లడించారు.

# కేంద్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తున్న అఖిలభారత ప్రగతిశీల ఐక్య రైతు సంఘం

తెలంగాణ దినపత్రిక : డిసెంబర్ 19 బోధన్ మండలం :



మాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం.( ఎమ్ జి యాన్ ఆర్ ఎ ఎమ్ జి ఎ ) రద్దు చేయడానికి పేరు మార్చిడి భారత్‌బిగ్యారెంటీ ఫర్ రోజుగార్ అండ్ ఆ జీవికా మిషన్ పేరుతో బిల్లు తెచ్చి వ్యవసాయ కూలీలకు శతగో పంపెడుతున్న ప్రధాని మోడీ చర్యల్ని వ్యతిరేకిస్తూ ఆందోళన సిద్ధం కండి అంటూ పడాల శంకర్, గంధం సీతారామ్ పిలుపునిచ్చారు అఖిల భారత ఐక్య రైతు సంఘం. (ఏ ఐ యూ కె స్ )అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం. (ఏ ఐ పీ కె ఎం స్) బోధన్ పట్టణ కేంద్రంలో బోధన్ మరియు సాలూర ఉమ్మడి మండలాల ఆధ్వర్యంలో బోధన్ పట్టణంలోని సిపిఐ పాత్రికేయ మిత్రుల సమావేశం నిర్వహించింది.ఈ సందర్భంగా ( ఏ ఐ యూ కె స్)నిజమాబాద్ జిల్లా కమిటీ నాయకులు పడాల శంకర్, అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం బోధన్, సాలూర ఉమ్మడి మండలాల కార్యదర్శి గంధం సీతారాం లు మాట్లాడుతూ. దేశవ్యాప్తంగా వ్యవసాయ రంగంలో యంత్ర పరికరాలు రావడంతో వ్యవసాయాన్ని నమ్ముకొని ఉన్న కోట్లాదిమంది వ్యవసాయ కూలీలు ఉపాధి కోల్పోయారు. ఉపాధి నైన చూపండి సాగు భూములైన ఇవ్వండి ఆందోళన కార్యక్రమాలు కొనసాగాయి దీని ఫలితంగా మొదటి యు పీ ఏ సర్కారులో వామపక్ష పార్టీల ప్రతిపాదన మేరకు మాహ త్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రూపొందించడం జరిగింది అని అన్నారు. ఈ చట్టం వ్యవసాయ కూలీలకు కనీస వేతన చట్టం అమలు పని గ్యారంటీ పని కోరిన వారికి పని కల్పించలేక పోతే నిరుద్యోగ భృతి పని స్థలాల్లో ప్రమాదం లో మరణిస్తే నష్టపరిహారం చెల్లించే విధంగా చట్టంలో రక్షణ కల్పించారు అని అన్నారు. ఈ చట్టం పరిధిలో 90శాతం నిధులు కేంద్ర ప్రభుత్వం భరించాలి. 10% రాష్ట్ర ప్రభుత్వాలు భరించాలి నిర్దిష్టంగా పేర్కొంది యంత్ర పరికరాలతో వ్యవసాయ కూలీలు ఉపాధి కోల్పోయారని అందుకుగాను ఈ చట్టంలో యంత్ర ప్రవేశాన్ని నిషేధించింది అని అన్నారు. కానీ 2014 అధికారంలోకి వచ్చిన బిజెపి మోడీ సర్కార్ ఉపాధి హామీ చట్టానికి తూట్లు పోవడం ప్రారంభించారని డిజిటల్ హాజరు పట్టిక తో పాటు నిధుల కోత. చట్టంలో మార్పులు ఒకటి.. ఒకటిగా చేస్తూ వ్యవసాయ కూలీలకు వ్యతిరేకంగానూ కార్పొరేట్ శక్తులకు అనుకూలమైన విధానాలను రూపొందించడంతో ఘరానా మోసగాడిగా మోడీ వ్యవసాయ కూలీలకు తీరిన అన్యాయం చేశాడని ఆగ్రహించారు తేనె పూసిన కత్తి లాగా పని దినాలను 100 నుంచి 125 పెంచుతున్నామని అట్లాగే పేరు మాత్రమే మారుస్తున్నామని మోస పూరితంగా పార్లమెంట్లో ఆమోదానికి పెట్టారని అని అన్నారు.. చట్టం ని మార్చి స్కీముగా రూపొందిస్తే పని గ్యారంటీ పోతుంది... 125 రోజులు కాదు కదా 200 రోజులు పెట్టిన అమలు జరిగే పరిస్థితి కాదు చట్టానికి మాత్రమే అమలు చేసుకోనే శక్తి,సామర్థ్యం ఉంటుందని స్కీములకు ఉండదని అన్నారు. గత సంవత్సరం తెలంగాణ రాష్ట్రంలో 12 కోట్ల 50 లక్షల పని దినాలు కల్పిస్తే ఈ సంవత్సరం ఏడు కోట్ల 50 లక్షల పది దినాలు మాత్రమే ఉపాధి కూలీలకు కల్పించారు. ఈ చట్టాన్ని నీరుగార్చి పనిలో ప్రభుత్వం ఉందని అనడానికి నిదర్శనమని అన్నారు. జవాబుదారీతనం ఉండదని అన్నారు.. అందుకే ఈ మార్పుని వ్యతిరేకిస్తున్నా మన్నారు. చట్టం స్థానంలో ఈ స్కీమ్ ని అమలు చేస్తే కేంద్ర ప్రభుత్వం 90% ఆర్థిక భారాన్ని ముగిసేది కేవలం 60 శాతం మాత్రమే 10% రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థిక భారం మోసేది. కానీ నేడు కేంద్రం 60 శాతం రాష్ట్రాలు 40 శాతం ఆర్థిక భారాన్ని మోయాల్సి వస్తుందని గుర్తు చేశారు.2005 ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకోవడానికి ఆందోళన చేయాలని పిలుపునిచ్చారు.ఈ పాత్రికేయ మిత్రుల సమావేశంలో అఖిలభారత ప్రగతిశీల ఐక్య రైతు సంఘం నాయకులు సిహెచ్ రమేష్, నాగేష్, ఎల్లప్ప, శంకర్, దత్తు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ మెగా లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి. రాజీయే రాజమార్గం

**– ప్రసన్న కుమార్, డిఎస్పీ సూర్యాపేట డివిజన్**

తెలంగాణ పత్రిక, సూర్యాపేట డిసెంబర్ 19

ఈ నెల 21 వ తేదీన జరగనున్న జాతీయ మెగా లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూర్యాపేట డిఎస్పీ ప్రసన్నకుమార్ విజ్ఞప్తి చేశారు. జాతీయ మెగా లోక్ అదాలత్ ద్వారా త్వరితగతిన, ఇరువైపుల సమ్మతితో సమస్యలను పరిష్కరించుకునే అవకాశం అందుబాటులో ఉందని తెలిపారు. రాజీ చేసుకునే అవకాశమున్న వివిధ రకాల కేసులు క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదాలు, ఆస్తి విభజన కేసులు, వైవాహిక జీవితం & కుటుంబ సమస్యలకు సంబంధించిన కేసులు, డ్రంకన్ డ్రైవ్, మోటారు వాహన చట్ట ఉల్లంఘనలు, చెక్ బౌన్స్ కేసులు, బ్యాంకు రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం తదితర కేసులు పరిష్కరించుకోవచ్చు అని వివరించారు. కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని వృథా చేసుకోవద్దని అన్నారు. న్యాయశాఖ అందిస్తున్న ఈ అవకాశాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని సూచించారు.




# 22 నుంచి స్కూల్ కాంప్లెక్స్ సమావేశలు డి ఓ వెంకటేశ్వర్లు ఆదేశాలు



సంగారెడ్డి డిసెంబర్ 19 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి....

సంగారెడ్డి జిల్లాలోని అన్ని మండలాలలో ఈనెల 22 నుంచి స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు నిర్వహించాలని డిఓ వెంకటేశ్వర్లు ఆదేశాలు జారీ చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ 22,23 తేదీల్లో ప్రాథమిక సాయి ఉపాధ్యాయులకు 29,30 తేదీల్లో ప్రాథమికోన్నత స్థాయి ఉపాధ్యాయులకు సమావేశాలు జరుగుతాయని తెలిపారు. ఈ సమావేశాలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని ఎంఈఓ లకు సూచించారు. ఏమి వోలు అందరూ ఉపాధ్యాయులు హాజరయ్యేలా చూడాలని వారికి తెలపడం జరిగినది.

## ఈరోజు బోధన్ మండలంలోని మాజీ ఎమ్మెల్యే షకీల్ ఆమేర్ స్వగృహంలో బి ఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచిన బెల్లల్ సర్పంచ్ రాజు మరియు వార్డ్ మెంబర్లను సన్మానించడం జరిగింది.



తెలంగాణ పత్రిక. బోధన్. మండలం. డిసెంబర్ 19.

నిజాంబాద్ జిల్లా బోధన్ మండలంలోని బి ఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచిన బెల్లాల్ గ్రామ సర్పంచ్ దారావత్ రాజు మరియు వార్డు నెంబర్లను తనతో పాటు వచ్చిన వార్డ్ మెంబర్లను మాజీ ఎమ్మెల్యే షకీల్ గారి ఆధ్వర్యంలో సన్మానించి పూలదండలు వేయడం జరిగింది ఈయన ఒక యువకుడు బీటెక్ చదువుకున్నా విద్యార్థి కాబట్టే గ్రామాన్ని అభివృద్ధి చేయగలడు ఇలాంటి యువకులు పార్టీ నుంచి గెలవడం చాలా ఆనందదాయకంగా ఉందని ఎమ్మెల్యే హర్షం వ్యక్తం చేశారు సర్పంచ్ రాజు తో పాటు తన గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో వచ్చి ఎమ్మెల్యే షకీల్ గారి నీ కలిసిన అనంతరం ఎమ్మెల్యే షకీల్ త మా గ్రామ ప్రజలకు సన్మానం చేయడం జరిగింది.

## జాతీయ మెగా లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి.

**– రాజీయే రాజమార్గం.కోదాడ డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి**

కోదాడ : డిసెంబర్ 19(తెలంగాణ పత్రిక)



ఈ నెల 21 ఆదివారం జరగనున్న జాతీయ మెగా లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోదాడ డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. జాతీయ మెగా లోక్ అదాలత్ ద్వారా త్వరితగతిన, ఇరువైపుల సమ్మతితో సమస్యలను పరిష్కరించుకునే అవకాశం అందుబాటులో ఉందని తెలిపారు. రాజీ చేసుకునే అవకాశమున్న వివిధ రకాల కేసులు క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదాలు, ఆస్తి విభజన కేసులు, వైవాహిక జీవితం మరియు కుటుంబ సమస్యలకు సంబంధించిన కేసులు, డ్రంకన్ డ్రైవ్, మోటారు వాహన చట్ట ఉల్లంఘనలు, చెక్ బౌన్స్ కేసులు, బ్యాంకు రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం తదితర కేసులు అని వివరించారు. కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని వృథా చేసుకోవద్దని అన్నారు. న్యాయశాఖ అందిస్తున్న ఈ అవకాశాన్ని ప్రజలందరూ వినియోగిం చుకోవాలని సూచించారు.

## కడ్తాల్ ప్రజలకు రుణపడి ఉంటా కడ్తాల్ సర్పంచ్ రాయకంటి బిక్షపతి...

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి నియోజకవర్గం)



కల్వకుర్తి నియోజకవర్గంలో కడ్తాల్ మండల కేంద్రానికి రెండవ విడత సర్పంచ్ ఎన్నికలు జరిగాయి. అందులో భాగంగా కడ్తాల్ మండల కేంద్రంలో దాదాపుగా 5,600 ఓటర్లు ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ నుండి మాజీ వార్డు సభ్యుడు రాయకంటి బిక్షపతి,బిఆర్ఎస్ పార్టీ నుండి మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ పోటీ చేయడంతో హోరాహోరిగా జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాయకంటి బిక్షపతి 65 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. గతంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి లక్ష్మీ నరసింహా రెడ్డి సర్పంచ్‌గా గెలుపొందడం జరిగింది. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ కార్యకర్త గా, వార్డు సభ్యుడిగా ఉన్న బిక్షపతి గెలుపొందడం జరిగింది. బిక్షపతి మాట్లాడుతూ కడ్తాల్ ప్రజలకు ఎల్లప్పుడూ సేవలు చేస్తూ అందుబాటులో ఉంటానని తెలిపారు.

## పోతేపల్లి గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటా

**- పోతేపల్లి సర్పంచ్ తగుళ్ళ కొండల్ యాదవ్..**

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి నియోజకవర్గం)



వెల్దండ మండలం పోతేపల్లి గ్రామ సర్పంచ్‌గా తగుళ్ళ కొండల్ యాదవ్ 330 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. వెల్దండ మండలంలోని పోతేపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొండల యాదవ్ ఘన విజయంతో పాటు 10వార్డు సభ్యుల ను కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా కొండల్ యాదవ్ గ్రామంలో ఉంటూ ప్రజల కు అందుబాటులో ఉంటూ అన్ని విధాలుగా సేవా కార్యక్రమాలు చేస్తూ బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేయడం 10వార్డు సభ్యులకు 10 వార్డు సభ్యులు కూడా కైవసం చేసుకోవడం గర్వనియమని, పోతేపల్లి ప్రజల ఆశీర్వాదంతో గెలుపొందినట్లు కొండల్ యాదవ్ తెలిపారు. పోతేపల్లి గ్రామంలో మొత్తం 1,320 ఓట్లు ఉండగా 1,164 ఓట్లు పోలు కావడంతో కొండల్ యాదవ్ కు 730 ఓట్లు రావడం 330 మెజార్టీతో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపొందడం శుభపరణీయమని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఈ నెల 20 న సంగారెడ్డి, నారాయణఖేడ్ లలో ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్స్ & రిజిస్ట్రేషన్ మేళా

సంగారెడ్డి, డిసెంబర్ 19(తెలంగాణ పత్రిక ) న్యూస్ ప్రతినిధి....

సంగారెడ్డి జిల్లాలోని ఆహార వ్యాపార నిర్వాహకుల (ఫుడ్ బిజినెస్ ఆపరేటర్లు) కొరకుఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్స్ , రిజిస్ట్రేషన్ మేళా డిసెంబర్ 20, 2025 నిర్వహించనున్నట్లు జిల్లా అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ అధికారి అమృత శ్రీ శు క్రవారం నాడొక ప్రకటనలో తెలిపారు. ఈ మేళా జిల్లాలో సంగారెడ్డి, నారాయణఖేడ్ లలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సంగారెడ్డిలో కలెక్టరేట్ కాంప్లెక్స్ లోని గెజిటెడ్ ఫుడ్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో, నారాయణఖేడ్‌లో శ్రీ వెంకటేశ్వర సినిమా థియేటర్ నందు, ఉదయం 10.00గంటల నుంచి నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర ఆహార భద్రతా కమిషనర్ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆహార వ్యాపార నిర్వాహకులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఎఫ్ఎస్ ఎస్ఏఐ లైసెన్సులు, రిజిస్ట్రేషన్లు పొందడం లేదా రెన్యువల్ చేసుకోవాలని ఆమె సూచించారు. మరిన్ని వివరాలకు 9908978790, 9985600602 మొబైల్ నంబర్లలో సంప్రదించవచ్చని తెలిపారు.

## మార్కెట్ చైర్ పర్సన్ గ్రామంలో బీజేపీ, బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపు.

**- మక్తమాదారం సర్పంచ్‌గా లక్ష్మీదేవి నరసింహా గౌడ్**

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి నియోజకవర్గం)



కడ్తాల్ మండలం మక్తమాదారం గ్రామంలో సర్పంచ్‌గా లక్ష్మీదేవి నరసింహ గౌడ్ భారీ మెజార్టీతో గెలుపొందారు. మొత్తం మాదారం గ్రామంలో 1,160 ఓట్లు ఉన్న బిజెపి,బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి లక్ష్మీదేవి నరసింహ గౌడ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పై 259 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ప్రజల మధ్య లో ఉంటూ అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజల ఆశీర్వాదంతో గెలుపొందినట్లు నరసింహ గౌడ్ తెలిపారు.సర్పంచ్ అంటే బాధ్యత నిబద్ధతతో పనిచేస్తే గ్రామం అభివృద్ధి చెందుతుందని, లక్ష్యంతో పని చేసి ప్రజల్లో చిరస్థాయిగా నిలుస్తామని అని అన్నారు.

## గోకారంలో టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ముగ్గురు సస్పెండ్.

**- మాజీ ఎమ్మెల్యే పైల్ల శేఖర్ రెడ్డి సూచన మేరకు.**

**- టిఆర్ఎస్ గ్రామ శాఖ ఆదేశానుసారం.**

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం డిసెంబరు 19.

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని గోకారం గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు కొందరు స్థానిక సర్పంచ్ ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీ తరఫున అభ్యర్థికి సపోర్టు చేయక పార్టీకి ద్రోహం చేస్తూ పార్టీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీకి సపోర్ట్ చేసినారు టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ ఫిర్యాదు మేరకు మండల శాఖ ఆదేశానుసారం మాజీ ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి సూచన మేరకు గోకారం గ్రామానికి చెందిన టిఆర్ఎస్ కార్యకర్తలు మద్దెల ధనంజయ మాజీ గుట్ట డైరెక్టర్, ఎర్ర లింగయ్య, దేశపాక శ్రీకాంత్, వీళ్లను పైళ్ల శేఖర్ రెడ్డి సూచన మేరకు పార్టీ నుండి సస్పెండ్ చేస్తూ గ్రామ శాఖ పత్రిక ప్రకటన ద్వారా తెలియజేసినారు. ఏమైనా చెప్పాలంటే మండల పార్టీ కి చెప్పవచ్చా అని కోరినారు.

## పిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్ కలిసిన ఎక్వాయిపల్లి సర్పంచ్ కరుణాకర్ గౌడ్

తెలంగాణ పత్రిక కల్వకుర్తి (నియోజకవర్గం)



కడ్తాల మండలం ఎక్వాయిపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాలకూర్ల కరుణాకర్ గౌడ్ ఘన విజయం సాధించారు. ఎక్వాయి పల్లి గ్రామంలో 1,705 ఓట్లు పోల్ కావడం తో ప్రత్యర్థి అభ్యర్థి పై 350 ఓట్ల మెజార్టీతో కరుణాకర్ గౌడ్ భారీ మెజార్టీతో గెలు పొందారు. గతంలో కరుణాకర్ గౌడ్ తండ్రి బుగ్గయ్య గౌడ్ ఎంపిటిసిగా గెలుపొంది ఆమనగల్ ఎంపీపీ గా పని చేశారు, కరుణాకర్ గౌడ్ తల్లి గతంలో ఎంపిటిసిగా గెలుపొందారు, ప్రస్తుతం కరుణాకర్ గౌడ్ ఎక్వాయిపల్లి సర్పంచ్‌గా గెలుపొందడం తో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు,పిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్‌ను మర్యాద పూర్వకంగా కలిసి కలిశారు, పిసిసి అధ్యక్షులు కరుణాకర్ గౌడ్ ను అభినందించారు ,ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి రవి కాంత్ గౌడ్, గోపాల్ రెడ్డి, చరణ్, సందీప్, పాండు, మహేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# జనశక్తి మజ్దూర్ సభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా భాస్కర్ నియామకం

**- హైదరాబాద్, హనుమకొండ జిల్లాలకు అధ్యక్షుల నియామకం**

పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 19 తెలంగాణ పత్రిక

తెలంగాణ జనశక్తి మజ్దూర్ సభ లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్) లేబర్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా భాస్కర్ను నియమించినట్లు తెలంగాణ రాష్ట్ర జనశక్తి మజ్దూర్ సభ అధ్యక్షులు సురేందర్ శుక్రవారం తెలిపారు. అలాగే హైదరాబాద్ జిల్లా అధ్యక్షునిగా బుక్క అజయ్ కృష్ణ, హనుమకొండ జిల్లా అధ్యక్షునిగా పసునూరి రఘులను నియమించినట్లు ఆయన వెల్లడించారు. త్వరలో జనశక్తి మజ్దూర్ సభ రాష్ట్ర కమిటీని పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసి, తెలంగాణలోని మిగతా జిల్లాలకు కూడా నూతన కమిటీలను నియమించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సురేందర్ మాట్లాడుతూ, రాష్ట్రంలో లక్షలాది కుటుంబాలు కాంట్రాక్ట్ విధానం పేరిట ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల చేత తీవ్రంగా దోపిడీకి గురవుతున్నాయని ఆరోపించారు. మూడు, నాలుగు దశాబ్దాలుగా పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు ఇప్పటికీ సరైన వేతనాలు అందడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. కాంట్రాక్ట్ కార్మికులకు నెలకు కేవలం 1516 వేల రూపాయలు మాత్రమే ఇవ్వడం అన్యాయమని, కొత్తగా చేరినవారికీ, దశాబ్దాలుగా పనిచేస్తున్నవారికీ ఒకే జీతం ఇవ్వడం సరికాదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రాణాలను పణంగా పెట్టి పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు కూడా కనీస వేతనాలు ఇవ్వకపోవడం దారుణమని విమర్శించారు. తక్షణమే కాంట్రాక్ట్ కార్మికులందరికీ కనీసం రూ.30,000 వేతనం అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నూతనంగా నియమితులైన నాయకులు కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆయన కోరారు.

# ఉపాధి హామీ పథకాన్ని రక్షించుకుందాం సిపిఎం పార్టీ నాయకులు

వనపర్తి జిల్లా ఆత్మకూర్ తెలంగాణ పత్రిక 19



ఆత్మకూరు మండలం మూలమల్ల గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఉపాధి హామీ చట్టాన్ని రక్షించుకుందామని జి రామ్ జి బిల్లును రద్దు చేయాలని మూలమల్ల గ్రామపంచాయతీ సెక్రటరీ జైపాల్ రెడ్డి మెమొరంటం చేశారు. ఈ సందర్భంగా సీపీఎం పార్టీ మండల కార్యదర్శి ఎస్ రాజు మాట్లాడు తూ నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన జి రామ్ జి బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని ఉపాధి హామీ పథకానికి తూట్లు పొడిచే విధంగా ఉన్న ఈ బిల్లును ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని ఈ బిల్లులో యంత్రాలను ఉపయోగించవచ్చు అని ఉన్న అంశాలు కాంట్రాక్టర్లకు పెట్టుబడుదారులకు అవకాశాలు కల్పించే విధంగా కూలీలను పనికి దూరం చేసే విధంగా ఉన్నాయని ఈ బిల్లుతో కూలీల పట్ల బీజేపీ యొక్క నిజస్వరూపం బయటపడిందని అన్నారు దేశంలో 40 శాతం గా ఉన్న ఉపాధి కూలీలకు పని కల్పిస్తున్న ఉపాధి హామీ చట్టానికి రెండు లక్షల కోట్ల రూపాయలు కేటాయించాలని కూలీలకు పని దినాలు 200 పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

# రంగుల అన్వేషణలో విద్యార్థుల ప్రతిభా ప్రదర్శన

పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 19 తెలంగాణ పత్రిక





జీఎస్ హెచ్ఎస్ డైరెక్టర్ ప్రొఫెసర్ శామ్యూల్ థరూర్, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ వీ.ఆర్. శాస్త్రి, కోర్సు సమన్వయకర్త డాక్టర్ లలిత సింధూరి తదితరులు విద్యార్థుల సృజనాత్మకతను, కళాకృతుల్లో ప్రతిఫలించిన విద్యాపరమైన నైపుణ్యాలను ప్రశంసించారు. రంగును శక్తివంతమైన దృశ్య భాషగా విద్యార్థులు అవగాహన చేసుకున్న తీరు, నిర్మాణాత్మక కళా విద్య ప్రభావాన్ని స్పష్టంగా చూపిస్తోందని అతిథులు అభిప్రాయపడ్డారు.

జీఎస్ హెచ్ఎస్‌లోని లలిత కళల విభాగం ఆధ్వర్యంలో రంగు అధ్యయన కోర్సు ఫలితాలను ప్రతిబింబించే కళా ప్రదర్శనను శుక్రవారం విజయవంతంగా నిర్వహించారు. ఈ ప్రదర్శనలో విద్యార్థులు రంగు సిద్ధాంతం, దాని వ్యక్తీకరణాత్మక వినియోగాలపై లోతైన అవగాహనను ప్రతిఫలించే కళాకృతులను ప్రదర్శించారు. రంగుల ప్రాథమిక అంశాలు, రంగు ప్రణాళిక, దృశ్య సంభాషణలో రంగుల పాత్ర వంటి అంశాల పై సమగ్ర అధ్యయనం ద్వారా రూపొందించిన చిత్రాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పాఠ్యాంశాలలో భాగంగా విద్యార్థులు లియోనార్డో డా విన్సీ, పాబ్లో పికాసో, విన్సెంట్ వాన్ గోహ్, సాల్వడార్ డాలీ, రాజా రవివర్మ, జామిని రాయ్ వంటి ప్రముఖ కళాకారుల కళాశైలుల నుంచి ప్రేరణ పొందిన మాస్టర్ కలర్ స్కీములను విశ్లేషించి సాధన చేశారు. ఈ కోర్సు చరిత్ర పూర్వకాలం నుంచి వర్తమాన కాలం వరకు కళా సంప్రదాయాలను ప్రతిబింబించడంతో పాటు, భారతీయ మరియు పాశ్చాత్య కళా ధోరణులను సమన్వయపరిచింది. దీని ద్వారా విద్యార్థులకు రంగుల వినియోగం పై విస్తృతమైన చారిత్రక, సమకాలీన దృక్పథం లభించింది. లలిత కళల విభాగం ఆచార్యుడు డాక్టర్ ఆదిశేషయ్య సాదే మార్గదర్శనంలో నిర్వహించిన ఈ ప్రదర్శనను గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా

# నదీ వారసత్వాన్ని అధ్యయనం చేద్దాం

**- మూసీ నది హైదరాబాదు పరిణామ క్రమం పై గీతంలో ప్రదర్శన**

పటాన్చెరువు నియోజకవర్గం డిసెంబర్ 19 తెలంగాణ పత్రిక





హైదరాబాదు నదీ వారసత్వాన్ని విమర్శనాత్మకంగా అధ్యయనం చేసే ఉద్దేశంతో 'మూసీ నది హైదరాబాదు పరిణామం' అంశం పై శుక్రవారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ప్రత్యేక ప్రదర్శన నిర్వహించారు. దక్కన్ ఆర్కైవ్స్ సహకారంతో గీతం స్కూల్ ఆఫ్ హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (జీఎస్ హెచ్ఎస్) ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. ఈ ప్రదర్శనలో చారిత్రక పత్రాలు, అరుదైన ఛాయాచిత్రాలు, మ్యాపులు, దృశ్య దృష్టాంతాలతో కూడిన విలువైన ఆర్కైవల్ మెటీరియల్‌ను ఆలోచనాత్మకంగా సేకరించి ప్రదర్శించారు. మూసీ నదితో హైదరాబాదు నగరానికి ఉన్న దీర్ఘకాలిక, సంక్లిష్ట సంబంధాన్ని ఈ ప్రదర్శన సందర్శకులకు ఆకట్టుకునే కథన రూపంలో పరిచయం చేసింది. దృశ్య మరియు పాఠ్య ఆధారాల ద్వారా 20వ శతాబ్దం ప్రారంభంలో జరిగిన వినాశకర వరదల నుంచి జలాశయాల అభివృద్ధి, నగర మౌలిక సదుపాయాల విస్తరణ, పట్టణ ప్రణాళికల ద్వారా ల్యాండ్‌స్కేప్ పునర్నిర్మాణం వరకు హైదరాబాదు పరివర్తనను ఈ ప్రదర్శన స్పష్టంగా వివరించింది. పర్యావరణ సవాళ్లు పౌర ప్రతిస్పందనలను, నగర దీర్ఘకాలిక అభివృద్ధిని ఎలా ప్రభావితం చేశాయన్న అంశాన్ని ప్రధానంగా ప్రతిబింబించింది. పర్యావరణ స్థితిస్థాపకత,పట్టణాభివృద్ధి, చారిత్రక జ్ఞాపకాలను పరిరక్షించుకోవాల్సిన అవసరం వంటి కీలక అంశాలను ఈ కార్యక్రమం నొక్కి చెప్పింది. చరిత్రకారులు, ఆర్కైవిస్టులు, పరిశోధకులు, విద్యార్థులను ఒక వేదికపైకి తీసుకొచ్చి హైదరాబాదు నదీ వారసత్వాన్ని సమగ్రంగా, విమర్శనాత్మకంగా అధ్యయనం చేయడానికి ఇది దోహదపడింది. ఈ ప్రదర్శనకు అధ్యాపకులు, విద్యార్థులు, చరిత్రాభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. నగర గతాన్ని అర్థం చేసుకోవడంలో, హైదరాబాదు గుర్తింపును రూపుదిద్దడంలో మూసీ నది యొక్క శాశ్వత ప్రాముఖ్యతను ఈ ప్రదర్శన మరింత స్పష్టంగా తెలియజేసిందని వారు అభిప్రాయపడ్డారు.

## జాడి గ్రామ ఎన్నికలు గెలిచిన బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ నర్సన్న జ్యోతి నీ ఘనంగా సన్మానించిన మహమ్మద్ షకీల్

తెలంగాణ దినపత్రిక డిసెంబర్ 19 బోధన్ మండలం :



బోధన్ నియోజకవర్గంలోని ఇటీవల వివిధ గ్రామాలలో మొదటి విడత గ్రామ ఎన్నికల్లో ఎన్నికైన బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ వార్డు సభ్యులు శుక్రవారం రోజున స్థానిక బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలోని.మహమ్మద్ షకీల్ చేతుల మీదగా సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాడి గ్రామ ఎన్నికలో గెలిచిన వార్డు సభ్యులు సర్పంచ్, నర్సన్న జ్యోతి స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు మహమ్మద్ షకీల్ కి పూలమాలవేసి మర్యాద పూర్వకంగా కలిసినారు. ఈ సందర్భంగా గెలుపొందిన సర్పంచ్ లు ప్రజా ప్రయోజనాల అనుగుణంగా పనిచేసి భవిష్యత్తులో రాబోయే ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికలో టిఆర్ఎస్ పార్టీ సత్తా చాటి పార్టీ జెండా ఎగురవేయాలని గెలిచిన సర్పంచ్‌ల కు వార్డ్ సభ్యులకు కార్యకర్తలకు తెలియజేశారు. అనంతరం మహమ్మద్ షకీల్ గ్రామ వార్డ్ సభ్యులను సర్పంచ్ నర్సన్న జ్యోతి నీ శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ సమగ్ర అభివృద్ధి ప్రధాన ధ్యేయం మని తెలుపుతూ రాష్ట్ర ప్రభుత్వ ద్వారా కేటాయించే నిధులను సమగ్ర గ్రామా భివృద్ధికి కృషి చేస్తామని అన్నారు.

# మున్నూరు కాపు సంఘానికి నరసయ్య సేవలు ప్రశంసనీయం

**– రాష్ట్ర మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు పురుషోత్తమరావు**

చిలుకూరు డిసెంబర్ 19:( తెలంగాణ పత్రిక )

మండల కేంద్రంలో ని ఇటీవల మరణించిన బిఆర్ఎస్ నాయకులు కస్తూరి నరసయ్య. వారు నివాసంలో శుక్రవారం ఆయన చిత్రపటానికి మున్నూరు కాపు సంఘం నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మున్నూరు కాపు సంఘానికి చేసిన సేవలు ప్రశంసనీయమ ని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుట్టం పురుషోత్తమరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆవుల రామారావు, రాష్ట్ర కార్యదర్శి ఇందూరు తిరుపతి తదితరులు కొనియాడారు. కమ్యూనిస్టు పార్టీ కుటుంబంలో జన్మించి అనేక



వామపక్ష ఉద్యమాల్లో క్రియాశీలక క్రియాశీలక పాత్ర వహించారన్నారు. తొలి, మలిదశ తెలంగాణ ఉద్యమాలలో పాల్గొని, ప్రజల ఆకాంక్ష మేరకు కెసిఆర్ నాయకత్వంలో టిఆర్ఎస్ పార్టీలో చేరి తెలంగాణ సాధనలో తన పాత్ర నిర్వహించారన్నారు. ఆయన రాజకీయంగానే కాకుండా ప్రజా సమస్యల పట్ల అవగాహన కలిగి అన్ని రాజకీయ పక్షాలతో సామరస్య భావంతో ముందుకు సాగారన్నారు. నరసయ్య అకాల మృతి పట్ల ప్రగాఢ శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మున్నూరు కాపు సంఘ నాయకులు జాబి శెట్టి చంద్రమౌళి, పాలేటి రామారావు, కోలా ఉపేందర్ రావు, బండ్లకోటయ్య, ఏనుగుల వీరాంజనేయులు, పొట్ట జగన్మోహన్రావు, సన్నీరు మురళి, పి గంగాధర్, గంటం రవి, కస్తూరి సైదులు, అంజయ్య, కస్తూరి రాములు, సత్యనారాయణ, నాగేశ్వరరావు, భద్రం, రాజు, పిచ్చయ్య, వెలగొండ బిక్షమయ్య, సత్యం కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ వికాస్ పథకం ఆశలు అప్లికేషన్లు కానీ లోన్లు శూన్యం

కామారెడ్డి, డిసెంబర్ 19 ( తెలంగాణ పత్రిక )

తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన రాజీవ్ వికాస్ పథకం ఇప్పుడు తీవ్ర విమర్శలకు గురవుతోంది. నిరుద్యోగ యువత, స్వయం ఉపాధి ఆశించే వర్గాలకు సులభంగా రుణాలు అందిస్తామని ఘనంగా ప్రకటించిన ప్రభుత్వం, ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరించి నెలలు గడిచినా ఇప్పటివరకు ఒక్కరికి కూడా లోన్ అందలేదన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ ప్రకటనల పై నమ్మకం ఉంచి రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది యువత ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకున్నారు. చిన్న వ్యాపారాలు, పరిశ్రమలు, సేవా రంగాల్లో ఉపాధి కల్పించుకోవాలని ఆశించిన వారు బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారు. కానీ “అప్లికేషన్ ప్రాసెస్‌లో ఉంది”, “మార్గదర్శకాలు రాలేదు”, “నిధులు విడుదల కాలేదు” అనే సమాధానాలతోనే



అధికారులు చేతులు దులుపుకుంటున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ప్రకటించిన గడువులు ఇప్పటికే ముగిసినా, అప్లికేషన్ స్టేటస్‌లో ఎలాంటి మార్పు లేకపోవడం అనుమానాలకు తావిస్తోంది. కొందరు దరఖాస్తుదారులు బ్యాంకులకు వెళ్లితే “ప్రభుత్వం నుంచి స్పష్టమైన ఆదేశాలు లేవు” అని చెబుతున్నారని, మరికొందరికి “లిస్ట్ ఇంకా ఫైనల్ కాలేదు” అని సమాధానం వస్తోందని తెలుస్తోంది. ఈ పథకం ద్వారా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, యువతకు ఆర్థిక భద్రత కలుగుతుందని ప్రభుత్వం చెప్పిన మాటలు ఇప్పటికి కాగితాలకే పరిమితమయ్యాయని విమర్శలు వస్తున్నాయి. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో ఇది కూడా ఒకటిగా మారిందా? అనే ప్రశ్నలు సామాన్యుల్లో తలెత్తుతున్నాయి. ఇదిలా ఉండగా, పథకం అమలు పై స్పష్టత ఇవ్వాలని, దరఖాస్తుల ప్రగతి వివరాలు బహిర్గతం చేయాలని, వెంటనే అర్హులకు లోన్లు మంజూరు చేయాలని యువజన సంఘాలు, ప్రతిపక్ష పార్టీలు డిమాండ్ చేస్తున్నాయి. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి రాజీవ్ వికాస్ పథకాన్ని నిజంగా ప్రజల వికాసానికి ఉపయోగపడేలా అమలు చేస్తుందా? లేక ఇది కూడా మరో అప్రయోజక హామీగానే మిగిలిపోతుందా? అన్నది వేచి చూడాల్సిందే.

# 2005 మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం రద్దు

**– 2025 కొత్త బిల్లు తీసుకురావడం సిగ్గుచేటు...**

**– సిపిఎం జిల్లా కమిటి సభ్యులు ఈసంపేల్లి బాబు**

నర్సంపేట డిసెంబర్ 19 తెలంగాణ పత్రిక

2005 మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేయకుండా కొనసాగించాలని సిపిఎం వరంగల్ జిల్లా కమిటీ సభ్యులు ఈసంపల్లి బాబు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఉపాధి హామీ పథకం చట్టాన్ని రద్దు చేయడం నిరసిస్తూ ఈరోజు సిపిఎం దుగ్గొండి మండల పార్టీ కమిటీ ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఈసంపల్లి బాబు మాట్లాడుతూ 2005 జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం చట్టాన్ని రద్దు చేసి కొత్త బిల్లు తీసుకొచ్చి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే కుట్రతో కేంద్ర ప్రభుత్వం కొత్తగా జి రామ్ జి చట్టాన్ని తీసుకువచ్చిందని విమర్శించారు, నాడు జి రామ్ జి చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు మోడీ ప్రభుత్యం మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం 2005 ను రద్దు చేసి, 2025 పేరుతో 197 బిల్లును తెచ్చి హడావుడిగా



చట్టం చేయడం కేంద్ర ప్రభుత్వ దివాలకోరుతనానికి నిదర్శనామని అన్నారు , ఈ కొత్త చట్టం వల్ల ఉపాధి హామీ చట్టం తల లేని మొండంగా తయారు అవుతుంది ఆవేదన వ్యక్తంచేశారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని వికసిత్ భారత్ 2047 లో భాగం చేస్తూ గ్యారంటీ రోజగార్ అజీవిక మిషన్ (గ్రామీణ)విబి జి ఆర్ఎ ఎం జి 2025గా మార్పు చేయడం కార్పోరేట్ సంస్థల ప్రయోజనం కోసమేనని విమర్శించారు, పార్లమెంటు లో చర్చ జరగకుండా, ఏకపక్షంగా బిల్లు ఆమోదించడాన్ని తీవ్రంగా ఖండించారు, ఆరెస్సెస్ ఎజెండాలో భాగంగా మహాత్మా గాంధీ పేరును కేంద్ర ప్రభుత్వం తొలగించిందన్నారు, 200రోజుల పని దినాలు కల్పించాలని, 600 రూపాయల వేతనం ఇవ్వాలని పేదలు డిమాండ్ చేస్తుంటే కేంద్ర ప్రభుత్వం అసలుకే ఎసరు పెట్టిందన్నారు, గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ పనులు దొరక్క వ్యవసాయ కార్మికులు పట్టణాలకు వలస పోతున్నారన్నారు, ఉపాధి హామీ పని కొన్ని కోట్లమంది వ్యవసాయ కార్మికులకు జీవనోపాధి కల్పిస్తుందన్నారు,90 శాతం కేంద్ర ప్రభుత్వం నిధులు ఇవ్వకుండా 60 శాతానికి తగ్గించుకోవడం,పని దినాలు తగ్గించడం కోసమే కొత్త చట్టం తెచ్చారన్నారు, రాష్ట్ర ప్రభుత్వాల పై భారాన్ని మోపే ఈ చట్టాన్ని ప్రజలు, ప్రజాస్వామిక వాదులు ఖండించాలని కోరారు, కేంద్ర ప్రభుత్వం వెంటనే కొత్త చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో పుచ్చకాయల కృష్ణారెడ్డి, అక్కపెల్లి సుధాకర్, కొంగర నరసింహ స్వామి, చెల్పూరి మొగిలి, చల్ల నర్సింహ్మ రెడ్డి,ఇజ్జగిరి కనకమల్లు, కోడెం రమేష్, యార నాగరాజు, ఈసంపల్లి విల్సన్ తదితరులు పాల్గొన్నారు.

# సే నో టు డ్రగ్స్ వాల్ పోస్టర్ ఆవిష్కరణ

కథలాపూర్ తెలంగాణ పత్రిక డిసెంబర్ 19

బహుజన స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (బీ.ఎస్.ఎఫ్.ఐ) చేపట్టిన ఆంటీ డ్రగ్ అవేర్నెస్ క్యాంపెయిన్ 60 రోజుల కార్యక్రమం పోస్టర్, శుక్రవారం కథలాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఎస్సై నవీన్ చేతుల మీదుగా “సే నో టూ డ్రగ్స్ ” పోస్టర్ ఆవిష్కరించారు, ఈ సందర్భంగా పోలీస్ అధికారులు ఎస్ఐ నవీన్ మాట్లాడుతూ – మాదక ద్రవ్యాల వాడకం నేటి యువతలో వేగంగా పెరుగుతోందని, అది వ్యక్తిగత జీవితం మాత్రమే కాకుండా కుటుంబం, సమాజం మొత్తానికి ముప్పుగా మారుతోందని తెలిపారు. డ్రగ్స్, సిగరెట్, మద్యం వంటి వ్యసనాలకు దూరంగా ఉంటేనే మన ఆరోగ్యం, భవిష్యత్తు కాపాడబడుతుందని సూచించారు. యువతలో అవగాహన కల్పించడం లక్ష్యంగా ఎడ్యుకేట్ ఆగిటేట్,ఆర్గనైజ్ అనే బాబాసాహెబ్ అంబేద్కర్ గారు ఇచ్చిన స్ఫూర్తితో ఈ కార్యక్రమాన్ని బీ.ఎస్.ఎఫ్.ఐ ప్రారంభించింది. నో స్మోకింగ్–నో ఆల్కహాల్ స్ట్రెస్ ఫ్రీ లైఫ్ అనే నినాదంతో రాష్ట్ర వ్యాప్తంగా ఆంటీ డ్రగ్స్ అవర్నస్ క్యాంపెయిన్ 60రోజులు కొనసాగుతోంది. ఈ సందర్భంగా బిఎస్ఎఫ్ఐ జగిత్యాల జిల్లా అధ్యక్షులు నల్ల వర్ధన్ మాట్లాడుతూ ముఖ్యంగా కాలేజ్ విద్యార్థులు చాయ్ కేఫ్ లో కూర్చుంటూ సిగరెట్ నుండి గంజాయి వైపు అలవాటు పడుతున్నారని ఎస్సై నవీన్ గారికి తెలిపారు, మాదకద్రవ్యాల ప్రభావం నుంచి సమాజాన్ని దూరంగా ఉంచడం ప్రతి యువకుడి బాధ్యత అని,




విద్యార్థులు తమ స్నేహితులను కూడా ఈ ఉద్యమంలో భాగం చేయాలని పిలుపునిచ్చారు. సమాజం డ్రగ్, మద్యపానం & ధూమపానం కి నొ” చెప్పి ఆరోగ్యవంతమైన, చైతన్యమయమైన భారత నిర్మాణానికి తోడ్పడాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా అధ్యక్షులు నల్ల వర్ధన్, జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రోళ్ల వినీత్, మండల నాయకులు శశిధర్, తదితరులు పాల్గొన్నారు.

# బిసి హాస్టల్ లో హెల్త్ క్యాంప్



భిక్కనూరు డిసెంబర్ 19 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)

మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని బీసీ హాస్టల్ లో డాక్టర్ దివ్య సందర్శించి హెల్త్ క్యాంప్ నిర్వహించారు, విద్యార్థులకు కావలసిన హెల్త్ పరీక్షలు దగ్గు, గొంతు నొప్పి, జలుబు, జ్వరము మరియు చర్మ వ్యాధులకు చికిత్సను అందించారు ముఖ్యంగా ఈ సీజన్లో వచ్చే వ్యాధుల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడంతో పాటు, శారీరక శుభ్రతను పాటించడం వల్ల లభించే ప్రయోజనాలను వివరించారు, ఈ కార్యక్రమంలో బీసీ హాస్టల్ నిర్వాహకులు సునీత, ఏ ఏన్ ఎం శ్యామల, ఆశ కార్యకర్త సవిత, ఆరోగ్య విస్తరణ అధికారి వెంకటరమణ సిబ్బంది పాల్గొన్నారు.

# మండల జిపిఓ అధ్యక్షునిగా సదానందం కార్యదర్శి గా బొల్లపల్లి నాగరాజు



నల్లబెల్లి డిసెంబర్ 19 తెలంగాణ పత్రిక

నల్లబెల్లి మండల గ్రామ పాలన అధికారుల సంఘం అధ్యక్షులుగా సదా నందం గౌరవ అధ్యక్షులుగా రాగం సుదర్శన్‌లను ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు శుక్రవారం తహసిల్దార్ కార్యాలయంలో జిపిఓల అత్యవసర సమావేశం ఏర్పాటు చేసుకొని ఎన్నికలను జరుపుకున్నారు ప్రధాన కార్యదర్శిగా బి నాగరాజు కార్యదర్శిగా కే క్రాంతి. బి ఐలేష్ ఉపాధ్యక్షులుగా దాసరి సారంగం కోశాధికారిగా కె రవికుమార్ కార్యవర్గ సభ్యులుగా ఎం గోవర్ధన్ ఎస్ రాకేష్ ఎస్ సందీప్ జి రాజేష్ కె శ్యామ్ సిహెచ్ ఆరోగ్యం ఎన్ ఉపేందర్ టి చిరంజీవి టి పైడయ్య అనంతరం నూతన కార్యవర్గంను తాసిల్దార్ ముప్పు కృష్ణని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన వారిని అభినందిస్తూ శాలువా బోకే తొ సన్మానించారు ఈ కార్యక్రమంలో జిపిఓలతో పాటు మండల గిర్దావర్ మాడ సంపత్ అదనపు గిర్ధావర్ చామంతి సీనియర్ సహాయకులు సలీం పాషా తోపాటు కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# శివాలయంలో అన్న ప్రసాద వితరణ

నల్లబెల్లి డిసెంబర్ 19 తెలంగాణ పత్రిక



నల్లబెల్లి మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం మార్గశిర మాసం అమావాస్య పర్వదినాన్ని పురస్కరించు కొని దాతల సహకారంతో మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు శివాలయంలోని వేకువ జామునుండే దేవతామూర్తులకు ప్రత్యేక అలంకరణతో పాటు అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భువనగిరి పట్టణ వాస్తవ్యులు మద్రి.పాండు – స్వప్న. దంపతుల సహకారంతో మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టినట్లు దేవాలయ ధర్మకర్త తాటిపల్లి రవీందర్ గుప్తా తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అర్చకులు పెందోట మురళీ మోహనాచారి. దేవాలయ కమిటీ సభ్యులు పురం బద్రీనాథ్. మార్త మార్కండేయ. పడాల మురళి. ముత్యాల కుమారస్వామి. మురికి మనోహర్ రావు. ఉప్పుల రాజేష్. మార్త.రాజేంద్రప్రసాద్. పురం సతీష్. మురికి అనుదీప్. స్థానిక భక్తులు పురం మౌనిక. నాగేల్లి లక్ష్మి. దేవిక. వైనాల సుస్మిత. వెలగందుల ధనలక్ష్మి. ఉప్పుల కావ్య. తదితరులు పాల్గొన్నారు. అనంతరం దేవాలయ ధర్మకర్త రవీందర్ గుప్తా మాట్లాడుతూ. ప్రతి అమావాస్య రోజు మన రాజరాజేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో మధ్యాహ్నం వేల అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు.

# విద్యార్థులకు ధ్యానం పట్ల అవగాహన.

కోదాడ : డిసెంబర్ 19 (తెలంగాణ పత్రిక)



పీఎం శ్రీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల కోదాడలో హార్ట్ ఫుల్ నెస్ కోదాడ శాఖ వారి సారధ్యంలో డిసెంబర్ 21న ప్రపంచ ధ్యాన దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు శాంతి, కరుణ, మరియు ఐక్యత కోసం ఒకే ప్రపంచం ఒకే హృదయం భావన, ధ్యానం వలన కలిగే పరివర్తన గురించి అవగాహన కల్పించడం జరిగింది. చీకటి నుండి వెలుగుకు మారడానికి మరింత ప్రశాంతమైన ప్రపంచం కోసం ప్రపంచ వ్యాప్తంగా సహజ పరివర్తన మరియు పునరుద్ధరణ దినం డిసెంబర్ 21, రాత్రి 8గంటలకు 20 నిమిషాల పాటు హార్ట్ ఫుల్ నెస్ ధ్యానం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో హార్ట్ ఫుల్ నెస్ టీం సిబ్బంది శివరామకృష్ణ ప్రసాద్,వెంకట్ రెడ్డి,పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు డి.మార్కండేయ ఉపాధ్యాయులు బడుగుల సైదులు, ఎం. చిన్నప్ప విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా పాటి రాజం వర్ధంతి వేడుకలు



గంభీరావుపేట తెలంగాణ పత్రిక డిసెంబర్ 19

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో స్వర్గీయ క్రీస్తు శేషులు పాటి రాజం 32వ వర్ధంతి వేడుకలను విగ్రహ కమిటీ కో కన్వీనర్ మాల మహానాడు జిల్లా అధికార ప్రతినిధి మల్యాల రాజ్ వీర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ముందుగా పాటీ రాజం విగ్రహానికి పూలమాలలు అర్పించారు అనంతరం ఈ కార్యక్రమానికి హాజరైన పలువురు మాట్లాడుతూ ఒక నిరుపేద కుటుంబంలో జన్మించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మంత్రిగా పనిచేసి గ్రామానికి ఎన్నో సేవలు చేశారని గుర్తు చేశారు కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధికార ప్రతినిధి కటక మృత్యుంజయం పంతులు మా అనాధ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు మాజీ జెడ్పిటిసి మల్లు గారి నర్సాగౌడ్ పాటి రాజము కుటుంబ సభ్యులతో పాటు ఉప సర్పంచ్ లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి వార్డ్ మెంబర్లు గొల్ల సుశాంతిక నిశాంత్ రెడ్డిమల్ల రాజనర్సు అక్కపెల్లి లత బాలయ్య గ్రామ ప్రజలు దోసల గూడెం వాసులు పాటి రాజం అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సర్పంచ్ నాయిని నవీన్

- ప్రమాణ స్వీకారానికి ముందే త్రాగునీటి సమస్యకు పరిష్కారం



ఇల్లంతకుంట డిసెంబర్ 19 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండలం వెల్జిపూర్ గ్రామానికి నూతనంగా ఎన్నికైన సర్పంచ్ నాయిని నవీన్ ఎన్నికల ప్రచారంలో గ్రామంలోని త్రాగునీటి సమస్యను పరిష్కరిస్తామని ఇచ్చిన హామీని ప్రమాణ స్వీకారానికి ముందే నెరవేర్చారు. గత కొన్ని సంవత్సరాలుగా త్రాగునీటి కొరతతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న 1, 2, 8, 10 వార్డుల ప్రజల సమస్యను గుర్తించిన సర్పంచ్ మరియు పాలక వర్గం తక్షణమే స్పందించింది. ఈ మేరకు కొత్త మోటార్లు, స్టార్టర్‌ను ఏర్పాటు చేసి నీటి సరఫరాను ప్రారంభించారు. దీంతో ఆయా వార్డుల ప్రజలు ఊరట పొందారు. ప్రజల ప్రాథమిక అవసరాలకు ప్రాధాన్యం ఇస్తూ, ఇచ్చిన మాటకు కట్టుబడి పని చేస్తున్న సర్పంచ్ నాయిని నవీన్‌ను గ్రామ ప్రజలు అభినందించారు.

## హెడ్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ పాన్ ఇండియా ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా సత్తు శీను నియామకం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 19 తెలంగాణ పత్రిక



ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో కార్యకలాపాలు కొనసాగిస్తున్న హెడ్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్‌కు తెలంగాణ రాష్ట్రానికి చెందిన సత్తు శ్రీను ని పాన్ ఇండియా ఎగ్జిక్యూటివ్ మెంబెర్ గా నియమిస్తూ హెడ్ సంస్థ చైర్మన్ మాధవ్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సత్తు శ్రీను మాట్లాడుతూ నా మీద నమ్మకం ఉంచి నన్ను నియమించినందుకు చైర్మన్ మాధవ్, నా నియామకానికి కృషిచేసిన జాతీయ ప్రధాన కార్యదర్శి సతీష్ దేవరకొండలకు ధన్యవాదాలు తెలియజేశారు నా శక్తి మేరకు సంస్థ ఎదుగుదలకు కృషి చేస్తానని బాధితులకు అండదండగా ఉంటానని బాధితులకు న్యాయం లభించే లాగా పోరాటం చేస్తానని పేర్కొన్నారు. మా హెడ్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ తరఫున మానవ హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉంటామని తెలిపారు పదవి స్వీకరించిన సందర్భంగా సంస్థ సభ్యులు పుర ప్రముఖులు సత్తు శీనును సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# రాష్ట్రంలో క్రీడలకు పెద్దపీట ఒలింపిక్స్ పథకాలే లక్ష్యంగా సిఎం రేవంత్ రెడ్డి కృషి

- ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 19 తెలంగాణ పత్రిక





రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో నడుస్తున్న ప్రజా పాలనలో క్రీడల అభివృద్ధితో పాటు క్రీడాకారులకు కావాల్సిన ప్రోత్సాహాన్ని కూడా అందిస్తుందన్నట్టుగా చెప్పారు. ఇండియన్ నేవీ డే సెలబ్రేషన్స్‌లో భాగంగా ఎస్ ఎస్ ఎస్ యువసేన ఆధ్వర్యంలో నాచారం సీడీఎస్ బిల్డింగ్ లో 5వ కబడ్డీ పోటీలను పరమేశ్వర్ రెడ్డి ప్రారంభించి మాట్లాడారు రాష్ట్రంలోని యువ క్రీడాకారులకు సీఎం రేవంత్ రెడ్డి కావాల్సిన ప్రోత్సాహం అందిస్తూ కావాల్సిన విధంగా తీర్చి దిద్దుతున్నారన్నారు కార్యక్రమంలో నాచారం డివిజన్ అధ్యక్షుడు బండారి శ్రీకాంత్ గౌడ్ కృష్ణారెడ్డి ప్రకాష్ రెడ్డి హెచ్ఆర్ మోహన్ రామ్ రెడ్డి నందికొండ కొండ శ్రీనివాస్ రెడ్డిసెంట్ జాన్స్ స్కూల్ ప్రిన్సిపాల్ రామ్ రెడ్డి ఇందిర స్కూల్ ప్రిన్సిపాల్ అన్వర్ రమణ రెడ్డి నర్సింగ్ రావు స్వామి రమేష్ గౌడ్ వీ రాజు రాజు రెడ్డి నూతల కంటి రాజు మహేష్ యాదవ్ కృష్ణ యాదవ్ శ్రీనివాస్ రెడ్డి నెమలి కొండ సునీల్ రెడ్డి మహమ్మద్ అజీమ్ శ్రీమంత్ గౌడ్ గొల్లం నరేష్ జి రాకేష్ జి క్రాంతి కుమార్ సిహెచ్ నరేష్ రాజశేఖర్ సాహిద్ షరీఫుద్దిన్ ప్రవీణ్ గౌడ్ మధు గౌడ్ నర్సింగ్ రావు టోనీ ఫ్రాన్సిస్ రేవంత్ ఉమా చందు పాల్గొన్నారు.

# తెలంగాణ రాజ్యాధికార పార్టీలో చేరికల జోరు

- రాజన్న సిరిసిల్ల తెలంగాణ రాజ్యాధికార పార్టీ లో చేరుతున్న యువత ,మహిళలు
- మేమెంతో మాకెంత అనే నినాదముతో పార్టీలో చేరిన మహిళలు

సిరిసిల్ల ప్రతినిధి, డిసెంబర్ 20, తెలంగాణ పత్రిక





తెలంగాణ రాజ్యాధికార పార్టీలో రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు బుర్ర మల్లేషం గౌడ్ , మహిళా విభాగం అధ్యక్షురలు ఆధ్వర్యంలో పార్టీలో చేరిన మహిళలు. బీసీ ల కల నెరవేరాలని బీసీ రాజ్యం రాబోయే రోజుల్లో ఉపందుకుంటుంది. మల్లన్న ఇచ్చిన పిలుపు మేరకు బీసి ఎస్టీ మైనార్టీలు కలిసి కట్టుగా బిసి రాజ్య స్థాపనకు కృషి చేయాలనీ తెలంగాణ రాజ్యధికార పార్టీ మున్ముందు బీసీలా ఐక్యత తో ఉద్యమనికి ఊపిరి పోస్తుంది అని తెలపారు కార్యక్రమం లొ జిల్లా ప్రధాన కార్యదర్శి, గుండెల్లి శేఖర్, వేములవాడ నియోజకవర్గం నాయకులు సత్యమ్, సిరిసిల్ల నియోజకవర్గం నాయకులు గుండవేణి దేవరాజు పాల్గొన్నారు. తెలంగాణ రాజ్యాధికార పార్టీలోకి చేరాలాకున్న వారు చెంద్రం పేట్ దగ్గర వున్నా కార్యలయం దగ్గరికి వచ్చి చేరాలని మరియు ఫోన్ నెంబర్ న9493261656, 9494696709 నెంబర్లని సంప్రదించగలరు.

# 24న రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ప్రభుత్వ పెన్షనర్ల నిరాహార దీక్ష

సిరిసిల్ల టౌన్ డిసెంబర్ 19 (తెలంగాణ పత్రిక)



శుక్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో జిల్లా రేవా అధ్యక్షులు మల్లారపు పురుషోత్తం అధ్యక్షతన ఈ నెల 24న రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరాహార దీక్ష చేపట్టాలని రాష్ట్ర రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ పిలుపుమేరకు సిరిసిల్ల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఈనెల 24న ప్రభుత్వ పెన్షనర్స్ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా వారు ఈ నెల 24న జరిగే నిరాహారదీక్ష కార్యక్రమం గురించి సన్నాహ సమావేశం లో ఈరోజు మాట్లాడుతూ మార్చి 2024 నుండి ఇప్పటివరకు దాదాపు 21 మాసములు గడిచిన రిటైర్డ్ అయిన ప్రభుత్వ ఉద్యోగులకు ప్రభుత్వము నుండి ఏలాంటి బకాయిలు చెల్లించకపోవడం వలన తెలంగాణ రాష్ట్రంలో వివిధ జిల్లాలో దాదాపు 32 మంది రిటైర్డ్ ఉద్యోగులు మానసిక ఆవేదనకు లోనై మరణించారని తెలిపారు. బకాయిల చెల్లింపు విషయమే ప్రభుత్వానికి ఎన్నిసార్లు విన్నవించుకున్న, ధర్నా కార్యక్రమాలు చేసిన, నిరసన కార్యక్రమాలు చేసిన ప్రభుత్వం పట్టించుకోవడం లేదు అని తెలిపారు. కావున ప్రభుత్వం పైన రిటైర్డ్ ఉద్యోగుల రిటైర్మెంట్ బకాయిలు చెల్లించడం కొరకు ఒత్తిడి తీసుకురావడం కొరకు రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ సంయుక్త కార్యచరణ సమితి పిలుపుమేరకు ఈనెల 24వ తేదీన రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే నిరాహారదీక్ష లకు ప్రభుత్వం నుండి బకాయిలు రాని రిటైర్డ్ ఉద్యోగస్తులు, సర్వీస్ ఉద్యోగులు, వివిధ సంఘాల నాయకులు , పెన్షనర్స్ అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో రేవా జిల్లా ప్రధాన కార్యదర్శి ధ్యానపల్లి పరమేష్, జిల్లా ఉపాధ్యక్షులు వంగ సుధాకర్, జిల్లా కార్యవర్గ సభ్యులు కుబేర స్వామి, ప్రభాకర్ , ఎస్.ఆర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల పి ఆర్ సి బకాయిల చెల్లింపుకు అంగీకరించిన కమిషనర్

- బి. మల్లేష్. తెలంగాణ ప్రజల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (టి యు సి ఐ) రాష్ట్ర నాయకులు.

తెలంగాణ దినపత్రిక డిసెంబర్ 19 బోధన్ మండలం :



బోధన్ మున్సిపాలిటీలో పారిశుధ్యరంగం, ఆటో, ట్రాక్టర్స్ డ్రైవర్స్ అండ్ లేబర్, డోర్ టు డోర్ కార్మికులు, వాటర్ వర్క్స్, ఎలక్ట్రికల్మరియు మున్సిపల్ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్స్ తదితర విభాగాలలో పని చేస్తున్న కాంట్రాక్ట్/ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు కార్మికులకు రావలసిన పి.ఆర్.సి వేతన బకాయిల గురించి మరి కొంతమంది కార్మికులకు 6 నెలలు పనిచేసిన జీతాలు ఇవ్వాల్సినవి వెంటనే చెల్లించాలని తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (టియుసిఐ) ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ గారికి వినతి పత్రము ఇచ్చి మాట్లాడడం జరిగింది. దానితో ఆయన పట్టణములో పన్నుల వసూలు చేస్తున్నామని అట్టి డబ్బులతో సోమవారం నాడు పిఆర్సి వేతన బకాయిలతోపాటు మరి కొందరికి ఇవ్వాల్సిన ఆరు నెలల జీతాలను కూడా చెల్లిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి మల్లేష్ తో పాటు ఎం. గంగాధర్, ఎం. అశోక్, జి. శేఖర్, ఎస్. గంగాధర్, ఎం. అబ్బయ్య,పవన్ కుమార్, సందీప్,కె.స్వప్న, హేమ తదితరులు పాల్గొన్నారు.

# పాదయాత్రతో ఏడుపాయల అమ్మవారికి మొక్కు చెల్లింపు





- 28 కిలోమీటర్ల పాదయాత్ర...
- మొక్కు చెల్లించుకున్న చిలిపిచేడు సర్పంచ్ జూల అనిల్ కుమార్..

పాపన్నపేట, ప్రతినిధి డిసెంబర్19 :(తెలంగాణ పత్రిక)

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వన దుర్గ భవాని అమ్మవారికి పాదయాత్రగా విచ్చేసి నూతన ఎన్నికైన సర్పంచ్ జూల అనిల్ కుమార్ మొక్కు చెల్లించుకున్నారు. కౌడిపల్లి మండలశీ చిలిపి చెడ్ గ్రామానికి నూతన సర్పంచ్‌గా గెలపొందిన జూల అనిల్ ఉప సర్పంచ్ కొర్వల శ్రీరామ్. ముఖ్య కార్యకర్తలతో కలిసి చిలిపి చెడు నుండి ఏడుపాయల క్షేత్రానికి 28 కిలోమీటర్లు మేర రహదారి వెంట పాదయాత్ర చేసి శుక్రవారం నాడు అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ పూజారులు ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఎన్నికలలో గెలపొందగానే అమ్మవారి క్షేత్రానికి పాదయాత్రగా వచ్చి మొక్కు చెల్లించుకుంటానని మొక్కుకున్నట్లు వారు తెలిపారు. అమ్మవారి సన్నిదనానికి పాదయాత్రగా రావడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. వీరి వెంట 65 మంది ముఖ్య నాయకులు పాదయాత్ర చేశారు.

# ఘనంగా బీఆర్ఎస్ నేత పరిపాటి జన్మదిన వేడుకలు

**– పోతిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ గజ్జేల మొగిలయ్య..**

వీణవంక ప్రతినిధి , డిసెంబర్ 19( తెలంగాణ పత్రిక )

వీణవంక మండల కేంద్రంలో కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకుడు పరిపాటి రవీందర్ రెడ్డి జన్మదినాన్ని బిఆర్ఎస్వి నాయకులు మ్యడగోని భరత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు . పోతిరెడ్డిపల్లి గ్రామంలో పెద్ద ఎత్తున నూతనంగా సర్పంచిగా ఎన్నికైన గజ్జేల మొగిలయ్య ఆధ్వర్యంలో బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు పరిపాటి రవీందర్ రెడ్డి జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి గ్రామస్తులు, యువకులు పెద్ద ఎత్తున జరుపు కున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ...వీణవంక మండలంలోని వివిధ గ్రామాల్లో పోతిరెడ్డిపల్లి గ్రామం లోని ఎంతో మంది నిరుపేద కుటుంబాల విద్యార్థుల ఉన్నత చదువులకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేద



కుటుంబాలకు ఆర్థికంగా సహాయం చేస్తున్నారని కొనియాడారు. ఆ భగవంతుని ఆశీస్సులతో నిండు నూరేళ్ల పాటు సల్లగా ఉండాలని మనసారా కోరుకుంటు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి నాయకులు యార కుమార్ , అంబాల శ్రావణ్, మిడిదొడ్డి సాయిరామ్, మిడిదొడ్డి సాయికుమార్,మిడిదొడ్డి అభిలాష్, కళ్లెపెల్లి



రాకేష్, దీపక్ రెడ్డి,వినయ్, యారా అజయ్, పోతిరెడ్డి పల్లి బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు తిప్పని ప్రశాంత్, గౌడ సంఘం అధ్యక్షులు చేపూరి మొగిలి, వార్డు సభ్యులు రమేష్, అశోక్, విద్యార్థి నాయకులు వోల్లాల శ్రీకాంత్, రాపర్తి అరవింద్ గౌడ్, గజ్జేల శ్రీకాంత్, నందిపాట రమేష్, మహేందర్, శ్రీనివాస్, అభిలాష్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**– డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి.**

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం డిసెంబర్ 19

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని ఆరూరు గ్రామంలో ఇటీవల అనరోగ్య కారణాల పటం వెంకటయ్య మరణించారు, పటం వెంకటయ్య కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ 5000 రూపాయలు ఆర్థిక సాయం చేసిన డీసీసీ ఉపాధ్యక్షులు వాకిటి అనంత రెడ్డి , ఈ కార్యక్రమంలో అరూర్ గ్రామ సర్పంచ్ సుక్క ముత్యాలు, గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ, వార్డ్ మెంబెర్స్ రేఖ మచ్చగిరి, వేముల అనిల్ కుమార్, గుట్ట డైరెక్టర్ కోడితల కరుణాకర్, కాంగ్రెస్ నాయకులు కొప్పుల బాలరాజు, బండారు నరసింహ రెడ్డి, దామెర అంజయ్య, పోలేపక నరసింహ, కసారబోయిన నరసింహ, రెబ్బాస్ నరేష్, పులగల్ల వెంకటయ్య, చిలకమర్రి శ్రీను,పిట్టల సుధాకర్, పందిరి సంపత్, కొప్పుల మధు, షరీఫ్, బోలుగుల రాజు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.



# ప్రజాధనం ఎవరి అత్త సొమ్ము కాదు

**– రేవంత్ ప్రభుత్వం పై కేటీఆర్ నిప్పులు**

సిరిసిల్ల టౌన్ డిసెంబర్ 19 (తెలంగాణ పత్రిక)

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న అప్రజాస్వామిక విధానాలపై భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారక రామారావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సిరిసిల్ల నియోజకవర్గంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, వార్డు సభ్యుల 'ఆత్మీయ సమ్మేళనం' లో ఆయన పాల్గొని దిశానిర్దేశం చేశారు. పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన ప్రజాప్రతినిధులను అభినందించడంతో పాటు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై కార్యకర్తలకు సమర శంఖం పూరించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ అధికార పార్టీ దౌర్జన్యాలను ఎదుర్కొని సిరిసిల్ల నియోజకవర్గంలోని 117 గ్రామ పంచాయతీలకు గాను 80 చోట్ల బీఆర్ఎస్ మద్దతుదారులు అఖండ విజయం సాధించడం గర్వకారణమని పేర్కొన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు గ్రామాలు తిరిగినా, ప్రలోభాలకు గురిచేసినా క్షేత్రస్థాయిలో ప్రజలు కేసీఆర్ నాయకత్వం వైపే మొగ్గు చూపారని ఆయన వివరించారు. ముఖ్యంగా గంభీరావుపేట వంటి మండలాల్లో కాంగ్రెస్ ఖాతా తెరవలేకపోవడం ప్రభుత్వ వ్యతిరేకతకు నిదర్శనమని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు సర్పంచులను బెదిరించడంపై స్పందిస్తూ, ప్రభుత్వం



ఖర్చు చేసే ప్రతి పైసా ప్రజలు పన్నుల రూపంలో కట్టిన సొమ్ము అని, అది ఎవరి అత్త సొమ్ము కాదని కేటీఆర్ ఘాటుగా విమర్శించారు. రాజ్యాంగబద్ధంగా ఫైనాన్స్ కమిషన్ ద్వారా వచ్చే నిధులను ఆపే అధికారం ఏ ఎమ్మెల్యేకు గానీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గానీ లేదని స్పష్టం చేశారు. "ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వం, నిధులు ఆపేస్తాం" అని చిల్లర మాటలు మాట్లాడే వారిని ప్రజలే తరిమికొడతారని హెచ్చరించారు. గత పదేళ్లలో కేసీఆర్ 'పల్లె ప్రగతి' ద్వారా గ్రామాలను నందనవనాలుగా తీర్చిదిద్దారని, నేడు కాంగ్రెస్ పాలనలో కనీసం ట్రాక్టర్లలో డీజిల్ పోయించే పరిస్థితి కూడా లేదని ఆయన ఆవేదన వ్యక్తం



చేశారు. ఎల్ఈడీ బల్బులు మార్చే దిక్కు లేక పల్లెలు చీకటిమయమవుతున్నాయని విమర్శించారు. బీఆర్ఎస్ సాధించిన విజయాన్ని చూసి భయపడే రేవంత్ రెడ్డి ఇప్పుడు జిల్లా పరిషత్, మండల పరిషత్ ఎన్నికలను వాయిదా వేయాలని చూస్తున్నారని ఆరోపించారు. సర్పంచ్ ఎన్నికల సమయంలో గ్రామాల మధ్య ఉన్న చిన్నపాటి విభేదాలను పక్కన పెట్టి, రాబోయే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో పార్టీ ప్రతిష్ట కోసం కార్యకర్తలంతా ఐకమత్యంగా పనిచేయాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. 117 పంచాయతీల పరిధిలోని ఎంపీటీసీ స్థానాలను క్లస్టర్ల వారీగా సమీక్షించుకొని గెలుపు దిశగా ప్రణాళికలు సిద్ధం చేయాలని నాయకులకు సూచించారు. గెలిచిన ప్రజాప్రతినిధులకు సంక్రాంతి తర్వాత వారి హక్కులు, బాధ్యతలపై ప్రత్యేక శిక్షణ ఏర్పాటు చేస్తామని, పార్టీ వారికి కొండంత అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు, స్థానిక నాయకులు, నూతనంగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టం గురించి అవగాహన కలిగి ఉండాలి

**– జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం అధ్యక్షులు ప్రొఫెసర్ రతన్ సింగ్ ఠాకూర్**

ఆత్మకూరు : డిసెంబర్ 19, (తెలంగాణ పత్రిక):

వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టం, విధుల గురించి అవగాహన కలిగి ఉండాలనిజిల్లావినియోగదారుల సమాచార కేంద్రం అధ్యక్షులు రిటైర్డ్ ప్రొఫెసర్ రతన్ సింగ్ ఠాకూర్ పిలుపునిచ్చారు. జాతీయ వినియోగదారుల దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం ఆత్మకూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు వినియోగదారుల చైతన్య సదస్సు నిర్వహించారు. వినియోగదారుల హక్కులు పరిరక్షణ చట్టం పైన విద్యార్థులకు వ్రాత పరీక్ష నిర్వహించారు. అనంతరం మండల వినియోగదారుల సమాచార కేంద్రం అధ్యక్షులు సముద్రాల విజేందర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రతన్ సింగ్ ఠాకూ ర్ మాట్లాడుతూ వినియోగదారుల హక్కులు చట్టాలు విధులు డిజిటల్ న్యాయవ్యవస్థ లో సత్వర న్యాయ పరిష్కారం, ప్రతిభావంతమైన నష్ట పరిహారం పొందవచ్చునని విద్యార్థులకు వివరించారు అనంతరం విజిలెన్స్ కమిటీ సభ్యులు బండ కాళిదాసు మాట్లాడుతూ పుట్టిన బిడ్డ నుండి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరూ వినియోగదారుడే నని వినియోగదారునికి డబ్బు నాణ్యత రూపేనా




అన్యాయం జరుగుతే చూస్తూ ఊరుకోకుండా ఉచితంగా న్యాయం పొందే వెసులు బాటు గూర్చి వివరించారు. వినియోదారుడికి అన్యాయం జరిగినప్పుడు 1800: 42500333, గాని 1067 నెంబర్కి ఫోన్ చేసి ఫిర్యాదుకు సంబంధించిన సలహాలు సూచనలు పొందవచ్చునని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కవిత, మండల వినియోగదారుల సమాచార కేంద్రం ఉపాధ్యక్షులు పొగాకుల అనిల్ కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయ కార్య నిర్వహణ అధ్యక్షులు నితిన్ నబీన్ కు శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ సంపత్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 19 తెలంగాణ పత్రిక

భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యనిర్వహణ అధ్యక్షులుగా నియమితులైన నితిన్ నబీన్‌ను శుక్రవారం ఢిల్లీ భారతీయ జనతాపార్టీ జాతీయ కార్యాలయం లో కలిసి శుభాకాంక్షలు తెలిపిన బీజేవైఎం రాష్ట్ర నాయకులు తెలంగాణ సంపత్.

## కాటన్ మిల్లు వద్ద రైతుల నిరసన

చందూరు తెలంగాణ పత్రిక డిసెంబర్ 19



చందూరు మండలంలోని బంగారుగడ్డ గ్రామం వద్ద గల మంజిత్ కాటన్ మిల్లు ఎదుట రైతులు శుక్రవారం ధర్నా చేపట్టారు. స్లాట్ బుక్ చేసుకుని నిన్న పత్తిని తీసుకొచ్చినా అధికారులు కొనుగోలు చేయకపోవడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. నిన్నటి వారిని విస్మరించి, నేడు వచ్చిన వారి పత్తిని కొనడంపై అన్నదాతలు నిరసన తెలిపారు. రైతుల ఆందోళనతో మిల్లు వద్ద ఉద్రిక్తత నెలకొనగా, తమకు న్యాయం చేయాలని రైతులు డిమాండ్ చేశారు.

## నేడు ఎల్వీపీఈఐ కంటి ఆస్పత్రి 20వ వార్షికోత్సవ వేడుకలు



ముధోల్:19డిసెంబర్(తెలంగాణ పత్రిక)

నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ లోని బోస్లే గోపాల్ రావు పటేల్ కంటి ఆసుపత్రి (ఎల్వీపీఈఐ)లో శనివారం 20వ వార్షికోత్సవ వేడుకలు నిర్వహించనున్నట్లు ఆసుపత్రి పర్యవేక్షకులు సందీప్ రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గత 20 సంవత్సరాలుగా నియోజకవర్గ కేంద్రంతో పాటు పక్క జిల్లాల నుండి కాకుండా మహారాష్ట్ర తదితర ప్రాంతాల రోగుల కు ఉచితంగా కంటి పరీక్షలను నిర్వహించి ఎనలేని సేవలను అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ వార్షికోత్సవ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## రైతులకు మొబైల్ యాప్ ద్వారా యూరియా కొనుగోలు పై అవగాహన



గంభీరావుపేట తెలంగాణ పత్రిక డిసెంబర్ 19

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేటలో శుక్రవారం రోజున ఫర్టిలైజర్ బుకింగ్ మొబైల్ యాప్ ద్వారా యూరియా కొనుగోలు చేసే విధానాన్ని మండల వ్యవసాయ అధికారి సలావుద్దీన్ రైతులకి వివరించారు అనంతరం ఆయన మాట్లాడుతూ యాప్ లో సమీప డీలర్ల వద్ద జిల్లా స్థాయిలో ఎన్ని యూరియా బస్తాలు ఉన్నాయో రైతులు చూసుకునే సౌలభ్యం కలదు. ఈ యాప్ లో రైతులు తమ పంట వివరాలు సాగు విస్తీర్ణం నమోదు చేసిన వెంటనే యూరియా పరిమాణం స్వయంచాలకంగా లెక్కింపబడుతుంది బుకింగ్ పూర్తయిన వెంటనే బుకింగ్ ఐడి లభిస్తుంది. ఆఐడి చూపించి యూరియాను పొందవచ్చు ముందస్తు బుకింగ్స్ సౌకర్యంతో పాటు అనుకూల మైన డీలర్ ను ఎంపిక చేసుకోవచ్చు ఈ కార్యక్రమాన్ని నర్మాల దమ్మన్నపేట మల్లారెడ్డిపేట గంభీరావుపేట సముద్ర లింగాపూర్ లోని రైతు వేదికల్లో నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సలావుద్దీన్ ఏఈవోలు ప్రవీణ్ ముకుంద సందీప్ అజయ్ తోపాటు డీలర్లు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరు ప్రజలు మాకు అండగా నిలిచారు

- పాపని రూపాదేవి రవీందర్



ఆత్మకూరు: డిసెంబర్ 19 (తెలంగాణ పత్రిక):

ఆత్మకూరు ప్రజలు తమకు అండగా నిలిచారని ఆత్మకూరు గ్రామపంచాయతీ ఎన్నికల్లో స్వల్ప తేడాతో ఓటమి చెందిన బీఆర్ఎస్ అభ్యర్థి పాపని రూప రవీందర్ అన్నారు. సేవా భావం కలిగిన తమకు ఓటర్లు అండగా నిలిచారని ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ గతంలో మాదిరిగా సేవలు అందిస్తామని అన్నారు. ప్రతిపక్ష పార్టీ బలపరిచిన అభ్యర్థిగా తాము బరిలోకి దిగి ప్రజల ఆశీర్వాదం పొందామని అన్నారు. తమను ఆశీర్వదించిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో ప్రజల ఆశీర్వాదం ఇలాగే ఉండాలని కోరుతున్నామని అన్నారు. ఓటమి చెందిన కూడా ప్రజల వెంటే ఉంటామని స్పష్టం చేశారు.

## రాష్ట్ర మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడికి కోదాడలో ఘన సన్మానం.



కోదాడ : డిసెంబర్ 19 (తెలంగాణ పత్రిక)

మున్నూరు కాపు కులస్తులంతా ఐక్యంగా ఉండాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పూటం పురుషోత్తమరావు పటేల్ అన్నారు. శుక్రవారం రాష్ట్ర అధ్యక్షుడిగా ఇటీవల ఎన్నికై కోదాడకు తొలిసారిగా వచ్చిన సందర్భంగా స్థానిక మున్నూరు కాపు సంఘం నాయకులు ఆయనను అభినందిస్తూ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాపు కులస్తులు ఎవరు ఏ పార్టీలో ఉన్నా రాజకీయాలకు అతీతంగా అంతా ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పొట్ట జగన్మోహన్ రావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆవుల రామారావు, కార్యదర్శి ఇందూరి తిరుపతి పటేల్, నాయకులు పాలేటి రామారావు, మాజీ జెడ్పిటిసి కోలా ఉపేందర్, మాజీ ఎంపీపీ బండ్ల కోటయ్య, సన్నీరు మురళి, పోరా వెంకటేశ్వర్లు, కస్తూరి రాములు, ఆవుల రంగారావు, పసుపులేటి నరసింహా రావు, వి వీరాంజనేయులు, పొట్ట కిరణ్,భూతం రవి తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి చెరువుల మరమ్మతుకు 9.15 కోట్లు నిధులు మంజూరు మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి



సంగారెడ్డి డిసెంబర్ 19 తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి......

సంగారెడ్డి మండలంలో 18 చెరువుల మరమ్మత్తుల కోసం టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి శుక్రవారం తెలిపారు. ఆయన మాట్లాడు తూ ఈ నిధులతో చెరువుల మరమ్మత్తులు ఆధునికరణ జరుగుతుందని తెలిపారు. అధికారులు వెంటనే పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాల ని సూచించారు. పనులంటే కాంగ్రెస్ ఆయంలోని జరుగుతున్నాయని జగ్గారెడ్డి తెల్పడం జరిగినది. టిఆర్ఎస్ ప్రభుత్వంలో చెరువుకుంటలను మాయం చేసిందని ఇలాంటి అప్పుడు చెరువు కుంటలను మరమ్మత్తు కోసం నిధులు మంజూరు చేస్తున్నామని ఆయన తెలపడం జరిగినది. టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసి చెరువుకుంటలను ఖర్జలు చేసిందని ప్రతి విలేజ్లో చూసిన కబ్జాకోరు దారులు ఉన్నారని ఆయన వివరించారు. మా యొక్క ప్రభుత్వంలో జగ్గారెడ్డి చేయవలసిన పనులు చెరువుకుంటల మరమ్మత్తులు తప్పకుండా చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

# కాలభైరవ ఆలయంలో అమావాస్య ప్రత్యేక పూజలు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 19 తెలంగాణ పత్రిక

ఉప్పల్ బాగాయత్ హెచ్ఎండిఏ లేఅవుట్లో స్వయంభుగా వెలసిన కాల భైరవ స్వామి దేవాలయంలో అమావాస్య సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు బండారు శోభారాణి దంపతులు ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ రాజు నాచారం కార్పొరేటర్ సాయి జెన్ శేఖర్ ఉప్పల్ డివిజన్ బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఆ కాల భైరవ స్వామి ఆశీస్సులతో అందరూ సంతోషంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు అనంతరం ఆలయ కమిటీ ఇన్చార్జి పూజల ప్రభాకర్ బండారు శోభారాణి దంపతులను



డిప్యూటీ కమిషనర్ రాజులు శాలువాతో సన్మానించి తీర్థ ప్రసాదములు అందజేశారు ఆలయ అర్చకుడు కన్నయ్య పంతులు రామకృష్ణ రావు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి బండారు శోభారాణి దంపతులకు డిప్యూటీ కమిషనర్ రాజకు ఆశీర్వాదాలు అందజేసి దేవుని తీర్థప్రసాదాలు అందజేశారు అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు



ఆలయ కమిటీ ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు ఆలయ కమిటీ ఇన్చార్జ్ పూజల ప్రభాకర్ షామీర్పేట రాకేష్ రెడ్డి షామీర్పేట వినోద్ రెడ్డి కంచమేది శివయ్య కమ్మ లక్ష్మణ్ బొమ్మల సుధాకర్ రమాకాంత్ రెడ్డి పొట్లూరు ఉపేందర్ ఈగ సంతోష్ రెడ్డి గారి సంజీవరెడ్డి ఏలూరి నరసింహ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# యశోద హాస్పిటల్ లో అడ్వాన్సుడ్ రోబోటిక్ సర్జరీ విజయవంతం

(తెలంగాణ పత్రిక డిసెంబర్ 19 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

యశోద హాస్పిటల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీనియర్ సర్జికల్ ఆంకాలజీ & అడ్వాన్సుడ్ రోబోటిక్ సర్జన్ డాక్టర్ సచిన్ మార్ద ( యశోద హాస్పిటల్ సోమాజిగూడ ) మాట్లాడుతూ ఖమ్మం పోలిశెట్టి గూడెం ప్రాంతానికి చెందిన రమేష్ వయసు 44 సంవత్సరాలు. గొంతు నొప్పితో మాట్లాడలేకపోవడం , మింగ లేకపోవడం జరిగింది . ఇలాంటి పరిస్థితుల్లో యశోద హాస్పిటల్ ను సంప్రదించగా ప్రొవాక్సి ప్రొస్టసిస్ ద్వారా పరీక్షించగా పేషెంట్ రమేష్ కు గొంతు దగ్గర పెద్ద ట్యూమర్ వచ్చిందని దానిని స్వర పేటిక క్యాన్సర్ గా నిర్ధారించడం జరిగిందని పేర్కొన్నారు . ఇలాంటివి ప్రపంచంలో అరుదుగా వస్తాయని అన్నారు . వీటికి అరుదైన శాస్త్ర చికిత్స అందించవచ్చని తెలిపారు . కొత్త టెక్నాలజీని ఉపయోగించి కృత్రిమ స్వర పేటికను తయారు చేయవచ్చు . దానిని గొంతు స్వర పేటిక దగ్గర ఒక



హోల్ పెట్టి దాని ద్వారా ఈ కృత్రిమ స్వర పేటికను పంపించి ఇంపోర్టెడ్ తో సర్జరీ చేయడంవల్ల స్వరం వస్తుంది . ఆ తర్వాత కి తినవచ్చు , మాట్లాడవచ్చు . ఇది ఒక మిరాకిల్ గా భావించవచ్చు . చెడు అలవాటులకు దూరంగా ఉండాలి . క్యాన్సర్ కి చికిత్స ఉంది జీవన కాలం పొడిగించవచ్చు అని అన్నారు . గతంలో కోదాడ వాసి సతీష్ అనే పేషెంట్ కు నాలుక దగ్గర క్యాన్సర్ వచ్చింది . అతనికి నాలుగు సంవత్సరాల క్రితం నాలుక భాగం దగ్గర సర్జరీ సమయంలో అవసరమైన బాగానీ తొలగించి కొత్త ప్లాస్టిక్ సర్జరీ ద్వారా అతికించడం జరిగింది . ఇంకా రేడియేషన్ కూడా అయింది . అతను తినడం మాట్లాడడం చాలా బాగా చేయగలుగుతున్నారు . యశోద హాస్పిటల్ లో రొమ్ము పునర్నిర్మాణం ( పునః నిర్మాణం ) , రోబోటిక్స్ , రేడియేషన్ థెరపీ , ఐఎంఆర్ఐ , ఎం ఆర్ ఎల్ ఐ ఎన్ ఏ సి థెరపీ , ఐ జి ఆర్ ఐ , మెడికల్ అంకాలజీ కీ యో థెరపీ లాంటివి అత్యుత్తమ అరుదైన శాస్త్ర చికిత్సలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు . క్యాన్సర్ అవగాహన కొరకు వి యామ్ అన్ స్టాపబుల్ టుగెదర్ వి కెన్ అనే బుక్ ను ప్రింట్ చేయడం జరిగిందని , దీనిలో పేషెంట్ మోటివేషన్ స్టోరీలు , జనరల్ అవేర్ నెసి , ముందు జాగ్రత్తలు , న్యూట్రిషన్ , వివిధ రకాల పేషెంట్లకు ఉపయోగపడే విషయాలను రూపొందించడం జరిగిందని అన్నారు . ఈ బుక్ ను పేషెంట్ ఫ్యామిలీకి అందించారు . ఈ కార్యక్రమంలో వీతీ శ్రీధర్రావు మార్కెటింగ్ డిప్యూటీ మేనేజర్ మరియు పేషెంట్ భార్య పాల్గొన్నారు .

# ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించిన అధికారులకు అభినందనలు వెల్లువ

- పిండిప్రోలు గ్రామపంచాయతీ నూతన పాలకవర్గం

(తెలంగాణ పత్రిక డిసెంబర్ 19 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

డిసెంబర్ 14న తిరుమలాయపాలెం మండలంలో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో మండల అధికారులు ఎంతో పకడ్బందీగా ఎక్కడ చిన్న పొరపాటు లేకుండా ఘర్షణలు పాల్పడకుండా ముందుకు చర్యలు తీసుకొని మండలంలో ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించిన అధికారులను పిండిప్రోలు లో నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ సర్పంచ్ కామల్ల సువార్త, ఉప సర్పంచ్ చామకూరి రాజు, వార్డు సభ్యులు పసలాది ముత్తయ్య, జాలా ఉమేష్, పదముత్తు సుమలత, కాంపాటి ప్రమీల, పప్పుల ఉపేందర్, చామకూరి రేణుక, శుక్రవారం పిండిప్రోలు గ్రామ నూతన పాలకవర్గం కలిసి పుష్పగుచ్చంతో సాల్వతో సత్కరించిన వారిలో ఎంపీడీవో ఎస్ కే సిలార్



సాహెబ్, తాహసిల్దార్ లూథర్ విల్సన్, డిప్యూటీ తాహసిల్దార్ సుధీర్,ఎస్సై కూచిపూడి జగదీష్, విద్యాశాఖ ఏఈ తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ సుబ్బారావు, లను మర్యాదపూర్వకంగా కలిసి స్వీట్లు పంపిణీ చేశారు. నూతనంగా ఎన్నికైన పిండిప్రోలు గ్రామపంచాయతీ సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులకు వారు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. పార్టీలకు అతీతంగా కులమతాలకు అతీతంగా గ్రామ అభివృద్ధికి పాటుపడాలని ఎన్నికల



సమయంలోనే కేవలం పార్టీలను చూడాలి తప్ప పాలకవర్గంలో ఎలాంటి తేడాలు లేకుండా గ్రామంలోని ప్రాంతాల అభివృద్ధికి పాటుపడాలని అధికారులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు పద్మనాభల సుధాకర్, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పరికపల్లి చంద్రశేఖర్, కంపాటి బాబురావు, దొడ్డ లింగస్వామి, టిఆర్ఎస్ మండల యూత్ నాయకులు చామకూర శరత్ తదితరులు పాల్గొన్నారు.

## మరో వివాదంలో వేములవాడ రాజన్న ఆలయ ఈవో

- ఎమ్మెల్యే వద్ద మొరపెట్టుకున్న రాజన్న ఉద్యోగులు



వేములవాడ, డిసెంబర్, 19 తెలంగాణ పత్రిక.

దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి వారి దేవస్థానం ఈవో రమాదేవి మరో వివాదంతో తెరపైకి వచ్చారు. విధి నిర్వహణలో భాగంగా తమను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆలయ ఉద్యోగ సంఘాల జేఏసీ నాయకులు శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ను కలిసి ఆవేదన వ్యక్తం చేశారు. ఈవో రమాదేవి సమయానికి మించి తమతో పని చేయిస్తుందని, ఉద్యోగులు సిబ్బందికి మధ్య వివాదాలు సృష్టించేలా వ్యవహరిస్తుందని, ఈవో తీరుతో తాము మానసికంగా కృంగిపోతున్నామని, తమ మనోభావాలు దెబ్బతింటున్నాయని ఉద్యోగులు వారి గోడు వెళ్లబోసుకున్నట్లు తెలిసింది. ఉద్యోగుల సమస్యల పట్ల స్పందించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నాలుగు రోజుల్లోగా సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు సమాచారం.

## మూలమల్ల పిన్నెంచర్ల గ్రామాల పై అవమానించేలా వ్యాఖ్యలు సరికాదు

- బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రవికుమార్ యాదవ్



వనపర్తి జిల్లా ఆత్మకూరు తెలంగాణ పత్రిక డిసెంబర్ 19

ఆత్మకూర్ మండల కేంద్రంలో శుక్రవారం బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రవి కుమార్ యాదవ్ మాట్లాడుతూ ఆత్మకూర్ మార్కెట్ చైర్మన్ రహమతుల్లా మూలమల్ల పిన్నంచర్ల రెండు గ్రామాల ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయలేదన్న రాజకీయ దురుద్దేశంతో అనుచిత వ్యాఖ్యలు చేయడము సరి అయింది కాదని ఆయన అన్నారు కాంగ్రెస్ పార్టీ గెలిచిన అభ్యర్థులకు సన్మానం చేసే కార్యక్రమంలో ఆయన మంత్రిగారి మెప్పు పొందాలన్నా దురుద్దేశంతో ప్రజలపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరి కాదని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రవికుమార్ యాదవ్ మండిపడ్డారు గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు కాంగ్రెస్ సర్పంచులను ఎంతో గౌరవించామని ఆయన గుర్తు చేశారు ప్రజాస్వామ్యంలో గెలుపు ఓటమిలో ప్రజల చేతుల్లోనే ఉంటాయని అది మనం గుర్తించాలని వారు పేర్కొన్నారు.

## పాలిస్టర్ వస్త్రం కూలి పెంచాలని డిసెంబర్ 23న జరిగే ధర్నాను విజయవంతం చేయండి

- సిఐటియు పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కోడం రమణ పిలుపు
- చంద్రంపేటలో ధర్నా వాల్ పోస్టర్ ఆవిష్కరణ

సిరిసిల్ల ప్రతినిధి, డిసెంబర్ 19, తెలంగాణ పత్రిక



పాలిస్టర్ వస్త్రానికి సంబంధించి పవర్లూమ్ కార్మికులకు, ఆసాములకు , వార్పిన్, వైపని అనుబంధ రంగాల కార్మికులకు కూలి పెంచాలని మంగళవారం రోజున సిరిసిల్ల కొత్త బస్టాండు సినారె కళామందిర్ పక్కనగల పాలిస్టర్ వస్త్ర ఉత్పత్తిదారుల సంఘ భవనం ముందు జరిగే ధర్నాను విజయవంతం చేయాలని ఈరోజు చంద్రంపేట ఏరియాలో కార్మికులతో కలిసి వాల్ పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు పవర్ లో వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కోడం రమణ మాట్లాడుతూ పాలిస్టర్ వస్త్రానికి సంబంధించి పవర్లూమ్ కార్మికులకు , ఆసాములకు , వార్పిన్, వైపని కార్మికులకు కూలి ఒప్పందం గడువు ముగిసి 20 నెలలు అవుతున్నప్పటికీ యజమానులు కూలి పెంచకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. కూలి ఒప్పందం గడువు ముగిసినందున కూలి పెంచాలని పలుమార్లు యజమానులకు వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ యజమానులు కూలీ పెంచకపోవడం తో కార్మికులకు సరైన వేతనాలు రాక ఆర్థికంగా చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని యజమానులు కూలిపెంచే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత లేబర్ అధికారులకు , చేనేత జౌళి శాఖ అధికారులకు తెలియజేసినప్పటికీ ఇప్పటివరకు వారు కూడా ఇలాంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. డిసెంబర్ 1వ. తేదీన యజమానుల సంఘానికి 15 రోజుల్లోపు కూలి పెంచాలని లేకుంటే సమ్మెకు వెళ్తామని సమ్మె నోటీసు ఇచ్చినప్పటికీ యజమానుల నుండి ఇప్పటివరకు ఎలాంటి స్పందన రానందున కార్మికుల కూలీ పెంచుకోవడంలో భాగంగా మంగళవారం రోజున పాలిస్టర్ వస్త్ర ఉత్పత్తిదారుల సంఘం ముందు ధర్నా కార్యక్రమం చేయాలని నిర్ణయించడం జరిగిందని ఇట్టి ధర్నా కార్యక్రమంలో సిరిసిల్ల పవర్లూమ్ వస్త్ర పరిశ్రమలో పనిచేస్తున్న పవర్లూమ్ కార్మికులు , ఆసాములు , వార్పిన్ , వైపని కార్మికులందరూ డిసెంబర్ 23 వ తేదీ మంగళవారం రోజున ఉదయం 10 గంటల వరకు సిరిసిల్ల కొత్త బస్టాండ్ సినారె కళామందిర్ పక్కన ఉన్న పాలిస్టర్ వస్త్ర ఉత్పత్తి దారుల సంఘ భవనం ముందు జరిగే ధర్నా కార్యక్రమంలో పెద్ద యెత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నక్క దేవదాస్ , సబ్బని చంద్రకాంత్ , ఎక్కల్ దేవి జగదీష్ , చెముటి రాము , రమేష్ , రాజు , ప్రసాద్ , మల్లేశం , పర్శరాములు , లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## 417 ఐదు వందల నకిలీ నోట్లు క్రాప్ లోన్ కట్టిన రైతు పోలీసులకు బ్యాంకు సిబ్బంది ఫిర్యాదు

విఘ్నేష్, నిజామాబాద్ బ్యూరో, డిసెంబర్ 19, తెలంగాణ పత్రిక






నిజామాబాద్ జిల్లా వర్ని మండల కేంద్రంలో నకిలీ నోట్ల వ్యవహారం కలకలం రేపుతోంది.. జలాల్ పూర్ గ్రామానికి చెందిన రైతు చిన్న సాయిలు 2 లక్షల 8,500 కెనరా బ్యాంక్ లో క్రాప్ లోన్ కట్టడానికి వచ్చాడు. క్యాషియార్ అవి మెషిన్ లో వేసి చూసే సరికి 417 నకిలీ 500 నోట్లు మొత్తం 2 లక్షల 8500 మొత్తం అన్ని కూడా దొంగ నోట్లు ఉన్నట్లు గుర్తించారు. వెంటనే మేనేజర్ కు సమాచారం అందించడంతో బ్యాంకు మేనేజర్ వర్ని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజు తెలిపారు. అన్ని నకిలీ నోట్లు నకిలీవి రావడం సంచలనంగా మారింది. ఈ వ్యవహారం పై పోలీసులు ఆరా తీస్తున్నారు.. ఆ రైతు కు అంత మేర నకిలీ నోట్లు ఎక్కడినుంచి వచ్చాయనే దాని పై కూపి లాగుతున్నారు..

## గణపవరం గ్రామ సర్పంచ్ బల్లూరి స్నేహ దుర్గయ్య కు సన్మానం

- ఐటీ,ఎడ్యుకేషన్ మినిస్టర్ నారా లోకేష్ లీగల్ అడ్వైజర్ జడ్డి రామకృష్ణ

కోదాడ: డిసెంబర్ 19(తెలంగాణ పత్రిక)



గణపవరం గ్రామపంచాయతీ ఎన్నికలలో స్వతంత్ర అభ్యర్థిగా సర్పంచిగా విజయం సాధించిన బల్లూరి స్నేహ దుర్గయ్య లు అభినందనీయములు అని ఐటి ఎడ్యుకేషన్ మినిస్టర్ నారా లోకేష్ లీగల్ అడ్వైజర్ జడ్జి రామకృష్ణ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని గణపవరం గ్రామంలో ఈ మధ్యకాలంలో జరిగిన స్థానిక సంస్థ ఎన్నికలలో గణపవరం గ్రామం నుండి స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా గెలుపొందిన బల్లూరి స్నేహ దుర్గయ్యను ఆయన ఘనంగా సన్మానించి మాట్లాడుతూ గ్రామంలో విద్యావంతులను మేధావులను పెద్దల సహకారంతో సమస్యలను తెలుసుకొని వాటిని తీర్చడంలో ముందుండాలని అన్నారు. గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లి జిల్లాలోనే గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చిన్న రెడ్డి, పౌశం కృష్ణయ్య, శాంకురి గురవయ్య, వరహాల్ రెడ్డి, కసాని శ్రీను, దనమూర్తి, పౌశం శ్రీను, మూసిని శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేటర్ బొంతు శ్రీదేవి దిష్టిబొమ్మ దహనం చేసిన సంక్షేమ సంఘాల నాయకులు





- చక్రిపురం డివిజన్ పేరు మార్పు పై నిరసన

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 19 తెలంగాణ పత్రిక

జిహెచ్ఎంసి డి లిమిటేషన్లో భాగంగా 16వ డివిజన్ ను చక్రిపురం డివిజన్ గా ప్రభుత్వం ప్రకటించింది కానీ మా 20 కాలనీలా మనోభావాలు దెబ్బతీసి స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి చక్రిపురం డివిజన్ ను వ్యతిరేకిస్తుంది మా ఓట్లతో గెలిచి మమ్మల్ని కించ పరుస్తుందని బొంతు శ్రీదేవి వైఖరిని నిరసిస్తూ చక్రిపురం సంక్షేమ సంఘం ప్రతినిధులు ఆమె దిష్టిబొమ్మ ను కాలనీ వీధులలో ఊరేగించి చర్లపల్లి సెంట్రల్ జైల్ తెలంగాణ తల్లి చౌరస్తా మెయిన్ రోడ్డు పై దహనం చేశారు చక్రిపురం తెలంగాణ తల్లి విగ్రహం సాక్షిగా వెల్లువెత్తుతున్న చక్రిపురం కుటుంబాలు సంక్షేమ సంఘం ప్రతినిధుల నిరసనలు కార్పొరేటర్ బొంతు శ్రీదేవి దిష్టిబొమ్మ దహనం నిరసన తెలిపారు ఈ సందర్భంగా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి డివిజన్ పేరు మార్పుపై తగిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో చక్రిపురం సంక్షేమ సంఘం నాయకులు అధ్యక్షులు గడ్డల పాండు ముదిరాజ్, గౌరవాధ్యక్షులు మొగిలి రాఘవరెడ్డి మాజీ అధ్యక్షులు బుచ్చిరెడ్డి కొండారెడ్డి సహదేవ్ జగన్మోహన్ రెడ్డి అశోక్ శ్రీనివాస్ టీచర్స్ కాలనీ సంక్షేమ సంఘం నాయకులు సోనియాగాంధీ ఫేస్ వన్ ఫేస్ టు సంక్షేమ సంఘం నాయకులు సీతారామ కాలనీ సంక్షేమ సంఘం నాయకులు గాంధీనగర్ సంక్షేమ సంఘం నాయకులు మారుతి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వన్ నేషన్ వన్ ఎలక్షన్ అనే కార్యక్రమం జగిత్యాల బిజెపి మహిళా మోర్చా పిండేరు భానుప్రియ ఆధ్వర్యంలో నలంద డిగ్రీ కాలేజ్ లో అవగాహన సదస్సు.

తెలంగాణ పత్రిక జగిత్యాల జిల్లా



వన్ నేషన్ వన్ ఎలక్షన్ అనేది దేశంలో లోక్సభ అసెంబ్లీ ఎన్నికలు ఒకే సమయంలో నిర్వహించాలని ఆలోచన ముఖ్యమైన ఉద్దేశం. ప్రజలలో ఎన్నికలపై అవగాహన పెంచడం కోసం తరచూ జరిగే ఎన్నికల వల్ల ఖర్చు సమయం తగ్గించడానికి ప్రభుత్వ పనులు అంతరాయం లేకుండా కొనసాగేందుకు ఓటర్ల పాల్గొనడం పెంచేందుకు ముఖ్యంగా మహిళలు, యువత ఎన్నికలప్రాధాన్యతను అర్థం చేసుకోవడానికి ఈ అవగాహన కార్యక్రమం ద్వారా ప్రజలు తమ ఓటువిలువను తెలుసుకుని బాధ్యతాయుతంగా ఓటు వేయాలన్నది ముఖ్య విషయం. ఇట్టి కార్యక్రమంలో పెండేరు భానుప్రియ చెన్నేటి మధురిమ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబార్ కళావతి, మేకల లక్ష్మి, పట్టణ మహిళా నాయకులు సింగం పద్మ, మేకల లక్ష్మి, గడ్డల లక్ష్మి, సోమలక్ష్మి పట్టణ ఉపాధ్యక్షుడు గాధాస్ రాజేందర్ నలంద డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ సురేష్ గారు పాల్గొన్నారు.

## మడిపల్లిలో కాంగ్రెస్ జెండా ఎగిరింది..

- సర్పంచ్‌గా మ్యకమల్ల తిరుమల వెంకటేష్ ఘన విజయం.



హుజురాబాద్ డిసెంబర్ 19 (తెలంగాణ పత్రిక)

జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామంలో ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మ్యకమల్ల తిరుమల వెంకటేష్ సర్పంచ్‌గా ఘన విజయం సాధించారు. గ్రామ ప్రజల విశ్వాసం, ఆశీర్వాదాలతో సాధించిన ఈ విజయం కాంగ్రెస్ పార్టీకి మరింత బలం చేకూర్చింది. ఈ సందర్భంగా తనుగుల మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు వాసాల రామస్వామి మరియు మరపల్లి అజయ్, కొంగల కుమార్ యాదవ్ కలిసి నూతనంగా ఎన్నికైన సర్పంచ్ మ్యకమల్ల తిరుమల వెంకటేష్‌ను శాలువాతో సన్మానించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. గ్రామాభివృద్ధి, ప్రజా సేవే లక్ష్యంగా ముందుకు సాగుతామని సర్పంచ్ వెంకటేష్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. మడిపల్లి గ్రామంలో అభివృద్ధి పథంలో కొత్త అధ్యాయానికి ఇది ఆరంభమని స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## వెల్ ఆఫ్ లైఫ్ ములుగు చర్చ్ పాస్టర్ సుదర్శన్ రావు ఆధ్వర్యంలో నిరుపేదలైన 26 కుటుంబాలకు దుప్పట్ల పంపిణీ



ములుగు తెలంగాణ పత్రిక డిసెంబర్ 19,జిల్లా బ్యూరో, ములుగు

క్రిస్మస్ పండుగ అంగరంగ వైభవంగా నిన్న ప్రేమ్ నగర్లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. చిన్నపిల్లల.నాట్యలతోమరియు క్రిస్మస్ గీతాలతో వచ్చిన భక్తులను,అలరించాయిా క్రీస్తు గురించి దైవ సేవకులు ప్రజలకు తెలియ పరుస్తూ క్రీస్తు చేసినమంచివిషయాలను వివరిస్తూ క్రీస్తు ప్రేమను దైవత్యము ను కనికరమునుతెలియజేశారు. అనంతరం కేకు కట్ చేసి వచ్చినప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు అనంతరం ప్రేమ్ నగర్ గ్రామంలోని, నిరుపేదలైన 26 కుటుంబాలకు చలి తీవ్రత ఎక్కువగా ఉండటంతో దుప్పట్లను పంపిణీ చేసి విందు ఏర్పాటు చేశారు . ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రెవ. విజయ్ సామ్యూల్, బేతనీచర్చ్,హైదరాబాద్ బ్రదర్, విన్సన్, ప్రవీణ్. మరియు రెవ, ఐజాక్, శాంతికుమార్, సంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు,

## వీణవంక గ్రామ నూతన పాలక వర్గాన్ని సన్మానించిన మజీద్ కమిటీ సభ్యులు



వీణవంక ప్రతినిధి, డిసెంబర్ 19 ( తెలంగాణ పత్రిక).

వీణవంక గ్రామ నూతన పాలకవర్గాన్ని శుక్రవారం వీణవంక మజీద్ కమిటీ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ముస్లిం మత పెద్దలు, నూతనంగా ఎన్నికైన సర్పంచ్ దాసరపు సరోజన– రాజేంద్రప్రసాద్, ఉప సర్పంచ్ తాళ్లపల్లి మహేందర్, మాజీ ఉపసర్పంచ్ భానుచందర్, ఒకటవ వార్డు సభ్యులు నీల శ్రీకాంత్, సజ్జు పాషాలను మజీద్ కమిటీ సభ్యులు శాలువా కప్పి, శుభాకాంక్షలు తెలుపుతూ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, ముస్లిం మత పెద్దలు తదితరులు ఉన్నారు.

## సీనియర్ పాత్రికేయులు అంతోటి రాము ను పరామర్శించిన బీజేపీ జిల్లా నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి

(తెలంగాణ పత్రిక డిసెంబర్ 19 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



మూడు రోజుల క్రితం హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో కాలుకు సంబంధించి శస్త్ర చికిత్స విజయవంతంగా పూర్తి చేసుకొని, కూసుమంచి మండల కేంద్రంలో తమ ఇంటి వద్ద విశ్రాంతి తీసుకొంటున్న వెలుగు దినపత్రిక విలేఖరి అంతోటి రామును పరామర్శించి, వారు త్వరగా కోలుకుని యధావిధిగా తన వృత్తిలో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించడం జరిగినది. అదే విధంగా ఇటీవల 8వ వార్డు యందు ఘన విజయాన్ని సొంతం చేసుకున్న క్రమంలో ఎన్నికల సంబధిత విషయాలు మరియు వార్డు సంబధిత సమస్యలు, కూసుమంచి పట్టణం సమస్యలు ప్రస్తావించడం, వాటి పరిష్కారం మార్గాలను చర్చించుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో యువ నాయకులు దామళ్ల కోటి, అడపా శివ, మహమ్మద్ తాహిర్ హుస్సేన్, మండల బీజేపీ నాయకులు పొన్నం ఉపేందర్ నాయుడు తదితరులు పాల్గొనడం జరిగినది.

## యాప్‌ల పేరుతో రైతులను ఆగం చేస్తున్న ప్రభుత్వం బుర్ర సూర్య గౌడ్

ఇల్లంతకుంట డిసెంబర్ 19 తెలంగాణ పత్రిక



ఇల్లంతకుంట మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం మండల అధ్యక్షుడు బుర్ర సూర్య గౌడ్ శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ , యూరియా సరఫరా చేయలేని ప్రభుత్వం యాప్‌లు, ఆన్లైన్ పేరుతో రైతుల ప్రాణాలతో చెలగాటం ఆడుతోందని తీవ్రంగా విమర్శించారు. నాట్లు వేసుకునే కీలక సమయంలో రైతులు పొలాల్లో పని చేయాలా లేక వ్యవసాయ అధికారుల చుట్టూ యాప్‌లు, ఆన్లైన్ అంటూ తిరగాలా అని ఆయన ప్రశ్నించారు. సకాలంలో రైతులకు సరిపడా యూరియా అందించలేక ప్రభుత్వం కాలయాపనకు పాల్పడుతోందని ఆరోపించారు. తక్షణమే ఈ విధానాలను విరమించుకొని రైతులకు అవసరమైన యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే బిఆర్ఎస్ పార్టీ తరపున రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని ఆయన హెచ్చరించారు.

## మంత్రి తుమ్మలను కలిసిన దమ్మపేట సర్పంచి పగడాల రమాదేవి





తెలంగాణ పత్రిక దమ్మపేట డిసెంబర్ 19

మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును దమ్మపేట మేజర్ పంచాయతీ సర్పంచి పగడాల రమాదేవి, ఉప సర్పంచి ఆంగోతు శ్రీను మర్యాద పూర్వకం గా కలిశారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధి, సాగునీటి సమస్యలు, రైతుల అవసరాలు వంటి పలు స్థానిక సమస్యలను మంత్రితో చర్చించారు. ప్రజాసేవ లో తనకు అండగా ఉండాలని రమాదేవి కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ సోషల్ మీడియా టీం సభ్యులు,స్థానిక నాయకులు, అభిమానులు మంత్రి కి కృతజ్ఞతలు తెలిపారు.

## వేములవాడ పట్టణంలో అంగన్వాడీ కేంద్రంలో పుట్టిన రోజు వేడుకలు

– వేములవాడ ఐసిడిఎస్ సీడీపీఓ సౌందర్య ఆధ్వర్యంలో



వేములవాడ, డిసెంబర్, 19 తెలంగాణ పత్రిక.

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో జగిత్యాల బస్టాండ్ అంగన్వాడీ కేంద్రంలో చిల్డ్రన్స్ పుట్టిన రోజు సందర్భంగా ఐసిడిఎస్ సీడీపీఓ సౌందర్య ఆధ్వర్యంలో మిర్యాల నిహాన్ పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు.సౌందర్య మాట్లాడుతూ.అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు అన్నప్రసనలు పుట్టినరోజు వేడుకలు మహిళ గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు తదితర వేడుకలు నిర్వహి స్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బద్దిపోచమ్మ వీధి అంగన్వాడీ టీచర్ మునెమ్మ జగిత్యాల బస్టాండ్ అంగన్వాడీ టీచర్ శోభారాణి అయ విజయ మరియు నిహన్ తల్లిదండ్రులు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## కమ్మ సంఘం ఆధ్వర్యంలోని గెలిచిన వివిధ గ్రామ సర్పంచులకు ఘన సన్మానం

తెలంగాణ దినపత్రిక డిసెంబర్ 19 బోధన్ మండలం :

నిజామాబాద్ నియోజకవర్గంలోని తెలంగాణ ప్రభుత్వం ఇటీవల గ్రామాలలో విడత వారిగా గ్రామ ఎన్నికల్లో గెలిచిన సర్పంచ్, ఉప సర్పంచులను స్థానిక కమ్మ సంఘ భవనంలో సంఘ అధ్యక్షులు శివన్నారాయణ చేతుల మీదగా ఘనంగా సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్నికల్లో గెలిచిన సర్పంచులు గ్రామ అభివృద్ధి కి ప్రజా ప్రయోజనాల కు అనుగుణంగా గ్రామ అభివృద్ధి పనులను తమ వంతు కృషి చేస్తామని అన్నారు. గ్రామ సమగ్ర అభివృద్ధి ప్రధాన



ధ్యేయం మని తెలుపుతూ రాష్ట్ర ప్రభుత్వ ద్వారా కేటాయించే నిధులను సమగ్ర భివృద్ధికి తోడ్పడే విధంగా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో కమ్మ సంఘ అధ్యక్షులు శివన్నారాయణ జిల్లాలోని



వివిధ గ్రా మాలలో గెలుపొందిన సర్పంచ్లను సంఘ ప్రతినిధులు సుబ్బారావు, ముమ్మ లనేని రాజశేఖర్, సహకార సంఘ అధ్యక్షులు సునీల్ కుమార్ చౌదరి, పావు లూరి వెంకటేశ్వరరావు, దావులూరి హరిబాబు మేక వీర్రాజు సన్మానించారు.

## కోరపల్లి సర్పంచ్ ఎన్నికల్లో అవకతవకలు

– కలెక్టర్‌కు స్వతంత్ర అభ్యర్థి ఫిర్యాదు.

హుజురాబాద్ డిసెంబర్ 19 (తెలంగాణ పత్రిక)

కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో తీవ్ర అవకతవకలు జరిగాయని స్వతంత్ర అభ్యర్థి పల్లె రవికుమార్ గౌడ్ ఆరోపించారు.ఈ మేరకు ఆయన శుక్రవారం జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా కోరపల్లి గ్రామం నుంచి తాను స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేశానని, తన ఎన్నికల గుర్తు ఫుట్‌బాల్ అని రవికుమార్ గౌడ్ తెలిపారు. అయితే ఎన్నికల నిర్వహణలో నిబంధనలను బేఖాతరు చేస్తూ వ్యవహరించారని ఆరోపించారు.కోరపల్లి గ్రామానికి ప్రిసైడింగ్ అధికారిగా నియమితుడైన అలుగువెల్లి జగన్ సారోత్తం రెడ్డి (పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం గుంపుల గ్రామం జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఉపాధ్యాయుడు) ఎన్నికల నిబంధనలను



పాటించలేదని, ఎంఈఓ సహకారంతో కొందరు అభ్యర్థులకు అనుకూలంగా వ్యవహరించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. గెలిచిన అభ్యర్థి ఇంటి పక్కనే తన నివాసం ఉండటంతో, వ్యక్తిగత పరిచయాల ఆధారంగా పక్షపాతంగా వ్యవహరించినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని తెలిపారు.గ్రామంలోని పోలింగ్ బూత్ నంబర్2, 5వ వార్డు పరిధిలో తప్పుడు ఓటింగ్ జరిగిందని, కౌంటింగ్ సమయంలో కూడా ఒక నిర్దిష్ట గుర్తు ఉన్న అభ్యర్థికి



అనుకూలంగా సహకరించినట్లు స్పష్టమైన ఆధారాలు ఉన్నాయని ఆరోపించారు. ఇందుకు సంబంధించిన వీడియో ఫుటేజ్ ఉన్నప్పటికీ, వాటిని పరిశీలించేందుకు అధికారులు నిరాకరించారని తెలిపారు.అలాగే తనకు వచ్చిన ఓట్ల వివరాలను చూపించడానికి కూడా అధికారులు అంగీకరించలేదని, దీంతో అనుమానాలు మరింత బలపడుతున్నాయని రవికుమార్ గౌడ్ పేర్కొన్నారు. ఈ వ్యవహారం పై సంబంధిత అధికారులతో సమగ్ర విచారణ జరిపించి న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు.

## కాలుష్య రహిత పార్క్‌లో రసాయన వ్యర్థాల కలకలం

– సుల్తాన్‌పూర్ మెడికల్ డివైస్ పార్క్ పరిశ్రమ పై ఆరోపణలు, పీసీబీ మౌనం అనుమానాలకు దారి

పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 19 తెలంగాణ పత్రిక

సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మండలంలోని సుల్తాన్‌పూర్ మెడికల్ డివైస్ పార్క్‌లో “కాలుష్య రహిత పరిశ్రమ కేంద్రం”గా అభివృద్ధి చేయాలన్న లక్ష్యాన్ని విఫలమని ఆరోపణలు వెలువడుతున్నాయి. ఎస్.ఆర్.సి లాబరేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమ ఆవరణలో పెద్ద ఎత్తున రసాయన డ్రమ్ములు నిల్వ చేసి, పర్యావరణాన్ని కలకలం చేస్తున్నట్టు స్థానికులు ఫిర్యాదు చేస్తున్నారు.

**అనుమతులు Vs. వాస్తవం:**

2023లో టీజీఐఐసీ ద్వారా 2 ఎకరాల భూమి కేటాయించబడింది. గ్లౌజులు, డిస్పోజబుల్ సిరంజీలు, మాస్కులు, యాప్రన్లు తయారీ అనుమతులు ఉన్నప్పటికీ, ఇప్పటివరకు ఉత్పత్తి ప్రారంభం కాలేదని స్థానికులు చెబుతున్నారు.




**కర్ణాటక వ్యర్థాల తరలింపు:**

రాయచూర్ యూనిట్ నుంచి లారీల ద్వారా వ్యర్థ రసాయనాలను సుల్తాన్‌పూర్‌కు తరలించడం జరుగుతున్నట్లు ఆరోపణలు.

**స్థానికుల ఆందోళన:**

షెడ్లలో నిల్వ రసాయనాల నుంచి తీవ్ర దుర్వాసనలు, వ్యర్థాల పారబోత, ప్లాస్టిక్ కవర్ల కాల్చివేతలు గ్రామాల్లో ప్రజలను ఇబ్బందిపెడుతున్నాయి.

**పీసీబీ తనిఖీలు:**

ఫిర్యాదులపై పీసీబీ అధికారులు పరిశ్రమలో



తనిఖీలు నిర్వహించి నమూనాలు సేకరించినప్పటికీ, తదుపరి చర్యల వివరాలు వెల్లడికాలేదు.

**మౌనం, అవార్డులు, ఆందోళన:**

ఉత్పత్తి లేకపోయినా పరిశ్రమకు ‘ఉత్తమ పరిశ్రమ’ అవార్డు లభించడం, తనిఖీల సమయంలో మీడియాపై కంపెనీ యాజమాన్యం దురుసుగా ప్రవర్తించడం, స్థానికుల ఆందోళనను పెంచుతున్నాయి.

**స్థానిక డిమాండ్:**

సంబంధిత శాఖలు సమగ్ర విచారణ చేపట్టి, పర్యావరణ నిబంధనలకు అనుగుణంగా తగిన చర్యలు చేపట్టాలి అని ప్రజలు కోరుతున్నారు.

## వేములవాడ రాజన్న సన్నిధిలో ‘సీపీఆర్‘ పై అవగాహన శిక్షణ



వేములవాడ, డిసెంబర్, 19 తెలంగాణ పత్రిక.

ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో భక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకుని శుక్రవారం ప్రత్యేక సీపీఆర్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఆలయ వసతి గృహమైన భీమేశ్వర సదన్ పార్కింగ్ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆలయ ఉద్యోగులు, రక్షణ సిబ్బందికి అత్యవసర వైద్య చికిత్సపై అవగాహన కల్పించారు. ప్రత్యక్షంగా శిక్షణ ఇచ్చిన వైద్య నిపుణులు సిరిసిల్ల ప్రభుత్వ మెడికల్ కాలేజ్ ప్రొఫెసర్ (అనస్తీషియా) డా. నాగరాజన్ చాటవర్థి, అసోసియేట్ ప్రొఫెసర్ డా. చీకోటి సంతోష్, డాక్టరు దివ్య, మరియు డాక్టరు రాకేష్‌లు ఈ శిక్షణను అందించారు. గుండెపోటు వంటి అత్యవసర సమయాల్లో ప్రాణాలను ఎలా కాపాడాలో వారు సోదాహరణంగా వివరించారు. అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తికి చేతులతో గుండెపై ఒత్తిడి ఇచ్చే



సరైన పద్ధతిని సిబ్బందికి నేర్పించారు.పాల్గొన్న సిబ్బంది మరియు అధికారులు ఈ శిక్షణలో ఆలయ ఉద్యోగులతో పాటు ఎస్పీఎఫ్, హోంగార్డ్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని స్వయంగా ప్రాక్టీస్ చేశారు. ఆలయ అధికారులు డీఈ రఘునందన్, ఏఈఓ శ్రావణ్ కుమార్, ఏఈ రామకృష్ణారావు, మరియు పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. లయన్స్ క్లబ్ సభ్యులు చికోటి శ్రీనివాస్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. భక్తుల భద్రతే ప్రాధాన్యం వేములవాడకు వేల సంఖ్యలో భక్తులు వస్తుంటారు కాబట్టి, అత్యవసర పరిస్థితుల్లో ప్రాథమిక చికిత్స అందించే నైపుణ్యం సిబ్బందికి ఉండటం ఎంతో అవసరమని అధికారులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. శిక్షణ పొందిన సిబ్బంది భక్తుల ప్రాణాలను కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తారని వైద్యులు తెలిపారు.

# విపత్తు సమయంలో అవసరమైన సేవలు

**– విపత్తుల నిర్వహణ సన్నద్ధత పై 22న ప్రయోగాత్మకంగా మాక్ ఎక్సర్ సైజ్ పి .ప్రావీణ్య ,జిల్లా కలెక్టర్**

**సంగారెడ్డి డిసెంబర్ 19 తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి...**

ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు వాటిని సమర్ధవంతంగా ఎలా ఎదుర్కోవాలనే అంశాల పై ఈ నెల 22వ తేదీన జిల్లాలో ప్రయోగాత్మక రీతిలో ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న టేబుల్ టాప్ (మాక్) ఎక్సర్ సైజ్ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. పారిశ్రామిక, ప్రమాదాలు,వరదలు, విపత్తులు సంభవించిన సమయాలలో ప్రాణ నష్టం, ఆస్తి నష్టం నివారించేందుకు చేపట్టాల్సిన తక్షణ చర్యలపై సన్నద్ధతను పెంపొందించేందుకు వీలుగా జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ(నేషనల్ డిజాస్టర్ మేనేజ్ మెంట్ అథారిటీ) సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 22న అన్ని జిల్లాలలో మాక్ ఎక్సర్ సైజ్ ను నిర్వహించాలని ఆదేశించింది. ఈ నేపథ్యంలో శు క్రవారం హైదరాబాద్ లోని టీ.జీ.ఐ.సి.సి.సి నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఎన్.డీ.ఎం.ఎ మేజర్ సుధీర్, ఫైర్ సర్వీసెస్ డైరెక్టర్ జనరల్ హసనైన్, తెలంగాణ ఫైర్ సర్వీస్ డైరెక్టర్ నారాయణరావు, రెవెన్యూ శాఖ కార్యదర్శి లోకేష్ ఇతర ఉన్నథాధికారూలతొ కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. మాక్ ఎక్సర్ సైజ్ చేపట్టాల్సిన ఆవశ్యకత గురించి తెలియజేస్తూ, ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సీ.ఎస్, జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ ఉన్నతాధికారులు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని పారిశ్రామిక ప్రాంతాలలో అనుకోని



ప్రమాదాలు సంభవిస్తే అవసరమైన సహాయక చర్యలు చేపట్టడానికి పరిశ్రమల శాఖ, అగ్నిమాపక శాఖ వైద్య ఆరోగ్య శాఖ రెవెన్యూ పోలీస్ యంత్రాంగంతో ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలోని భారీ మధ్యతర సూక్ష్మ పరిశ్రమలలో ఆయా పరిశ్రమల స్థాయిలకు అనుగుణంగా భద్రతా ప్రమాణాలు పాటించేందుకు అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. పరిశ్రమలలో ప్రమాదాల నివారణ కోసం తరచూ అధికారుల బృందాలు పరిశ్రమలను తనిఖీ చేస్తూ అవసరమైన భద్రతా ప్రమాణాలు పరిశ్రమంలో ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకున్నట్లు, ప్రమాదం జరిగిన వెంటనే సహాయక చర్యలు ప్రారంభించి ఆస్తి, ప్రాణ నష్టాలు జరుగకుండా అవసరమైన అన్ని రకాల చర్యలు పారిశ్రామిక ప్రాంతాలలో చేపట్టినట్లు తెలిపారు.ఎస్.డీ.ఆర్.ఎఫ్ బృందాలు తక్షణ సహాయక చర్యలు చేపట్టడం, అంబులెన్సులు, అందుబాటులో ఉంచడం, రెస్క్యూ టీంలు, మెడికల్ టీంలను ఏర్పాటు చేయడం, ఇతర సహాయక చర్యలను యుద్ధ ప్రాతిపదికన చేపట్టినట్లు తెలిపారు . విపత్తులు సంభవించిన సమయంలో సమర్ధవంతంగా ఎదుర్కొనేలా అన్ని విధాలుగా సన్నద్ధం అయి ఉన్నామని కలెక్టర్ తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ విపత్తుల నిర్వహణపై చేపట్టనున్న మాక్ ఎక్సర్ సైజ్ కార్యక్రమం ఏర్పాట్లపై జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ నెల 22వ తేదీ నాటి మాక్ ఎక్సర్ సైజ్ సందర్భంగా ఈ తరహా అన్ని చర్యలు ప్రయోగాత్మకంగా చేపట్టేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పలు పరిశ్రమల లో ప్రమాదాలు చోటుచేసుకుని మరణాలు సంబంచించడం ,వంటి విపత్తులను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం విపత్తుల నిర్వహణ విషయంలో అప్రమత్తతను పెంపొందించేందుకు 22న మాక్ ఎక్సర్ సైజ్ నిర్వహించాలని ఆదేశించిందని అన్నారు. ఇది ప్రయోగాత్మక కార్యక్రమం అయినప్పటికీ పక్కాగా నిర్వహించాలని కలెక్టర్ ,అధికారులను ఆదేశించారు. మాక్ ఎక్సర్ సైజ్ ను నిర్వహించడం వల్ల విపత్తులను ఎదుర్కొనే విషయంలో ఏ మేరకు సన్నద్ధత కలిగి ఉన్నామనే విషయం వెల్లడి అవుతుందని, ఎక్కడైనా లోటుపాట్లు ఉంటే వాటిని సరి చేసుకునేందుకు, అవసరమైన పరికరాలను సమకూర్చుకునేందుకు అవకాశం కలుగుతుందని కలెక్టర్ తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకుని సంబంధిత శాఖల అధికారులు అందరూ మాక్ ఎక్సర్ సైజ్ ను పూర్తి స్థాయిలో విజయవంతం చేసేందుకు చిత్తశుద్ధితో కృషి చేయాలని అన్నారు. విపత్తుల సమయంలో నీటిపారుదల, అగ్నిమాపక, విద్యుత్, రహదారుల, పోలీస్, రెవెన్యూ, వైద్య, పౌరసరఫరాల తదితర శాఖల అధికారులు క్రియాశీలక పాత్ర పోషించాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ మాధురి, జిల్లా ఎస్పీ పారితోష్ పంకజ్ , ఎస్పీ రఘునందన్ రావు , జి ఏం , డి ఐ సి తుల్జా నాయక్ , జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి నాగేశ్వరరావు , డి టి ఓ అరుణ , కలెక్టరేట్ విపత్తుల నిర్వహణ విభాగం పర్యవేక్షకుడు లింగ శేఖర్ , ఇరిగేషన్, రెవెన్యూ, ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్, వైద్యారోగం, పోలీస్, మున్సిపల్ తదితర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ని కలిసిన నూతన సర్పంచ్‌లు

**– గ్రామాలు అభివృద్దె ద్యేయంగా సర్పంచ్‌లు పని చేయాలి ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**

**ఇబ్రహీంపట్నం డిసెంబర్ 29( తెలంగాణ పత్రిక):**

స్థానిక ఎన్నికల్లో విజయం సాధించిన వివిధ గ్రామాల కాంగ్రెస్ సర్పంచ్ లు ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డిని తొర్రర్ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం మర్యాదకపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రంగారెడ్డి నూతన సర్పంచ్ లు,వార్డు మెంబర్ లకు శాలువలతో సన్మానించారు.ఈ సందర్బంగా గ్రామ సర్పంచ్ లు గ్రామాల అభివృద్దె ద్యేయంగా పని చేయాలనీ సూచించారు.గ్రామాలకు కావాల్సిన నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారు.ఎప్పటికప్పుడు ప్రభుత్వ పథకాలను ప్రతి లబ్ధిదారునికి చేరవేసేలా పనిచేయాలని దిశా నిర్దేశం చేశారు.ప్రతిక్షణం ప్రజలతో మమేకమై మెదలాలని ఏ చిన్న సమస్య వచ్చినా నేరుగా వెళ్లి అధికారులతో మాట్లాడి సమస్యలు తీరేలా పాటుపడాలని చెప్పారు.ఈ సందర్భంగా కార్యకర్తల కృషిని పార్టీ గుర్తిస్తుందని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు వెన్నుదన్నుగా నిలుస్తుందని కార్యకర్తలే పార్టీకి వెన్నుపూస లాంటిదని అన్నారు.రాబోవు ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని పార్టీకి



నిరంతరం కృషి చేయాలని ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ప్రజలకు కాంగ్రెస్ పార్టీ గురించి ఎప్పటికప్పుడు తెలియజేయాలని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించినందుకు ధన్యవాదాలు తెలిపారు.

# డంపింగ్ యార్డ్ సమస్యను త్వరలోనే పరిష్కరిస్తాం ఎమ్మెల్యే బిఎల్ఆర్

**మిర్యాలగూడ ప్రతినిధి//డిసెంబర్ 19:(తెలంగాణ పత్రిక):–**

డంపింగ్ యార్డు సమస్యకు త్వరలో పరిష్కరించేందుకు ప్రైవేట్ కంపెనీ వారితో చర్చించి సందర్శించడం జరిగింది. పూర్తి వివరాల్లోకి వెళ్ళగా మిర్యాలగూడ పట్టణంలోనీ ఈదులగూడ శివారులో గల మున్సిపల్ డంపింగ్ యార్డ్ లో గత కొన్ని సంవత్సరాలుగా మున్సిపాలిటీ వెహికల్స్ లో తీసుకెళ్లి ఎక్కడ పోయడం ద్వారా అక్కడ చెత్త పేరుకొని పోయి దుర్వాసన రావడం జరుగుతుంది. కావున దాని వలన చుట్టూ పక్కన గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుండడంతో మిర్యాలగూడ శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఆ సమస్యకు చెక్ పెట్టాలని ఉద్దేశంతో డంపింగ్ యార్డ్ లోని చెత్తను రీసైకిల్ చేసి



చెత్తను అక్కడి నుంచి తొలగించేందుకు, ప్రైవేట్ కంపెనీ వారితో చర్చించి. వారితో కలసి డంపింగ్ యార్డు సందర్శించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ అతిత్వరలో ఇక్కడ నుంచి చెత్తను తొలగించి పట్టణ ప్రజలకు, చుట్టూ పక్కన గ్రామాల ప్రజలకు డంపింగ్ యార్డు సమస్యని పూర్తిగా



పరిష్కరిస్తామని, అక్కడి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అనారోగ్య సమస్యలు రాకుండా పరిష్కారం దిశగా ప్రయాణిస్తామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# సంగారెడ్డి 21న జాతీయ లోక అదాలత్

**సంగారెడ్డి డిసెంబర్ 19 తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి.....**

సంగారెడ్డి జిల్లా ప్రధాన న్యాయమూర్తి భవాని చంద్ర శుక్రవారం తెలిపిన వివరాల ప్రకారం సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఈనెల 21వ తేదీన జిల్లాలోని సంగారెడ్డి జహీరాబాద్ జోగిపేట నారాయణఖేడ్ కోర్టుల్లో జాతీయ లోకం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది .కాబట్టి ప్రజలు ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ప్రజల మధ్య చిన్న చిన్న గొడవలు, మరియు భూములవి చిన్నచిన్న గొడవలు, ఇలాంటివైనా లోక అద్దంలో పరిష్కరించే విధంగా ఉంటాయని అందరూ ప్రజలందరూ ఈ యొక్క అవకాశాన్ని చదివినియోగం చేసుకోవాలని ప్రధాన న్యాయమూర్తి భవాని చంద్ర గారు తెలిపారు.



# కర్దనూర్‌లో సెమీ క్రిస్మస్ వేడుకల్లో మాద్రి ప్రిథ్వీరాజ్ పాల్గొన్నారు



**పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 19 తెలంగాణ పత్రిక**

కర్దనూర్ గ్రామంలో పాస్టర్ మాథ్యూ బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో MDR ఫౌండేషన్ కో–ఫౌండర్, BRS పార్టీ నాయకుడు మాద్రి ప్రిథ్వీరాజ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆయన కేక్ కట్ చేసి, క్రిస్టియన్ సోదర సోదరీమణులకు ముందస్తుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. మాద్రి ప్రిథ్వీరాజ్ మాట్లాడుతూ, క్రిస్మస్ పండుగ ప్రేమ, శాంతి, సేవ మరియు ఐక్యతకు ప్రతీక అని, అన్ని మతాల ప్రజలు పరస్పర గౌరవంతో, ఐక్యతతో జీవించాలి అని అన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రాంత ప్రజలకు మంచి ఆరోగ్యం, ఆనందం, సమృద్ధి కలగాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సత్యనారాయణ, చర్చి నిర్వాహకులు మరియు స్థానికులు కూడా పాల్గొన్నారు, ఈ వేడుకల ద్వారా సమాజంలో సామరస్యాన్ని మరింత బలోపేతం చేయాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

# గుమ్మడిదలలో ఉచిత పశువైద్య శిబిరం ఘనంగా నిర్వహించబడింది






**పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 19 తెలంగాణ పత్రిక**

సంగారెడ్డి జిల్ల గుమ్మడిదల రైతువేదిక వద్ద ఉచిత పశువైద్య శిబిరం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని న్యూ ల్యాండ్ ఫౌండేషన్ నిధుల సమకూర్పుతో, నేషనల్ ఆగ్రో ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. శిబిరం సమగ్ర వాటరేడ్ నిర్వహణ కార్యక్రమ భాగంగా, ప్రాంతీయ రైతులకు పశుపాలకత పై అవగాహన కల్పించడం లక్ష్యంగా జరిగింది. శిబిరంలో గర్భకోశ వ్యాధులు, సాధారణ పరీక్షలు, చూడి, పిడుదుల, దూడల నట్టల మందుల పంపిణీ జరిగింది. అలాగే, గాలి కుంటు వ్యాధి వ్యాక్సిన్లు కూడా పశువులకు అందజేయబడ్డాయి.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డాక్టర్ వీ. వశంతకుమారి (DVAHO, సంగారెడ్డి), డాక్టర్. ఆదిత్య వర్మ (అసిస్టెంట్ డైరెక్టర్, సంగారెడ్డి), డాక్టర్. అరుణ, డాక్టర్. విశ్వచైతన్య (VAS) మరియు స్థానిక అధికారులు పాల్గొన్నారు.రైతులు తమ పశువులకు అవసరమైన వైద్య సేవలు పొందినట్లు తెలిపారు. అధికారులు, పశుపాలకులకు సక్రమంగా పశు ఆరోగ్య నిర్వహణ, వ్యాధుల నివారణపై సలహాలు ఇచ్చారు.

# చలి దృష్టిలో పెట్టుకొని ఉదయం పూట పాఠశాలల సమయంలో మార్పులు చేయాలి

**– విద్యాశాఖ అడిషనల్ డైరెక్టర్ కందిమల్ల లింగయ్య ని కలిసి విజ్ఞప్తి చేసిన బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ లింగంగౌడ్**

**మిర్యాలగూడ ప్రతినిధి//డిసెంబర్ 19:(తెలంగాణ పత్రిక):–**



చలి తీవ్రత అధికంగా పెరిగినందున దాని తీవ్రతను దృష్టిలో పెట్టుకొని ఉదయం స్కూలు సమయంలో మార్పులు చేయాలని కోరుతూ ఈరోజు విద్యాశాఖ అడిషనల్ డైరెక్టర్ కందిమల్ల లింగయ్య ని కలిసి విజ్ఞప్తి చేసినట్లు బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ చలి కాలంలో విద్యార్థుల ఆరోగ్యం భద్రత దృష్ట్యా పాఠశాలల సమయాలను మార్చాలని ఉదయం పూట చలి తీవ్రత ఎక్కువగా ఉందని, కొన్ని కార్పొరేట్ స్కూల్ ఇంటర్నేషనల్ సీబీఎస్సీ స్కూల్లో ఉదయం 7:45 నుంచి తరగతులు ప్రారంభిస్తున్నారని చలి తీవ్రత పెరగడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. చలిని దృష్టిలో పెట్టుకొని ఆలస్యంగా పాఠశాలలు ప్రారంభించడం విద్యార్థులకు శ్రేయోస్కరమని అన్నారు.

## ఘనంగా ఇద్దరు మిత్రుల జన్మదిన వేడుకలు

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా బ్యూరో డిసెంబర్ 19 తెలంగాణ పత్రిక



ఉప్పల్ నివాసులైన ఈగ సంతోష్ బొమ్మల సుధాకర్ ప్రాణమిత్రులు ఇద్దరు జన్మదినం ఒకే రోజు కావడం విశేషం ఈ సందర్భంగా ఉప్పల్ బగాయత్తు లోని ఈగ సంతోష్ నివాసంలో ఏర్పాటుచేసిన జన్మదిన వేడుకలలో ఇద్దరు కలిసి కేక్ కట్ చేశారు ఈగ సంతోష్ రాజకీయ పరంగా బొమ్మల సుధాకర్ వ్యాపారవేత్త గా మంచి పేరు సంపాదించుకున్నారు. ఈ సందర్భంగా పలువురు రాజకీయ నాయకులు కార్యకర్తలు వ్యాపారవేత్తలు పాల్గొని ఇద్దరినీ శాలువాల తో సన్మానించి కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బొప్పన చెరువు కట్ట మైసమ్మ కాలభైరవ ఆలయ కమిటీ ఇన్చార్జి పూజల ప్రభాకర్ షామీర్పేట రాకేష్ రెడ్డి షామీర్పేట్ వినోద్ రెడ్డి మర్పడగ రమాకాంత్ రెడ్డి ఆనంద నరసింహారెడ్డి ఆకుల చంద్రమోహన్ కటికం రాజశేఖర్ చర్ల సుధాకర్రెడ్డి దూరప్రాంతాల నుండి ఈగ సంతోష్ అభిమానులు బొమ్మల సుధాకర్ అభిమానులు కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

## శివ శంకర్ మహమ్మాయి దేవాలయములో అమావాస్య ప్రత్యేక పూజలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 19 తెలంగాణ పత్రిక



శ్రీశివశంకరమహామాయి దేవాలయం ఉప్పల్లో మార్గశిరా మాస అమావాస్య సందర్భంగా అమ్మవారి విశేష పూజలు అన్న ప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయ సభ్యులు ఉప్పాజి బలవంత చారి బిక్షపతి రాజగోపాల చారి శ్రీనివాస్ మధు పవన్ చోల్లేటి శ్రీనివాస్ శ్రీధర చారి పాలేర్ల గోపి శ్రీనివాస్ శర్మ శామీర్ పేట హనుమంత్ రెడ్డి బజార్ జగనాథ్ గౌడ కృష్ణరెడ్డి పాలకూర్షప్రవీణ్ కృష్ణ రెడ్డి జగన్ ఏసురి యాదగిరి పూడూర్ కృష్ణ రెడ్డి నవీన్ ముదుగొండ రవి శ్రీనివాస్ గుండాల అనిల్ రెడ్డి ప్రవీణ్ రెడ్డి నర్సింహా చారి రావు నర్సింగ్ రావు తురాయి దాస్ మహేష్ జగన్ బిక్షపతి రామ్ ప్రకాష్ గోపి చారి పసుపు నేటి రమేష్ వెంకటయ్య కుమార్ భాస్కర్ చారి బూతుకూరి సాయి కుమార్ గౌడ్ నవీన్ గౌడ్ పాపయ్యగౌడ్ రాజు సందీప్ మహేష్ కుమార్ భవాని శంకర్ లక్ష్మణ్ సంతోష్ కుమార్ బంటి శ్రీను శ్రీనివాస్ గౌడ్ గణేష్ గౌడ్ యది గౌడ్ వెంకటేష్ తదితర భక్తులు పాల్గొన్నారు.

## ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ పై రైతులకు అవగాహన




ఇల్లంతకుంట డిసెంబర్ 19 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండలం పెద్ద లింగాపూర్, అనంతారం, రామాజీపేట గ్రామాలలో డిపార్ట్మెంట్ ఆఫ్ అగ్రికల్చర్ రూపొందించిన ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ విధివిధానాలపై శుక్రవారం రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పెద్ద లింగాపూర్ రైతు వేదికతో పాటు అనంతారం, రామాజీ పేట గ్రామపంచాయతీల్లో జరిగిన ఈ కార్యక్రమంలో, యాప్ ద్వారా యూరియా ను ఎలా బుక్ చేసుకోవాలి, అవసరమైన దశలు, జాగ్రత్తలు తదితర అంశాలను వివరించారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి సురేష్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి జ్యోతి రైతులకు సూచనలు చేశారు. కార్యక్రమంలో కేతిరెడ్డి సుధాకర్ రెడ్డి, గన్నారం నర్సయ్య, జంగం శ్రీనివాస్ తో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

# మా ఆర్త నాదం మున్సిపాలిటీ అధికారులకు వినపడదా

- వార్డులో పడకేసిన పారిశుధ్యం....
- పలుచోట్ల పైపుల లీకేజీలు.....
- 15 రోజుల నుండి నీళ్ల లేక అల్లాడుతున్నాం...
- దుర్వాసనతో మురికి కాలువలు.....
- పలుసార్లు ఫోన్ చేసిన స్పందించని మున్సిపాలిటీ అధికారులు...
- కాలి బిందెలతో మున్సిపాలిటీ ని ముట్టడిస్తామని మండిపడుతున్న మహిళలు.....

నర్సంపేట డిసెంబర్ 19 తెలంగాణ పత్రిక





గత 15- 20రోజుల నుండి 1 వార్డులో నల్ల నీళ్లు రాక ప్రజలు ఇబ్బంది పడుతున్న విషయాన్ని మాజీ కౌన్సిలర్ దేవజు తిరుమల సదానందం కు ప్రజలు తమ గోడును వినిపించుకోగా. మాజీ కౌన్సిలర్ వెంటనే మున్సిపాలిటీ అధికారులకు ఏఈ అసిస్టెంట్ ఏఈ లకు ఫోన్ చేసిన స్పందించడం లేదని.. ఎక్కడి మురికి కాలువలు అక్కడనే ఉన్నాయి. చెత్తాచెదారం తో కంపు కొడుతున్న. ఏ అధికారి పట్టించుకోరని ఫోన్ చేసిన స్పందించడం లేదని ఒక మాజీ ప్రజా ప్రతినిధిగా మున్సిపాలిటీ కమిషనర్ దృష్టికి కూడా పలుసార్లు తీసుకెళ్లిన ఫలితం లేకుండా పోయింది, అధికారులు దేనికున్నట్టు అసలు అధికారులు ఉన్నట్ల లేనట్ట అని ప్రజలు మండిపడుతున్నారాని మాజీ కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం అన్నారు. ఇప్పటివరకు కాల్వల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లిన దాఖలాలే లేవు & దోమల నివారణకు ఫాగింగ్ కొట్టింది లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. అలాగే తెలంగాణ పత్రిక విలేఖరి చరవాని ద్వారా మున్సిపాలిటీ కమిషనర్ను సమాచారం కోరిన స్పందించడం లేదు. పలుచోట్ల లీకేజీలు వార్డులో పడకేసిన పారిశుధ్యం నీరు లేక అల్లాడుతున్న జనాలు పలుసార్లు ఫోన్ చేసిన ఎత్తి మాట్లాడని మున్సిపాలిటీ అధికారులు, కాలి బిందెలతో మున్సిపాలిటీని ముట్టడిస్తామని వార్డు ప్రజలు భగ్గుమంటున్నారు,

# దళితడు పై దాడికి పాల్పడిన మైనారిటీ వారి పై కఠిన చర్యలు తీసుకోవాలి

- కులం పేరుతో దూషించి భౌతిక దాడికి పాల్పడిన వారి పై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలి
- ఖమ్మం రూరల్ ఏసిపి తిరుపతిరెడ్డిని కలిసిన దళిత గిరిజన నేతలు

(తెలంగాణ పత్రిక డిసెంబర్ 19 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



మండలం లోని హైదర్ సాయిపేట గ్రామానికి చెందిన కుర్నవల్లి మోహన్ రావు పై అతని ఇంటిపై దాడికి పాల్పడిన మైనారిటీ వర్గానికి చెందిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఖమ్మం రూరల్ ఏసీపి తిరుపతిరెడ్డిని కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పెద్దలు నిర్ణయం మేరకు అదే గ్రామానికి చెందిన బానోతు సిమ్లా నాయక్ సర్పంచ్ గా ఏకగ్రీవం చేసుకోగా ఉప సర్పంచ్ ఎన్నిక నిర్ణయంలో ఘర్షణలకు పాల్పడి వ్యక్తిగతంగా కుర్న వెల్లి మోహన్ రావు ఇంటిపై అదే గ్రామానికి చెందిన మైనార్టీ వారు కులం పేరుతో దూషించి విచక్షణ రహితంగా గొడ్డన్లతో కర్రలతో మహిళలపై మోహన్ రావు పై ఇంటి పై దాడి చేసి గాయపరిచినందుకు వారిపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసి హత్య ప్రయత్నం కింద కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రూరల్ ఏసిపి తిరుపతి రెడ్డిని కలిసి విన్నవించారు. ఈ విషయంపై పూర్తి విచారణ జరిపించి బాధితులకు న్యాయం చేస్తామని ఆయన హామీ ఇచ్చారని వారు తెలిపారు.ఆయనను కలిసిన వారిలో మాల మహానాడు రాష్ట్ర నాయకులు గుంతేటి వీరభద్రం హైదర్ సాయి పేట సర్పంచ్ బానోత్ సిమ్లా నాయక్, ముడుసు జాకబ్ ప్రతాప్, దాసరి శ్రీను, నారమళ్ళ వెంకన్న, దాసరి నాగయ్య, పత్రిక విలేకరులు పప్పుల శ్రీను, పప్పుల వేణు, పాగ యోనా తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఎత్తివేసేందుకు కేంద్రం ప్రయత్నం

శేర్లింగంపల్లి తెలంగాణ పత్రిక డిసెంబర్ 19.



మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం ను ఎత్తి వేసేందుకు గాను కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం నిన్న పార్లమెంటు లో ' వీబీ జీ రాం జీ' 2025 పేరుతో బిల్లు తీసుకురావడాన్ని పూర్తిగా వ్యతిరేకించండి,ఎక్కడిక్కడ పెద్ద ఎత్తున నిరసన ఆందోళనలు జరుపండి పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు.కామ్రేడ్స్ భారత పార్లమెంటు లో డిసెంబర్ 18 వ తేదీన మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తూ కేంద్ర ప్రభుత్వం తన బాధ్యతల నుంచి వైదొలగి నిరంకుశంగా వ్యవహరిస్తూ బిల్లు ను ఆమోదించిన తీరు ప్రజలు ప్రజాతంత్ర వాదులు ఎక్కడిక్కడ పెద్ద ఎత్తున నిరసన ఆందోళనలు చేయాలని యంసిపిఐ(యు) తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపు నిలుస్తుంది.మహాత్మా గాంధీ పేరు తో ఉన్న గ్రామీణ ఉపాధిహామీ పథకం పేరు ను మార్చి వీ బీ జీ రాం జీ పేరు తో ఉపాధి బిల్లు ను పార్లమెంటు లో ప్రవేశ పెట్టింది. గతంలో 90'/, నిధులు కేంద్ర ప్రభుత్వం మే బడ్జెట్ కెటాయించేది. కానీ కొత్త బిల్లు ప్రకారం 60'/, నిధులు కేంద్ర ప్రభుత్వం ఇస్తే 40'/, నిధులు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలని, వ్యవసాయ రంగానికి సంబంధించిన ఏ పనులు చేయవద్దని పేరుకు 100 రోజుల నుంచి 125 రోజులకు పెంచుతున్నట్లు బిల్లు లో పెట్టడం పోరాడి సాధించిన ఉపాధి హామీ పథకం ను దురుద్దేశం రద్దు చేసె కుట్రతో కేంద్ర ప్రభుత్వం అనేక కొరవీలు పెట్టి పార్లమెంటు లో బిల్లు తీసుకుని వచ్చినపుడు అన్ని పార్టీలు ఈ బిల్లు ను జాయింట్ పార్లమెంటరీ కమిటీ కి గానీ, స్టాండింగ్ కమిటీ కి గానీ పరిశీలనకు పంపాలని కోరినప్పటికీ ప్రతిపక్షాలు నిరసన వ్యక్తం చేస్తున్న పట్టించుకోకుండా బిల్లు ను ఆమోదించిన తీరు కేంద్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమ పథకాలను ఎలా నిర్వీర్యం చేయాలనే దృక్పథం తప్ప న్యాయం ధర్మం చట్టం ఏది పట్టించుకోవడం లేదు. ఈ పథకానికి ఉన్న మహాత్మా గాంధీ పేరు మార్చి జీ రాం జీ అని పెట్టడం స్వాతంత్ర్య సమరయోధుల ను , ప్రజాస్వామిక సెక్యులరిజం ను రాజ్యాంగ వ్యవస్థలకు తూట్లు పొడవటమే తప్ప మరోటి కాదు. కేంద్ర ప్రభుత్వం దేశం లో పేదరికం తగ్గింది అని చాటుకోవడానికి ప్రజా సంక్షేమ పథకాలను అన్నింటినీ ఎత్తి వేసే కుట్రలు, పోరాడి సాధించిన హక్కుల ను చట్టాలను రద్దు చేస్తున్న తీరు దేవుడి పేరుతో పేద ప్రజలపై కావిస్తున్న భారాన్ని ప్రజలంతా సమిష్టిగా ప్రతిఘటన చేయాలని యంసిపిఐ(యు) తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపు నిలుస్తున్నది.ఒక వైపు జి యస్ టి పేరుతో రాష్ట్రాల నిధులను కేంద్ర ప్రభుత్వం మే కాజేస్తూ, రాష్ట్రాల హక్కులను బుట్టదాఖలు చేస్తూ కనీసం ఉద్యోగుల కార్మికుల నెలసరి వేతనాలు ఇవ్వలేని స్థితిలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వం లు 40'/, ఉపాధి నిధులు సమకూర్చాలని బిల్లు చేయడం రాష్ట్ర ప్రభుత్వం ల హక్కుల హణనం లో బాగంగా ప్రజలు గుర్తించి ప్రజా ఉద్యమాల ద్వారా కేంద్ర ప్రభుత్వం నిరంకుశ విధానాలను నిర్ణయం లకు వ్యతిరేకంగా పోరాడాలి అని పిలుపు నిచ్చారు. గాదగోని రవి యంసిపిఐ (యు) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి.

# కొల్లాపూర్ సరిహద్దుల్లో పులి సంచారం

-మొదటిపేజీ తరువాయి: ఈ పరిశీలన సమయంలో పొలాల్లో కనిపించిన పాదముద్రలు, ఇతర ఆనవాళ్లను సాంకేతికంగా పరిశీలించిన అనంతరం అవి పెద్దపులికి చెందిన జాడలేనని అటవీ శాఖ అధికారులు కాశన్న, ముజీబ్ ఘోరి నిర్ధారించారు. ఎంగంపల్లి తండాతో పాటు అటవీ సరిహద్దు గ్రామ సర్పంచ్ గోపి నాయక్ ఆధ్యర్యంలో గ్రామాలలో ప్రజలకు అప్రమత్తంగా ఉండాలని చాటింపు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్యంగా రాత్రి సమయాల్లో పొలాల వద్ద ఒంటరిగా వెళ్లవద్దని, చిన్న పిల్లలను అటవీ ప్రాంతాల వైపు పంపవద్దని, గొర్లు, పశువులను కాపాడే సమయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పులి కనిపించినా లేదా అనుమానాస్పద కదలికలు గమనించినా వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించాలని కోరారు. ఎవరు కూడా పంట పొలాల్లో ఉచ్చుళ్లు గాని, కరెంట్ గాని పెడితే అటవీ చట్టం 1972 ప్రకారం 10 సంవత్సరాల జైలు శిక్ష ఉంటుం దని తెలిపారు. ప్రజల భద్రతకు ఎలాంటి లోటు లేకుండా చర్యలు తీసుకుంటామని అటవీ శాఖ కొల్లాపూర్ రేంజ్ అధికారి మక్దూం హుస్సేన్ స్పష్టం చేశారు.

# వికారాబాద్ జిల్లాలో దారుణం

-మొదటిపేజీ తరువాయి: పరమేశ్ పట్టుబట్టడంతో అతని తల్లిదండ్రులకు ఇష్టం లేకపోయినా సరే, 8 నెలల క్రితం పెళ్లి జరిపించారు. ప్రేమించి పెళ్లాడిన వ్యక్తితో సంతోషంగా గడపొచ్చని భర్తతో మెట్టింటికి అడుగుపెట్టిన అనూషకు నిరాశే ఎదురైంది. అత్తమామలతో పాటు భర్త నుంచి వరకట్న వేధింపులు మొదలయ్యాయి. కొద్దిరోజులుగా కట్నం కోసం వారు వేధింపులకు గురిచేశారు. వారం రోజుల క్రితం విచక్షణారహితంగా కొట్టారు. ఈ విషయం తెలిసిన అనూష తల్లి, సోదరుడి వరసయ్యే వ్యక్తి వచ్చి ఆమెను పుట్టింటికి తీసుకెళ్లి చికిత్స చేయించారు. అయితే అనూషను మంచిగా చూసుకుంటానని చెప్పిన పరమేశ్.. గురువారం నాడు ఆమెను తీసుకుని ఇంటికి వెళ్లాడు. ఆ తర్వాత మరోసారి అనూషతో గొడవపడ్డాడు. ఆమెను తీవ్రంగా కొట్టాడు. దీంతో అనూష అపస్మారక స్థితిలోకి చేరుకుంది. ఇది గమనించిన స్థానికులు ఆస్పత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ అనూష మృతిచెందింది. బాధితురాలి సోదరుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. కాగా, అనూషను పరమేశ్ ఇంటి బయట విచక్షణారహితంగా కొట్టడం అక్కడే సీసీ కెమెరాల్లో రికార్డయ్యింది. దీనికి సంబంధించిన వీడియో ఇప్పుడు వైరల్‌గా మారింది.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీకి గణనీయంగా పెరిగిన ఓటు శాతం

**- బిజెపి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి**

నర్సంపేట డిసెంబర్ 19 తెలంగాణ పత్రిక

రాణా ప్రతాప్ రెడ్డి నర్సంపేట నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతు జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ తరుపున నర్సంపేట నియోజకవర్గంలో 72 గ్రామ పంచాయతీలలో సర్పంచ్ అభ్యర్థులుగా సుమారు 350 మంది వార్డు మెంబర్లుగా పోటీ చేయడం జరిగింది. అందులో ఒక సర్పంచ్ అలాగే 26 మంది వార్డ్ మెంబర్లుగా గెలవడం జరిగింది అని తెలియచేశారు. అలాగే 6 గ్రామ పంచాయతీలలో సర్పంచ్ అభ్యర్థులు రెండోవ స్థానంలో ఉండడం జరిగింది. మునుపెన్నడు లేని విధంగా ఈసారి భారతీయ జనతా పార్టీకి నర్సంపేట నియోజకవర్గంలో ఓటు షేర్ గణనీయంగా



పెరగడం జరిగింది. అలాగే జనతా పార్టీ మీద నమ్మకం ఉంచి ఓటు వేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు అని తెలియచేశారు. భారతీయ జనతా పార్టీ ఎప్పుడూ ప్రజల ప్రక్షానా నిలబడి ప్రజా సమస్యలపై పోరాడి ప్రజల సమస్యలను నెరవేర్చే విధంగా పనిచేస్తామని తెలియజేశారు. అలాగే రానున్న పరిషత్ మున్సిపల్ ఎన్నికల్లో అత్యధికంగా భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను గెలుచుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం భారతీయ జనతా తరఫున గెలిచిన సర్పంచ్, వార్డు మెంబర్లకు సన్మానం చేయడం



జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు, నర్సంపేట నియోజకవర్గ నాయకులు, నర్సంపేట నియోజకవర్గంలోని అన్ని మండలాల అధ్యక్షులు, అన్ని మండలాల నాయకులు, వివిధ మోర్చాల నాయకులు, యువ మోర్చా నాయకులు, భారతీయ జనతా పార్టీ తరపున నర్సంపేట నియోజకవర్గంలో పోటీ చేసిన సర్పంచ్ వార్డ్ మెంబర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మయూరి నగర్ లో మౌలిక సదుపాయాలు కల్పించడమే ధ్యేయం కార్పొరేటర్ శ్రీకాంత్

శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక డిసెంబర్ 19

మియాపూర్ డివిజన్ పరిధిలోని మయూరి నగర్ కాలనీలో గల పలు సమస్యలు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై జిహెచ్ఎంసి అధికారులు కాలనీవాసులతో కలసి పాదయాత్ర చేసిన మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, ఈ సంధర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ. ఈ రోజు మయూరినగర్ కాలనీలో కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు కాలనీలో పలు సమస్యలు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై జిహెచ్ఎంసి అధికారులు, కాలనీ వాసులతో కలసి పాదయాత్ర చేయడం జరిగినది అని, మయూరి నగర్ కాలనీలో ఉన్నటువంటి సమస్యలను స్వయంగా పర్యటించి పరిశీలంచడం జరిగినది అని, అక్కడికక్కడే అధికారులతో మాట్లాడి చిన్న చిన్న సమస్యలను పరిష్కరించడం జరిగినదని, మయూరి నగర్ కాలనీలో మౌళికవసతులు కల్పించడమే ప్రధాన ద్యేయంగా ముందుకు సాగుతున్నామని, కాలనీ ప్రజలకు అందుబాటులో ఉంటూ రోడ్లు, డ్రైనేజి, మంచినీటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, పి ఎ సి ఛైర్మెన్ ఆరెకపూడి గాంధీ సహకారంతో, డివిజన్ పరిధిలో మంజూరైన అభివృధి పనులను



విడతల వారిగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేల కృషి చేస్తామని కార్పొరేటర్ శ్రీకాంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఏఈ సంతోష్, వర్క్ ఇన్స్పెక్టర్ అన్వర్,మయూరి నగర్ కాలనీ అధ్యక్షులు కె రామరాజు, అసోసియేషన్ సభ్యులు కిషోర్, ప్రవీణ్ రెడ్డి, సోమేశ్వర్ రెడ్డి, కృష్ణ కుమార్, వెంకట్, రమణ రెడ్డి, జంగీర్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# మట్కా జూదం ఆడుతూ ఆరుగురు అరెస్ట్

**- రూ. 14,170 నగదు, ఆరు మొబైల్ ఫోన్లు స్వాధీనం**

**- ఏళ్లుగా సాగుతున్న మట్కా పై ఇప్పటికైనా చర్యలు తీసుకోవడం పై ప్రజల్లో సంతృప్తి**

భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ డిసెంబర్ 19 ( తెలంగాణ దినపత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో మట్కా జూదం ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేశారు. శుక్రవారం సాయంత్రం సుమారు 4గంటల సమయంలో కొత్తగూడెం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రధాన శాఖ వెనుక ఉన్న కూలీల లైన్ ప్రాంతంలో మట్కా జూదం కొనసాగుతోందన్న నమ్మదగిన సమాచారం మేరకు పోలీసులు దాడి నిర్వహించారు. పోలీసుల ఆకస్మిక దాడిలో అక్కడే మట్కా నిర్వహిస్తూ, బెట్టింగ్‌లు తీసుకుంటున్న ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. అరెస్ట్ అయిన వారిగా ఊమ్మళ్ల దుర్గాప్రసాద్, రాచర్ల రాజు, ఇందారపు పవన్ కుమార్, మేకతోటి విజయకుమార్, మనబోతుల రామ్ కుమార్, వాగబోయిన రాము గా పోలీసులు గుర్తించారు. నిందితుల వద్ద నుంచి మొత్తం రూ.14,170 నగదు, అలాగే ఆరు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. మట్కా జూదానికి సంబంధించి కేసు నమోదు చేసి, విచారణ చేపట్టినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ, మట్కా, బెట్టింగ్, పేకాట, కోడి పందాలు వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లా పోలీస్ అధికారి ఆదేశాల మేరకు, డీఎస్పీ సూచనలతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఇలాంటి అక్రమ కార్యకలాపాల పై



నిరంతర నిఘా కొనసాగిస్తున్నట్లు తెలిపారు. అయితే, గత రెండు మూడు సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో మట్కా జూదం బహిరంగంగానే కొనసాగుతున్నప్పటికీ, ఇప్పుడే అరెస్టులు జరగడం శోచనీయమని స్థానిక ప్రజలు వ్యాఖ్యానిస్తున్నారు. ఎన్నో కుటుంబాలు మట్కా వల్ల ఆర్థికంగా నష్టపోయాయని, యువత చెడు మార్గంలోకి వెళ్లిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అప్పుడప్పుడూ మాత్రమే దాడులు చేసి చేతులు దులుపుకుంటే సరిపోదని, మట్కా నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుని పూర్తిగా నిర్మూలి ంచాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. పోలీసులు ఈసారి అయినా క్రమబద్ధమైన చర్యలతో మట్కా జూదానికి శాశ్వత పరిష్కారం చూపాలని, అక్రమ కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయాలని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# ఫేక్ సర్టిఫికెట్‌తో సర్పంచ్ పదవికి నామినేషన్

**- కలెక్టరేట్లో గ్రామస్తుల ఫిర్యాదు**

కామారెడ్డి, డిసెంబర్ 19,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ఇటీవల కామారెడ్డి జిల్లాలోజరిగిన సర్పంచ్ ఎన్నికల్లో తమ గ్రామానికి ఎస్టీ రిజర్వేషన్ వస్తే బీసీ కులానికి చెందిన వ్యక్తి ఎస్టీ సర్టిఫికెట్తో పోటీ చేసి గెలిచాడని అన్నారం తండావాసులు ఆరోపించారు. ఈ మేరకు శుక్రవారం కామారెడ్డి కలెక్టరేట్ ఎదుట ధర్నాకు దిగారు. అనంతరం కలెక్టరేట్ కార్యాలయ అధికారికి వినతిపత్రం అందజేశారు. అంతకుముందు రాజంపేట ఎంపీడీవోకు సైతం వినతిపత్రం అందజేశారు.

**ప్రజావాణిలో ఫిర్యాదు చేసినప్పటికీ**

ఈ సందర్భంగా తండా వాసులు మాట్లాడుతూ.. అన్నారం గ్రామ పంచాయతీ పరిధిలో అన్నారం తండా కూడా ఉంటుందన్నారు. అన్నారం గ్రామంలో 220 ఓటర్లు, తండాలో 260కి పైగా ఓటర్లు ఉన్నారని, దాంతో సర్పంచ్ ఎన్నికల్లో ఎస్టీ రిజర్వేషన్ వచ్చిందన్నారు. అయితే తండా నుంచి ముగ్గురు అభ్యర్థులు నామినేషన్ వేశామని, అన్నారం గ్రామం నుంచి బీసీ-డీ కులానికి చెందిన ముత్యాల రవీందర్ నామినేషన్ వేసాడన్నారు. అయితే రవీందర్ నాయక్ పోడ్ కింద ఫేక్ ఎస్టీ




సర్టిఫికెట్ తెచ్చుకుని ఎన్నికల్లో పోటీ చేశాడని తెలిపారు. ఎన్నికలకు ముందే గ్రామంలో పలువురు ఎస్టీ సర్టిఫికెట్ తీసుకున్న విషయాన్ని గత అక్టోబర్ 18 న ప్రజావాణిలో ఫిర్యాదు చేశామన్నారు.

## పెద్దమడూరు గ్రామ సర్పంచ్-ఉపసర్పంచ్ వార్డు సభ్యులను ఘనంగా సన్మానించిన బబ్బూరి శ్రీకాంత్ గౌడ్



దేవరుప్పుల, డిసెంబర్ 19 (తెలంగాణ పత్రిక):

మూడు రోజుల క్రితం జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో మండలంలోని పెద్దమడూరులో టిఆర్ఎస్ బలపరచగా గెలుపొందిన సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులను బిఆర్ఎస్ జిల్లా నాయకులు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ శు క్రవారం శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గెలుపొందిన సర్పంచ్ వార్డు సభ్యులతో సహా నిత్యం అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అదేవిధంగా గ్రామ అభివృద్ధికి తోడ్పడాలన్నారు.

## డీజీపీ ఎదుట లొంగిపోయిన మావోయిస్టు కీలక నేత ఎర్రోళ్ల రవి



కామారెడ్డి, డిసెంబర్ 19, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాకు చెందిన మావోయిస్టు కీలక నేత ఎర్రగొల్ల శుక్రవారం రాష్ట్ర డీజీపీ ఎదుట లొంగిపోయాడు. ఆయన పాతికేళ్లుగా సొంత ఊరు, కన్నవాళ్లను వదిలి పీపుల్స్ వార్ లో చేరి అజ్ఞాతంలో ఉన్నాడు. కామారెడ్డి జిల్లా పాల్వంచ మండలం ఆరేపల్లి గ్రామానికి చెందిన రవి అలియాస్ సంతోష్ మావోయిస్టు పార్టీలో కీలక నేతగా పనిచేస్తున్నాడు. ఆయన 2001 సంవత్సరంలో ఇంటర్ చదువుతున్న సమయంలో నాటి పీపుల్స్ వార్ కార్యక్రమాలకు ఆకర్షితుడై ఇంటినుంచి అజ్ఞాతంలోకి వెళ్లిపోయాడు. నాటి నుంచి దాదాపు పాతికేళ్లుగా ఇంటిముఖం చూడలేదు. చివరికి కన్నతల్లి చనిపోయిన సమయంలో కూడా ఇంటికి రాలేదు. అప్పటినుంచి తండ్రి రామయ్య కొడుకు కోసం ఎదురు చూస్తూనే ఉన్నాడు. తన కొడుకును చూసి చాన్నాళ్లయిందని ఆ తండ్రి రోధిస్తున్నాడు. ఈ క్రమంలో శుక్రవారం రాష్ట్ర డీజీపీ ఎదుట రవి లొంగిపోయాడు. అతనిపై రూ. 5లక్షల రివార్డు ఉన్నట్టుగా పోలీసు వర్గాలు చెబుతున్నాయి.

## కొల్లాపూర్ ప్రజల్లో గుబులు



డిసెంబర్ 19, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

పెద్దపులి దారి తప్పి కొల్లాపూర్ నల్లమల ప్రాంతాల్లో సంచరిస్తున్నట్లు దాని పాదముద్రల ద్వారా అధికారులు గుర్తించారు. దీంతో కొల్లాపూర్ కృష్ణానదీ తీర ప్రాంతాలు, నల్లమల గ్రామాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. గడిచిన రెండు మూడు రోజుల నుంచి పెద్దపులి కొల్లాపూర్ నల్లమల పరిసరాల్లో సంచరిస్తున్నట్లు వార్తలు వ్యాపించాయి. కొల్లాపూర్ మండల పరిధిలోని ఎల్లూరు గ్రామ శివారులో గురువారం పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు టన్నెల్ దగ్గర తోటల సమీపంలో ఈటాచి డ్రైవర్‌కు పెద్దపులి కంటపడింది. సోమశిల, యంగంపల్లి, అమరగిరి గ్రామాల్లో కూడా పెద్దపులి జాడలు కనిపించాయని, అదే పెద్దపులి దారి తప్పి సంచరిస్తున్నట్లు అటవీ శాఖ కొల్లాపూర్ రేంజ్ అధికారి హుస్సేన్, ముజిబుగోరి, కాశన్న గుర్తించారు. వ్యవసాయ పొలాల్లో అటవీ సరిహద్దు ప్రాంతాల్లో అధికారులు విస్తృతంగా పరిశీలన చేపట్టారు. వ్యవసాయ పొలాల్లో కనిపించిన పాదముద్రలు ఇతర ఆనవాళ్లను సాంకేతికంగా పరిశీలించి అనంతరం అవి పెద్ద పులికి చెందిన జాడలేనని అటవీ శాఖ అధికారులు నిర్ధారించుకున్నారు. గుర్తించారు. అటవీ అధికారుల అంచనా ప్రకారం ఆంధ్ర, తెలంగాణ సరిహద్దుల్లో ఉన్న దట్టమైన నల్లమల అడవుల నుంచి పెద్దపులి దారి తప్పి మైదాన ప్రాంతాల్లో ఉన్న అడవుల్లోకి వచ్చి ఉంటుందని వారు పేర్కొంటున్నారు. నల్లమల గ్రామాల కృష్ణానది తీర గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. పెద్దపులి జాడలను గుర్తించి దాని ఆచూకీ గుర్తించేందుకు సోమశిల రహదారిలో ఉన్న ఈకో పార్కు వద్ద యంగంపల్లి సమీపంలో నల్లమల ప్రాంతాల్లో ఎల్లూరు గ్రామ పరిసరాల్లో అమరగిరి సమీపంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు అటవీ అధికారులు పేర్కొన్నారు. యంగంపల్లిలో ప్రజలకు అవగాహన కల్పించారు. వారి వెంట యంగంపల్లి తండా సర్పంచు గోపి నాయక్, అటవీ శాఖ అధికారులు శశి నవీన్, చోటే పాషా, నాగమల్లి సిబ్బంది తదితరులు ఉన్నారు.